
ఆంధ్రమహిళ



JANUARY '56 ANDHRA MAHILA ANNAS


ఇప్పుడు నడుస్తున్నది...
జూపిటర్ వారి
సంతోషం
అంజలి · N.T. రామారావు · జమున · రేలంగి
రాజశ్రీ రిలీజ్
జగ్గయ్య



ఆంధ్ర మహిళ

సంపుటి 13 :: జనవరి '౫౮ :: సంచిక 1

వ్యవస్థాపకురాలు : సంపాదకురాలు :

శ్రీమతి దుర్గాబాయ్‌దేశ్‌ముఖ్ శ్రీమతి కె. లక్ష్మీరఘురామ్

ముద్రణ :

ఆంధ్ర మహిళా ప్రెస్

విషయసూచిక

ఇంతటినుండి బాలానందము శీర్షిక విరమింపబడినది.

ఆంధ్రమహిళ

సంపుటి 13 :: జనవరి 58 :: సంచిక 1.

ఇవన్నీ

వివిధ దేశాలనుండి వచ్చిన అతిథులను సత్కారము చేయుటలో మనము కొన్నాళ్ళనుండి చాలా హ విడిగా నున్నాము. నేపాలు, రష్యా, ఈజిప్టు చైనా దేశములనుండి వచ్చిన అతిథులను కేవలము అతిథులగానే ప గణింపక వారిని ఆయా దేశపు రాయబారులుగానెంచి వారిని సత్కరించాము. మనసాంప్రదాయములకు తోడు రా నీతి ! వారి సంతృప్తి, అభినందనలు మన విదేశాంగ విధాన విశిష్టత పరిగణించుచున్నాము. కొద్ది సంవత్సరాలలో ఎంతదూరము సాగిపోయినాము !

ఏమి లాభము? ఇదంతా మనకేవిధంగా వుపకరిస్తుంది? ఇంతటితో తృప్తిపొందితే లాభములేదు. భాష ప్రయుక్తరాష్ట్ర నిర్మాణము జరుగుతున్నది. బక్రా-నంగల్. హీరాకుడ్, నాగార్జునసాగర్ మొదలగు పెద్దపెద్దప్రాజక్టు నిర్మాణం ప్రారంభమైనది. అనేకకొత్త పరిశ్రమలు, కర్మాగారాలు దేశమంతటా నిర్మింప బడుచున్నవి. భూ సంస్క రణలు సాంఘిక సంస్కరణలు బిల్లులుగా ఇప్పుడే రూపమొందుచున్నవి.

కాని వీటి అన్నిటికన్నా ముఖ్యమైన సమస్య—మన భావిపౌరులకు, మనబిడ్డలకు, విద్యార్థులకు మనవ తగిన విద్య గరుపు చున్నామా? వారి జీవితములో ఆ విద్య ఆదర్శ జీవితములు కొనసాగించుటకు సహాయపడగలద లేదని విశదముగానే తెలియుచున్నది. అట్టిచో క్రమశిక్షణారహితమైన వారినడవడికి మనము ఆశ్చర్య పడవలసి దేమున్నది? మనదేశ అగ్రనాయకులే వారిని మరలమరల హెచ్చరించ వలసివచ్చు చున్నది.

విద్యార్థుల క్రమ శిక్షణకు పూర్తిగాబాధ్యులు అధ్యాపకులేననియూ అట్టి మహత్తరబాధ్యతగల అధ్యాపకు చాలీచాలని జీతముతో సతమతమయేవారు విద్యార్థులను క్రమశిక్షణ యందుంచజాలరని మొన్న రాజ్య సభలో జరిగి ప్రసంగములలో వెలిబుచ్చారు. అధ్యాపకులకు జీతములు పెంచవలయుననియు, అవినీతితో ధనార్జనచేయు మానవుల సంఘములో గౌరవ మర్యాదలుండుట హాస్యాస్పదమనియు ఒక సభ్యురాలు ప్రసంగించారు.

నిజమే. అధ్యాపకుల జీతములు చాల తక్కువగా నున్నవి. కుటుంబపోషణకు చాలని జీతమురాళ్ళత సతమతమయే వ్యక్తులు విద్యార్థులనెట్లు క్రమశిక్షణ యందుంచగలరు. వారికి అవినీతి అలవడిన వారి జీతమ్మే కొం వరకు కారణము కావచ్చును. చాలని జీవనోపాధితో అవినీతికి పాల్పడిన అధ్యాపకులు విద్యార్థుల నెట్లు క్రమశిక్ష యందుంచగలరు? వారికి జీతములు హెచ్చించుట అత్యవసరము. అధ్యాపకుల జీవితావసరములకు తగిన జీతవ

ఆ వన్ని

లభించవలెనే బాధలుతీర్చి, నేడు జాతి నిర్వహించిన విధానము క్రమముగా అదృశ్యమైపోతున్నది [illegible] నిజమైన [illegible] తమ [illegible] నిర్వహించవలెను గనుక [illegible]

ఈనాటి విద్యార్థుల క్రమశిక్షణ అధ్యాపకుల బాధ్యతయే అనరాదు. వారి క్రమశిక్షణయందు ముందుగాను తల్లిదండ్రుల (ముఖ్యముగా తల్లి) బాధ్యత యున్నది. పాఠశాలకు పోవలె నేకముందే గృహమందు తల్లిదండ్రులు వారి క్రమశిక్షణకు పునాదులు వేయవలసి యున్నది. కావున ప్రతి తల్లియు తన బిడ్డల క్రమశిక్షణకు బాధ్యురాలే, విద్యార్థులు ప్రదర్శించు ప్రతిఘటనకు ఆమె బాధ్యురాలే। పాపము ఆమె అధ్యాపకులవలె దినదిన గృహకృత్య నిర్వహణలో సతమతమవుతూవుంటే బిడ్డల క్రమశిక్షణయందెట్లు శ్రద్ధవహించగలదు. గృహములో శాంతి సుఖములున్ననేగదా అది వీలు పడగలదు. ఆర్థికస్థోమత హెచ్చి, సాంఘిక పరిస్థితుల సంస్కరణతో, ఆరోగ్యాభివృద్ధితో గృహములో శాంతి సౌఖ్యములుండిన గృహిణికి తనవిద్యుక్త ధర్మ నిర్వహణకు అవకాశము కలుగవచ్చును.

కావున ఇవన్నీ నేటిమన విదేశాంగ విధానము, మన సంస్కరణలు, మన ప్రాజక్టులు మన పరిశ్రమలు, పంచవర్ష ప్రణాళికలు మన గృహములలో శాంతి సుఖము లొనగూర్చిన నాడు గృహిణి తనబిడ్డలకు క్రమశిక్షణ నివ్వగలదు. ప్రభుత్వము జీతములు హెచ్చించగలదు. అప్పుడే దేశమంతటా నిత్యకల్యాణము — పచ్చతోరణము— ఈ మన ప్రస్తుత ప్రయత్నములన్నీ ఎప్పటికి సత్ఫలము నివ్వగలవో? అప్పటివరకు సహనముతో వేచియుండుట మన ధర్మము.



శ్రీమతి కె. రాధాకృష్ణమ్మ, బి. ఏ, ఎమ్. బి. బి. ఎస్., డి. సి. హెచ్. కీ॥ శే॥ రావుసాహెబు జంపాల వెంకటేశము చౌదరిగారి ద్వితీయపుత్రిక. కీ॥ శే॥ డాక్టరు కె. వే. కృష్ణారావుగారి భార్య. వీరు కృష్ణారావుగారి మరణానంతరము డాక్టరు పరీక్షయందుత్తీర్ణురాలయి ప్రస్తుతము ఉన్నత విద్యకై (ఎమ్. ఆర్. సి. పి. శిశువైద్యము) ఇంగ్లాండు వెళ్ళారు. శిశువైద్యమందు ఉన్నత విద్య నభ్యసించుటకై విదేశములకు వెళ్ళిన ప్రథమ ఆంధ్రనారి.

★

ఆంధ్ర మహిళా సభ

ఆంధ్ర మహిళాసభ సర్వసభ్య సమావేశము

ఆంధ్ర మహిళా సభ సర్వసభ్య సమావేశము ది 14—12-1955 బుధవారం సాయంకాలం మైలాపూరులోని సభాభవనములో ట్రస్టుబోర్డు కార్యదర్శిని శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్‌గారి అధ్యక్షతను జరిగినది. 120 మంది సభ్యురాండ్రు సభకు విచ్చేసిరి.

1. కార్యదర్శిని శ్రీమతి బి. తిమ్మాబాయిగారు 1954-55 సంవత్సరపు సభా కార్యనిర్వహణ నివేదికను సభ్యులకు చదివి వినిపించారు. సభ్యురాండ్రందరు ఏక గ్రీవముగా నివేదికను ఆమోదించిరి.

2. 1955 మార్చి 31 తో అంతమయ్యే వివిధ శాఖల జమాఖర్చులు ఆమోదించడమైనది.

3. 13-12-1955 న పాలకవర్గ సమావేశములో సూచించిన అభిప్రాయములనూ, తీర్మానములనూ అనుసరించి ఈ దిగువ తీర్మానములను ట్రస్టుబోర్డువారి ఆమోదమునకు నివేదించడ మైనది.

(ఎ) సభయొక్క 1955 మార్చితో అంతమయిన జమాఖర్చులలో ఆంధ్ర మహిళా సభ లెక్కలలో పారిశ్రామిక విద్యాలయము, నర్సింగ్‌హోమ్, మల్లమదేవి హాస్టలు, ఆంధ్ర మహిళా శాఖల నుండి, సభకు వసూలు కావలసిన బాకీలు, బాకీల పట్టీ నుండి తీసివేసి, సభయొక్క ఆస్తుల పట్టీ నుండి తొలగించుటకుగాను తీర్మానించడమైనది

(బి) మద్రాసులోని మూడు సంస్థలైన ఆంధ్ర మహిళాసభ, ఆంధ్ర బాలానంద సంఘము, చిల్డ్రిన్సు గార్డెను స్కూలు వీనియొక్క సంయుక్త అజమాయిషీలో నిర్వహించబడుతున్న సుళ్లూరుపేట తాలూకాలోని ఆంధ్ర మహిళా సభ ప్రాజెక్టు కార్యనిర్వహణ సౌలభ్యం దృష్ట్యా నెల్లూరుజిల్లా ప్రాజెక్టు నిర్వహణ సంఘానికి ఒప్పగించుటకు నిశ్చయించడమైనది. ఈ ప్రాజెక్టు నిర్వహణలో సహాయముచేసిన ఆంధ్ర బాలానంద సంఘమునకు, చిల్డ్రిన్సు గార్డెను స్కూలువారికి కృతజ్ఞత తెలియజేస్తున్నారు. ఈ నిర్ణయమును ఆంధ్ర రాష్ట్రీ సోషల్ వెల్ఫేరు బోర్డు వారికి తెలుపవలసినదని ఈ సభవారు కార్యదర్శినులను కోరుచున్నారు.

(సి) ప్రస్తుతము ట్రస్టుబోర్డులోవున్న యేడుగురు సభ్యురాండ్రలో నలుగురు సభ్యురాండ్రు మదరాసులో నుండకపోవడంవల్ల ట్రస్టుబోర్డు సమావేశములకు హాజరగుటకుగాని, సభ కార్యక్రమములన్నింటిలో శ్రద్ధ తీసికొనుటకు గాని, అవకాశము లేకపోవుచున్నది. అందుచేత ట్రస్టుబోర్డుయొక్క సభ్యత్వము 7 నుండి 9 వరకు ఎక్కువ చేయవలెనని సర్వసభ్య సమావేశమువారు తీర్మానించుచూ ట్రస్టుబోర్డువారికి ఈ తీర్మానమును సూచించుచూ వారిని ఈ విషయమై కావలసిన చర్య వెంటనే తీసికొనవలెనని కోరుచున్నారు.

అదనముగా ఎన్నుకోవలసిన ఇద్దరు సభ్యురాండ్రును యావజ్జీవ సభ్యురాండ్రుగా ఎన్నుకొనబడవలెనని తీర్మానించుచున్నారు. ఈ మార్పును ట్రస్టుబోర్డువారు అంగీకరించుచో, ట్రస్టుబోర్డులో ఉండవలసిన తొమ్మండుగురు సభ్యురాండ్రలో ఎనమండుగురు యావజ్జీవ సభ్యురాండ్రుగను తొమ్మిదవ ట్రస్టీ, ప్రతి సంవత్సరమూ సర్వసభ్య సమావేశముచే ఎన్నుకోబడే ట్రస్టీగాను ఉండగలరు. అదనముగా ఎన్నుకోబడే ఇద్దరు సభ్యురాండ్రు శ్రీమతి జమునాబాయిగారు, శ్రీమతి చెన్నఘంటమ్మ కృష్ణారావు గార్లను ఎన్నుకోవలసినదిగాను సంవత్సర ట్రస్టీగా శ్రీమతి బెన్నూరి కృష్ణవేణమ్మగారిని ఎన్నుకోవలెననియు ట్రస్టుబోర్డువారికి ఈసమావేశమువారు నివేదించుచున్నారు.

(డి) ఆంధ్ర మహిళా సభ కార్యక్రమము విస్తృతం కావడంవల్ల కార్యనిర్వహణ సౌలభ్యం దృష్ట్యా కార్య

నిర్వాహకవర్గ సభ్యుల సంఖ్య ఏడునుండి తొమ్మిది వరకూ హెచ్చించవలెనని ట్రస్టుబోర్డువారిని కోరుచున్నారు.

(ఇ) ఉన్న సబ్‌కమిటీని రద్దుచేయుటకును, తిరిగి ఈ సబ్‌కమిటీని ఎన్నుకొనవలసిన అవసరములేదని నిర్ణయించినారు.

(ఎఫ్) ఈదిగువ పేర్కొన్న తీరున సమావేశములో ఏక గ్రీవముగా జరిగిన ఎన్నికలను ఆమోదించవలసినదని ట్రస్టుబోర్డువారిని కోరుచున్నారు.

పాలకవర్గము :

శ్రీమతి బి. తిమ్మాబాయిగారు } సంయుక్త
,, కె. లక్ష్మీరఘురామ్‌గారు } కార్యదర్శినులు.

శ్రీమతి తిమ్మాబాయిగారు మహిళా సభ, మహిళా విద్యాలయము, మల్లమదేవి హాస్టలు, రాజ్యలక్ష్మి పారిశ్రామిక విద్యాలయము నిర్వహించుటకుగాను,

శ్రీమతి లక్ష్మీరఘురామ్‌గారు ఆంధ్ర మహిళా ప్రెస్, ఆంధ్ర మహిళ సంచిక నిర్వహించునట్లుగాను, నిర్ణయించడ మైనది.

సభ్యురాండ్రు :

శ్రీమతి క. రంగనాయకమ్మగారు క్రొత్తగా స్థాపించబోవు నాగేశ్వరరావు శిశు విహార్ శాఖను,

2. శ్రీమతి పర్వతవర్ధనమ్మగారు,

3. ,, వి. లక్ష్మీపార్వతిగారు, నర్సింగ్ హోమ్ శాఖ కార్యదర్శినిగా **(Executive Secretary)** నర్సింగ్ హోము శాఖను చూచుటకును,

4. శ్రీమతి కమలాబాయిగారు - విద్యాశాఖను,

5. ,, సంపూర్ణాదేవిగారు — సభశాఖను,

6. ,, కమలా కేశవరావుగారు - క్రీడాశాఖను.

7. ,, గిడుగు లక్ష్మీకాంతమ్మగారు - సారస్వత శాఖను బాధ్యత వహించి నిర్వహించుటకు నిర్ణయించడమైనది.

నర్సింగ్ హోమ్ కమిటీ :

డాక్టరు అవధానిగారు.

డాక్టరు దొరస్వామిగారు.

శ్రీమతి చన్నఘంటమ్మగారు **(Administrative Secretary)**

శ్రీమతి లక్ష్మీపార్వతిగారు **(Executive Secretary)**

శ్రీమతి ముత్యాలరాణీగారు.

,, లక్ష్మీరఘురామ్‌గారు.

,, న్యాపతి కామేశ్వరమ్మగారు.

శ్రీ బి. వి. డి. నారాయణరావుగారు.

4. ఎన్నికల అనంతరము శ్రీమతి దుర్గాబాయిగారు కార్యనిర్వాహక వర్గ సభ్యురాండ్రను, తదితర సభ్యురాండ్రను, దాతలను అభినందించుచు, నర్సింగ్ హోమ్‌లో ఉచిత ప్రసూతి వైద్యములకుగాను సంవత్సరములో రు 12000 లనుండి రు 15000 లవరకూ వచ్చేలోటును విరాళముల ద్వారా భర్తీచేయుటకు సభ్యురాండ్రు కృషి చేయవలెనని హెచ్చరించిరి.

ఆంధ్ర మహిళా సభ

ట్రస్టీల సమావేశం

ఆంధ్రమహిళాసభ ట్రస్టీలసమావేశము ది15-12-55న ఆంధ్ర మహిళాసభా భవనములో శ్రీమతి మీర్జాపూరు రాణీగారి అధ్యక్షతను జరిగినది.

విషయాలు :

ది 14—12—55 న జరిగిన సర్వసభ్య సమావేశములో

1. సర్వసభ్య సమావేశములో వారు ఆమోదించిన

ఎ. కార్యనివేదిక.

బి. జమాఖర్చులు.

ట్రస్టుబోర్డువారు ఆమోదించడ మైనది.

2. సర్వసభ్య సమావేశము మినిట్సులో వివరించినట్టి ఆర్టికల్ 3 లోని ఎ. బి. సి. డి. ఇ. ఎఫ్. క్లాజులలోని తీర్మానములును, సూచనలును మొత్తముగా ట్రస్టుబోర్డువారు ఆమోదించడ మైనది

3. పై చెప్పిన ఆర్టికల్ 3. క్లాజు సి. లోని సూచన ప్రకారం ట్రస్టుబోర్డు సభ్యులసంఖ్య 7 నుండి 9 వరకు పెంచుటకు, ప్రస్తుతమున్న యావజ్జీవ ట్రస్టీలకు అదనంగా శ్రీమతి యమునాబాయిగారిని, శ్రీమతి చెన్న ఘంటమ్మ కృష్ణారావుగారిని యావజ్జీవ ట్రస్టీగా ట్రస్టుబోర్డు నియమించిరి.

సభ్యులాంధ్ర ప్రతినిధి ట్రస్టీగా శ్రీమతి [illegible] కృష్ణవేణమ్మగారిని అంగీకరించిరి.

4. ట్రస్టుబోర్డు సభ్యుల సంఖ్యను గూర్చిన ఈ మార్పులు రిజిస్ట్రారుకు ఎరుకపరచి ట్రస్టుబోర్డు లోనూ, సభ నిబంధనావళిలోనూ. చేయవలసిన మార్పులు, సర్దుబాటులు చేయవలసిందని క్రొత్తగా ఎన్నుకోబడ్డ యావజ్జీవ ట్రస్టీ అయిన శ్రీమతి చెన్నఘంటమ్మ కృష్ణారావుగారిని కోరుచూ అందుకు తగిన అధికారమును, ట్రస్టుబోర్డు ఆమెకు ఇచ్చుచున్నారు.


6. సర్వసభ్య సమావేశపు మినిట్సులోని, ఆర్టికల్ 3 క్లాజు ఎఫ్ లోని ఎన్నికలను మొత్తముగా ఆమోదిస్తూ శ్రీమతి బి. తిమ్మాబాయిగారిని లక్ష్మిరఘురామ్‌గారిని సభ యొక్క సంయుక్త కార్యదర్శినులుగా ట్రస్టుబోర్డు వారు నియమించు చున్నారు.

సంయుక్త కార్యదర్శినియైన శ్రీమతి లక్ష్మిరఘురామ్ గారిని నెలకు రు 100 లు ఆనరేరియమ్ పుచ్చుకొనవలసినదిగా ట్రస్టుబోర్డువారు కోరిరి. శ్రీమతి లక్ష్మి [illegible] అంగీకరించి [illegible] ట్రస్టీలకు చెప్పిరి.

7. శ్రీమతి [illegible] గార్కి [illegible] నిర్వహణార్థంగా ఈ సమావేశము రు 100 లు ఆనరేరియమ్ ఇచ్చుటకు ట్రస్టుబోర్డు వారు నిర్ణయించిరి.

8. నర్సింగ్‌హోమ్ **Administrative Secretary** అయిన శ్రీమతి చెన్నఘంటమ్మగార్కి ఇకమీద నెలకు రు 200 లును **Medical Superintendent** డాక్టరు పావనాబాయిగార్కి నెలకు రు 300 లును ఆనరేరియమ్ ఇచ్చుటకుగాను, ట్రస్టుబోర్డువారు నిర్ణయించినారు.

9. ట్రస్టుబోర్డు కార్యదర్శిని గారైన శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ గారు ఇంతవరకు సభాకార్య నిర్వహణలో సభ అభివృద్ధిదృష్ట్యా చేసిన ఏర్పాట్లు, తీసికొన్న చర్యలు అన్నింటినీ ఈ ట్రస్టుబోర్డువారు ఆమోదించు చున్నారు. ఇకముందు సభ అభివృద్ధి కని ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకొనుటకు, బ్యాంకులో డబ్బువేయుటకు బ్యాంకునుండి డబ్బుతీయుటకు ట్రస్టుబోర్డు కార్యదర్శిని అయిన శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ గారికి ఈ ట్రస్టుబోర్డువారు సర్వాధికారములు ఇచ్చుచున్నారు.



రష్యానుండివచ్చిన శ్రీ బుల్గానిన్, శ్రీ కృశ్చేవ్‌లను పాలం విమానాశ్రయములో శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధీ డాక్టర్ రాధాకృష్ణన్‌లు స్వాగతం ఇచ్చినప్పుడు.

వసంతము

శ్రీ వెలుగుశ్రీ

వదులు సిగమురిమిన విరుల
కదలిన తావుల వరదల

పులకితమై హృదీవనము
తులకితమై పలుకు ఎపుడో !

అసితామల కనుగోనల
రస ప్రాభాతుల మొలకల

కల కలమై వలపుపికము
ఎల మావిని చేరు ఎపుడో !

ప్రియాగమన మలయమువడి
ప్రియసూక్తుల గిరుల దగిలి

విరహానీల నీరదములు
వీడి, స్వచ్ఛమరయు ఎపుడో !

మందస్మిత చంద్రికలో
కెందలిరాకుల పెదవుల

తాకిడిమై తలపులతలు
చీకటికెడ ముగియు ఎపుడో !

శాలీనత మొగ్గలు విడి
నెల పద్మాస్యపు నిగ్గుల

మంతనమున వాసంతము
శాంతి నీడలిచ్చు ఎపుడో !



సల్లాపం తెచ్చిన విలాపం

సాయంకాలం—

విలాసజీవితాన్ని అభిలషించే స్త్రీ పురుషు లందరూ నవీన నాగరికతకు కై మోడ్పులందిస్తూ తిన్నగా సముద్ర తీరానికి తరలిపోతున్నారు. తీరంచేరిన పిదప ఆ యిసుక తిన్నెలలో ఉల్లాసంగా మాటా మంతీ చెప్పుకుంటూ దాంపత్య జీవనంలోని సౌభాగ్యానుభూతు లనుభవిస్తూ కలకాలం అలానేసాగిపోవాలనే ప్రణయజీవులు పరమేశ్వరుని ప్రార్థిస్తున్నారు.

బస్తీలోని దంపతులంతా ఆనందాన్ని అనుభవించే వేళలో సుశీల మాత్రం మానసికబాధలతో క్రుంగికృశించి పోతోంది. తనయౌవనం తన సౌందర్య మంతా తను నివశిస్తున్న నాలుగుగోడల యింటిలోనే బందీకావలసిందేనా? తోటి దంపతు లనుభవించే సౌభాగ్యానుభూతులు తనకు మృగ్యమేనా? తను తన భర్తతో కలసి కాసేపు సముద్ర తీరంలోని పవనుని ఓదార్పుల స్వీకరించి జీవితంలో ఆనందానుభూతుల్ని అనుభవించేవ్రాతలేదా? అనుదినం సంసార యాతనలోని కష్టాలతో మునిగి తేలవలసిందేనా? ఇవన్నీ తలంపుకు వచ్చేసరికి ఆమె నయనాల నుండి అశ్రుధారలు నేలరాల జొచ్చినయ్.

ఖైదునుండి విడుదల పొందినఖైదీలాగ రఘు ఆఫీసు నుండి సౌఖ్యాన్వేషణలో నిరాశపొందిన వాని సుఖ కవళికలతో కాళ్ళీడ్చుకుంటూ యింటిలో అడుగు పెట్టాడు. సుశీల తన కెదురువచ్చి స్వాగత మిస్తుందని ఆశించాడు. తను ఆశించినలా జరగక పోయేటప్పటికి నిరాశచెందాడు. తనకు తాను సంబాళించుకొని లోనికి అడుగు పెట్టే సరికల్లా దుఃఖాశ్రువుల్ని నేల రాలుస్తూ జీవితంపై విరక్తి బుట్టినదానిలా వున్న సతీమణి ప్రత్యక్షం. అనునయ వాక్యాలతో ఓదార్చాడు.

సుశీల తన దుఃఖానికి కారణం చెప్పింది. నిజమే! తనని వివాహం చేసుకొని సుశీల అనుభవించిన సౌఖ్యాలేమిటి? స్కూలుఫైనలువరకు చదివి నవీన నాగరికతను అలవరించుచేసుకొని సినిమాలో నాయకీ నాయకులుగా నటించినట్లు జీవితనౌక సాగించాలన్న స్త్రీకి తను చేసిన సముపాయాలేమిటి? సాయంకాలం కాగానే ఎందరు దంపతులు షికార్లకు, సినీమాలకి పోవటంలేదు. ఒక యుగానికి సరిపోయే ఒక రోజులోని ఆనందానుభూతుల్ని అనుభవించటానికి మానవజాతికి మహదవకాశం ఆ కొద్ది పాటికాలమేగదా? ఆవేళలలో సహితం తను ఆఫీసు ఫైళ్ళతో సతమతమౌతూ యే ఆరుగంటలకో యిల్లు చేయుతూ కాఫీనీళ్ళ అనంతరం శరీరాన్ని వాల్చేయడం—లేవడం—భోజనం చేయడం— తిరిగి నిద్రపోవడం—అబ్బ! యంత్రంలాగా సాగిపోతున్నానే కానీ ఒక స్త్రీ యౌవన ప్రాయంలో వివాహపు తొలిరోజుల్లో ఆశించే ఆనందానుభూతుల్ని కలగజేయజాలకపోతున్నానని రఘుకు ఆనాటికి గాని తెలిసి రాలేదు.

మరునా డుదయం ప్లానుతో ఆఫీసుకు చేరాడు రఘు. ఫైళ్ళనుముందేవేసుకు కూర్చున్నాడు. తలబాధతో సతమతమయ్యేవానిలాగ నటించాడు. యేదో భరింపరాని బాధని అనుభవించే వానిలా ప్రవర్తించాడు. మేనేజరు రఘుని చూడటం తటస్థించింది. అతడూ మానవుడే కాబట్టి మానవతను ప్రదర్శించాడు. రఘుని యింటికెళ్ళి బాధ పోయే వరకు విశ్రాంతి తీసుకోమని సలహాతో కూడిన అనుజ్ఞ యిచ్చాడు.

రఘు సంతోషానికి మేరలేక పోయింది. తననాటకం విజయవంతమై మేనేజరుచే ప్రశంసింప బడ్డదని ఆనందించాడు. తన భార్య సుశీల కోరికల్ని యీడేరుస్తున్నాననే ఆనంద మతనిలో హద్దులు మీరింది.

మూలం : శ్రీమతి సుగుణా బాయి

అనుసరణ : “జగదీశ్”

సల్లాపం తెచ్చిన విలాపం

రఘు యింటిలో అడుగుపెట్టగానే సుశీల ఆనందించింది. ఇకపై తన జీవితం వినోదంగా విలాసంగా సాగిపోతుందని ఊహించింది. ఒక స్త్రీ అడిగే కోరికలు సహజీ కృతమైనవే [illegible] తీర్చడం కద్దు. రఘు వెంటనే సుశీలతో చెప్పాడు కొత్త ప్రోగ్రాం. బీచికి వెళ్ళటం అటునుండి సినిమాకి. సాయంకాలం 5॥ గం॥ కల్లా బీచికెళ్ళడానికి తయారుగా వుండాల్సిందని రఘు హెచ్చరిక చేశాడు.

రెండుగంటల అలంకరణానంతరం సుశీల తయారయింది రఘుతో బీచికివెళ్ళడానికి. దంపతులిద్దరు బయలుదేరారు విలాస జీవితాన్ననుభవించడానికి.

బీచి.... ....

అబ్బ! ఎంతమంది దంపతులు! విలాస మానవాళి. ఎంతహాయిగావుందీతీరం. పవనునికి మానవాళి కృతజ్ఞత ని తెలపడం యేలానో. సుశీల రఘు బాల్యస్మృతులను నెమరువేసుకుంటూ సరససల్లాపంగా మాట్లాడు కుంటున్నారు. కాని అచటి యౌవనంలో వుండే స్త్రీ పురుషులందరూ వింతగా నేరం చేసిన వారిని చూచినట్లు చూడ మొదలెట్టారు. అసలు మానవప్రకృతేలంత. మానవజాతికి సౌందర్యాన్వేషణాశక్తి యెక్కువ. అందమైన ఆడది అత్యంతాకర్షణీయమైన దుస్తుల్ని ధరించినప్పు డెంతటి నిగ్రహాన్ని కలిగినవాడైనా కన్నెత్తి చూడకుండావుండలేడు.

రఘు పనిచేసే కంపెనీ మేనేజరు బీచిలో ప్రవేశించాడు. అల్లంతదూరాన ఆనందోత్సాహాలతో కేరింతాలు కొట్టే జంట కంటపడ్డది. ప్రత్యేకంగా అతన్ని ఆకర్షించింది. సుశీల సిల్కు–చీర జార్జెట్ జాకెట్ యివిరెండూ కలసి మిరిమిట్లు గొల్పుతున్నాయ్. ఎవరా యింతటి సౌందర్యవతియని మెలమెల్లగా కాస్తదగ్గరకెళ్ళి చూచాడు. ఆ ఎంతమోసం, రఘు! అతనిభార్యేనా? ఇందాక తనవంట్లో బాగులేదని విశ్రాంతికోసం యింటికెళ్ళాడే! అంతా నాటకమేనా–తననెంత మోసగించాడు. అతని కన్నులు సౌందర్యాన్వేషణలో మునిగి తేలుతున్నా తనకి జరిపినమోసం అంతరాత్మని రగుల్చుతోంది. తిన్నగా వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి–

రఘు. సుశీల సినిమాకెళ్ళారు. మేనేజరు గ్రహచారం బాలక ఆరోజు సినిమాకి ప్రత్యక్షం. బాల్కనీలో రఘు సుశీల వెనుక ఆసీనులయ్యారు రఘు మేనేజరు గారి [illegible] లేదు. [illegible] మేనేజరు [illegible] తీరు మెచ్చుతూ సుశీలతో చెప్పు [illegible]. మేనేజరు వెళ్ళిపోతూ కళ్ళకోపంగా చూస్తూ [illegible]. ఎలాగైనా రఘుని పట్టాలి. అంతే. తనకి శాంతి అప్పుడే.

మరునా డుదయం. పదిగంటల కల్లా రఘు ఆఫీసులో అడుగు పెట్టాడు. తన స్థలం ఆక్రమించింది ఒసీనుడు రాగానే జవానుతెచ్చి యిచ్చాడుకవరు. తననిఆఫీసునుండి తర్మినేట్ చేస్తూ పంపినఉత్తరువులు. రఘు దిగ్భ్రాంతుడైనాడు. మేనేజరుని దర్శించాడు. తలనొప్పిగా వుందని చెప్పి మోసగించి. భార్యతో గడిపిన విలాస జీవితాన్ని కవి వర్ణించి నట్లు వర్ణించి నిజాయితీ లేనివారు ఆఫీసులో పని చేయడానికిఅనర్హులని ఆఫీసునుండి తక్షణమేపోవాల్సిందని ఆజ్ఞాపించాడు.

రఘు తిన్నగా యింటి ముఖం పట్టాడు సుశీలగత రోజులాగే తన భర్త అనుమతి తీసుకొని తనకోరికల్ని తీర్చుడానికివచ్చా డని ఆశించింది. కాని వెంటనే విషయాన్ని తెలుసుకొని అశ్రుబిందువుల్ని తన తప్పిదానికి ప్రాయశ్చిత్తంలాగ నేలరాల్చింది.

తను కోరిన సల్లాపం యింతటి విలాపం తెచ్చిపెట్టుందని కలలో గూడ అనుకోలేదు. రెండు వందల జీతంతోహాయిగా సంసారంసాగి పోయేదానిని తనే అడ్డు వచ్చిచేజేతులా తన సంసారాన్ని నాశనంచేసుకొన్నాననే వేదన తనని పీడించే సరికి నిందితురాలులాగా రఘు యెదట మ్రాన్పడినిల్చి పోయింది. అందులోను తను ధరించిన జాకెట్టు–చీర ఆకర్షణవల్లనే యింత ముప్పు ముంచుకొచ్చిందని తెలిసినపుడు అత్యంత అందంకానీ, ఆకర్షణకాని ముప్పేనని యిప్పుడుగాని సుశీలకుతెలిసి రాలేదు.

నాటి నుండి రఘు దిన పత్రిక లన్నిటినీ ఒక అక్షరం వదలక చూస్తున్నాడు. ప్రత్యేకంగా వాంటెడ్ కాలంచూచాడంటే అతని కడుపులో పాలుపోసినట్లే. నిరుద్యోగ లోకంలో విహరించే వారి మనస్సులేలా పరితపిస్తాయో అలాపరితపింప జొచ్చింది రఘు మనస్సు.

కృష్ణమ్మ

(శ్రీ) పుటుల రామచంద్రయ్య

[ఇటు విజయవాడ కొండా — అటు సీతానగరం కొండా — మధ్యను మధుర మంజుల గీతిక లాలపిస్తూ సాగిపోయే కృష్ణమ్మ—]

ఓ నైర్మల్యతమూర్తిగ గొను నదీయోషా ! ఇదేలా క్షణ
మ్మేనిన్ నిల్కడ లేని యానము? కళాహేలాగతిన్ సంచల
న్మాత్ర నోర్ఝైక తరంగ నాదముల సంభావించి పొర్లించు నీ
గానానంద సుధాప్రవాహమున మున్కల్ వేయనీవా మమున్?

చవిభినోజ్జ్వల ముక్తమాల లగు నీ చంచత్తరంగాల హొ
దవిలాసమ్మున భానుమూర్తి తన సంధ్యాకాంతి జల్లారు వే
య, వెలల్ గానని సొమ్ములన్ గులుకు నొయ్యారాల దుర్గమ్మ నీ
దు వికాసమ్మును చూచి యీర్ష్య మదిబొందున్ కాదె ఓ వాహినీ?

లేశపు నవ్వువెల్గులు చెలిర్పగ మంజుల రాగరంజితా-
వేశ రసార్ద్రి గీతికల మెల్లగ పాడుచు నిత్య నూత్న సం
దేశ మదేదొ యాంధ్రులకు తెల్పుచు సాగెడి నీవు-పోవ ని
ర్దేశ మొనర్చుకొన్నది ప్రదేశమదేది నదీమతల్లికా?

జిలుగు మొగిళ్ల దుర్గగిరి చేరువ చందనవృక్ష సౌరభ
మ్ములు- దరిపైని శోభిలు ప్రపూర్ణ సువర్ణ సుమాల- నిస్తులా
నిలచల దూర్మికాలసిత నిర్మలసూక్తి విధాల నాంధ్ర రా
జ్ఞ్రిలలన కిచ్చుచుంటివె వసంత కళామయ దివ్యహారతుల్ !

ఎందరు సంయమీంద్రులు మహేశ్వర పూజలుసల్పిరో భవ
న్నందన తీరమందలి సుధాకరకాంత శిలా వితర్దులం
దెందరు తెల్గురాకొమరు లింతులతో ప్రణయప్రమోదముల్
పొందిరో నీ తటమ్ముపయిబొల్చెడు పుష్ప వనాంతరమ్ములన్!

ప్రణయరసార్ద్రి రూపిణి ! భవద్విమలాగ్ర తరంగ దివ్య ద
ర్పణములలో నిజాకృతిని పల్మరు కాంచుచు- నాడు కృష్ణరా
యని యుగమందు పొందిన మహా విభవమ్ము దలంచి పాడువో
యిన మనహంపి పంచమహా లేడ్చునె సంతత బాష్పధారలన్?

లలితకళా సమేత ! ధవళమ్ముల నీనెడి నీదు వీచికా
కళలను తాండ్రపాపవిభు కత్తి తళత్తళ బోల్చునొక్కొ బా

బ్బిలి ఋతువులో ! మనోజ్ఞత స్రవింపగ గానమొసగ్చు నీదు వాగీ
యల తెలుగమ్మ కాంచనకు త్యాగయచేతి మహావిపంచికన్ !

మంద మనోజ్ఞ దివ్య సుషమా మృదురమ్య మరీచి రోచులన్
చిందెడి రత్నహారమవు శ్రీ ప్రకృతీసతి కంఠసీమకున్;
సుందర తీర మందలి ప్రసూన లతా చయ చిత్రకాంతులన్
అందముచిందు పుష్పమయ హారమ వీవు మహాంధ్ర లక్ష్మికిన్.

సంచల త్తరంగ సంగీత భంగిర
వాల- విమలఫేన మధురహాస
చంద్రికా నికుంజ చయముతో నిత్యహే-
మంతలక్ష్మివే స్రవంతి నీవు !

పుట్టి శ్రీ ఛత్రపతి యింట - మెట్టినిల్లు
ఆంధ్రభూమిగ నీ తరంగాగ్ర గళిత
నీరముల నీ మహాధాత్రి సారసస్య
భరిత మొనరింతువో, పూజచరిత అజిత !

నీలో నాటి యుగాన ప్రోవయిన మాణిక్యాలు - మందార కా
వ్యాలన్ చిందిన పోతరాజు కల - మాశాంతమ్ములన్ తెల్గుగో
త్రాలన్ చల్లిన కాకతీయ నృప నేత్రవ్యాప్త రక్తార్ద్ర వ
ర్ణాలున్ - పోయినవేమొ పో వలస - కానన్ రావె నేడియ్యెడన్ ?

నన్నయ్యగారి నందన కవిత్వమ్ము కా
మించి యెన్నాళ్ళు లాలించినావో?
త్యాగయ్య దివ్యవీణా గానలహరి యం
దేరీతిగా పులకరించినావో?
శ్రీయనసూయమ్మ చేతి మసాల గు
గ్గిళ్ళు నెన్నాళ్ళారగించినావో ?
కాకతి రుద్రమ్మ గారి శౌర్యాగ్ని దీ
ప్తులగాంచి యెంతగా నలరినావో ?

నాటి బంగారు దినము లీనాడు లేవు
నాటి వైభవరభస మీనాడు లేదు
శశికి నొరవడి దిద్దు నీయశమొకింత
యైన కాన్పింపదేమి, కృష్ణమ్మ ! నేడు?

నాటి విభవ ప్రతాపంబు నలిగి పోయె
కాల పురుషు కరాళ పాదాల క్రింద -
నీవు మాత్రము నిల్చియున్నావు నాటి
స్వర్ణయుగమున కీనాడు సాక్షి వగుచు.

బ్రతుకుల బరువులు ★

శ్రీ ఉసుకపల్లి
లక్ష్మీ నరసింహా రావు

వాకిట్లోనుంచి వస్తూనే చిట్టీడీ అంటూ ఆదుర్దాగా చెప్పులు కాస్త విడిచి గబగబ గదిలోకి నడిచింది వసంత.

ఇందాకటినుంచి యెదురు యెదురు చూస్తూనే వున్నావే యేమిటి అన్నాడు మధు. చిట్టి పంటిమీద యిప్పటి నవ్వు చేస్తూ.

"అప్పుడే మీరు పాలు పట్టలేదన్నమాట!" యేమిటో అనబోయింది వసంత.

"అంతమాత్రం తెలుసుగాని యింతసే పయిందేం ?" మొహం చిట చిట లాడించాడు మధు.

"మా మేనేజర్ని వెయ్యండి ఆ ప్రశ్న. నన్నడుగుతే?"

"నువ్వు యిచ్చేజవాబుల్లో యిదికూడా వకటి అని నాకు తెలుసు. ఉద్యోగం చేస్తూండగానే సరికాదు. దానికి తగ్గ వినయ విధేయతలుకూడా వుండాలి" సగంలోనే ఆపె య్యాలసి వచ్చింది మధు.

"అదేమిటో వుద్యోగం లేకుండా కూర్చున్న మీ దగ్గరనుంచి నేర్చుకోనక్కర్లేదులెండి!" వసంత లోపలికి వెళ్ళిపోయింది.

మధు మనస్సుని మధనం చేసినాయి ఆ మాటలు. కాని తన కోపాన్ని యేవిధంగా చూపించగలుగుతాడు. పళ్ళు పటపట మనిపించి వీధి గుమ్మం దాటేశాడు.

ప్రజాస్వామ్య యుగంలో నిరుద్యోగ సమస్య హెచ్చి పోతున్నకొద్దీ, ప్రణాళికలమీద ప్రణాళికలు ఢిల్లీలో తయారుచేస్తున్నా, మధుకు మాత్రం తెగిన జోడు వదిలే టట్లు లేదు.

మధు బి.ఏ లో ఉండగా వసంత మెట్రిక్యులేషన్ చదువుతూవుండేది మధుకు సంబంధాలమీద సంబంధాలు వచ్చి పడుతూవుండేవి. కట్నం చాల దనో, పిల్ల బాగుండ లేదనో, చదువుకున్నది కాదనో యెంతో మంది ఆడ వాళ్ళను అవమానపరిచి పంపించేశేవాడు. అప్పటికీ యేదోవిధంగా మధును తృప్తిపరుద్దామని ప్రయత్నాలు చేసినా, వసంత తల్లిదండ్రులకు మాత్రం మధు మీద కన్ను ఉండనే ఉంది. ఊళ్ళో వనేను. బి.ఏ. ప్యాసయిన తరవాత ఉంటే కూర్చుంటాడు కనక, ఏదో కొలువొకటి యిప్పిస్తూనే ఉంటాను. మన అమ్మాయికి భర్త అవుతే బాగుంటుందని ఆశించారు. వసంతను చూసినప్పటి నుంచి, మధుకు మిగతా విషయాలమీద వయిదల చూపించాలని మనస్సుపోవటం లేదు. అయితే అతనికోరికమాత్రం కనీసం మెట్రిక్యులేషన్ ప్యాసయిన అమ్మాయి తన భార్యగా ఉంటే బాగుంటుందని దాహంకూడా ఎక్కువగా ఉంది. ఏమాత్రం మధు మొత్తపడుతున్నాడని, వసంత తల్లి దండ్రులకు తెలిసినా. కట్నం తగ్గించేస్తారని మధుకు తెలుసు. అందు వలన ఉపాయంగా యెక్కడో సంబంధం వచ్చినట్లు. కట్నం పుష్కలంగా యిస్తామన్నట్లు, మధుకు కూడా అంగీకారంగా ఉన్నట్లు ఒక పుకారు లేవదీసి ఉంచాడు. వసంత తల్లితండ్రులు దాంతో మూడు వేల కట్నానికి వప్పుకున్నారు. విధిలేక, వసంతకు మాత్రం చెడ్డ తల వంపులుగావుంది. అయినా ఆడది యేంచేస్తుంది. మెట్రిక్యు లేషన్ అయిన తర్వాత పై చదువు చదువుకునే యోగ్యత వసంతకు లేదు. ఎట్లావచ్చి, తర్వాతైనా ఎవరికో వకరికి భార్యగా అవటమేగా పరమార్ధం. వసంత వూహలు, ఆమె కోర్కెలు, ఆమె ఆశయాలకు, అన్నింటికివిరుద్ధం గానే తన వివాహం జరిగిపోతుందని వసంతకు తెలుసు. వసంత మెట్రిక్యులేషన్ ప్యాసయితేనే చేసుకుంటాడని మధుదగ్గరనుంచి కబురువచ్చిననాడు మాత్రం, వసంత ఆగ్రహం పట్టలేకపోయింది. వసంత తల్లి దండ్రులు మాత్రం వెయ్యి దేవుళ్ళకు మ్రొక్కుకున్నారు. ఏట్లాగైనా తన కూతురు పరీక్ష ప్యాసయితే బాగుండునని. అమ్మా! నేను మీకు అంతబరువైతే, నాబ్రతుకు నేను బ్రతకగలను గాని, నన్ను యిట్లా అవమానం చేసి హింసించి. నాకు పెళ్ళిచేస్తే. నాకు మాత్రం యేం సుఖంవుంటుంది. అంటూ బావురుమని యేడ్చింది వసంత చేసేదేంలేక.

"పిచ్చిపిల్లా! నీకేంతెలీదు. దీంట్లో నిన్ను హింసించటం యేముంది. చెప్పు.... నీ బాగుకోసేనా. తల తాకట్టు పెట్టి

మూడువేల కట్నానికి ఒప్పుకున్నాం.... ఇద్దరూ మాతుర్ని శాంతపరచటానికి ప్రయత్నం చేశారు.

తల్లి దండ్రుల అమాయకత్వానికి వసంత, కూతురి అమాయకత్వానికి తల్లిదండ్రులు మనస్సులో బాధపడ్డారు. వసంత యింక యేవిధంగా నచ్చ చెప్పాలన్నా, వాళ్ళకు అర్థంకాదని, ఆమెకు గట్టినమ్మకం యేర్పడి పోయింది. మధుకుభార్యగాఅయిపోయింది. వసంత పరీక్షప్యాసవటం ఒకషరతుగాని, మధు పరీక్ష విషయం షరతు పెట్టే ధైర్యం యెవరికుంది? అయినా మూడుపార్టులూ మూడేళ్ళు తీసుకుంటాడని యెవరికి తెలుసు. ఆ పసుపు గుడ్డలతో యిద్దర్నీ చూస్తుంటే యీడుజోడు అందం, చందం అందరికీ కన్ను కుట్టుగానే వున్నారు అని అనుకున్నారు.

కాపరానికి వచ్చిన తర్వాత కూడా వసంత కొన్ని నియమాలతో వుండిపోవాలని అభిప్రాయపడింది. భర్తకు ఉద్యోగం రావటంలేదని వసంత తెలుసుకుంటున్నప్పుడు, తనకు ఉద్యోగం దొరికితే బాగుండునని అనుకున్నది. ఒకనాడు సాహసించి మధుతో కూడ తన అభిప్రాయం చెప్పేసింది. కస్సుమంటూ లేచాడు! నువ్వుకూడా ఉద్యోగం చేస్తావన్నమాట. ఇందుకేనా పెళ్ళిచేసుకుంది. సిగ్గు ఉండక్కర్లా, ఏమొహంపెట్టుకుని ఆమాటన్నావు. ఆడదానివి ఆఫీసుకు వెళ్ళి కూర్చుంటావు!" మధు అన్నమాటలు వసంత హృదయాన్ని ముక్క ముక్కలుగా చేసినాయి. మనస్సు క్షోభపడి పోయింది. ఏ మాత్రం ఆత్మగౌరవం ఉన్నవాళ్ళయినా ఆ మాటలు భరించి జీవించటం కష్టమే అనిఅనుకున్నది. అయితే వసంతకు ఆత్మగౌరవం కంటే ఆత్మ విశ్వాసం యెక్కువ వుంది. అన్నీ భరిస్తూ, సమయంకోసం నిరీక్షిస్తున్నట్లు వసంత కాలం గడుపుతోంది. సంతానం విషయంలోకూడా వసంతకు నిశ్చితాభిప్రాయం వుంది. సంపాదనలేందే, సంతానం కనక కలుగుతే, పోషించటం కష్టమని, మధుకు యెన్నో తడవలు నచ్చ చెప్పటానికి ప్రయత్నం చేసింది. మధుకు, ఆమె అభిప్రాయాలు ఏ మాత్రం నచ్చలేదు. మొదటీ పురుడు ఆసుపత్రిలోనే పోసుకుంది. పుట్టిన పిల్ల చచ్చిపోవటానికి మధు కారణమని, నర్సులు అనుకుంటున్న సంభాషణ విన్నప్పుడు, వసంత హృదయం పరితపించి పోయింది.

ఇక తాను ఉద్యోగం చెయ్యవలసిన అవసర మెంతైనా ఉందని, వసంత పట్టు పట్టింది. మధు వదిలేస్తానని బెదరించాడు కూడా. లొంగుతున్న కొద్దీ లొంగ తీద్దామనే పురుషుల దిమనసీతి వసంతకు బాగా అర్థమయిందనిపించింది. అందులో మధు తత్వం, వసంత మొదటి నుంచి గమనిస్తూనే ఉంది. సాహసించి పందరూపాయలు వచ్చే ఒక గుమస్తా పనికి వప్పుకున్నది వసంత. తనకెంతో తలవంపులుగా ఉందని మధు రెండుమూడు రోజుల దాకా యింటికికూడా రాలేదు. తర్వాత తర్వాత, వసంత యేదైనా పలకరిస్తుందేమోనని అనేకసార్లు మధు ప్రయత్నం చేశాడు. సాధ్యమైనంత వరకు మూభావంగానేవుండిపోయింది. వసంత. మధుకుఅహంకారం పెరిగిపోతోంది ఏమాటన్నా, నెగ్గించుకునే స్థితి దాటిపోయిందని మధుకు యిప్పుడిప్పుడే తెలిసివస్తోంది. ఎట్లాగైనా బింకంగా వున్న వసంతను లోబరుచుకున్నాననే తృప్తిమాత్రం. మధుకు కలిగేటట్లు చేసింది వసంత. ఒక షరతు పెట్టుతూ. తన వుద్యోగం సంగతి యేమీ మాట్లాడకూడదని. మధుకూడ తటస్థంగా అంగీకరించాడు. ఈసారి పురిటికి మాత్రం పుట్టింటికి వెళ్ళింది. మధుకూడా తలుపు తాళంవేసి తన యింటికి వెళ్ళిపోయాడు. ఈ నాలుగునెలల్లో, మధు వంటరిగా కూర్చుని ఆలోచిస్తూఉంటే. గతస్మృతుల్లో. అతనికి నచ్చినవి ఒక్కటీ గుర్తుకురావటంలేదు. తనభార్య తనకు సంపాదించి పెడుతోంది అనేభావము. అతని ఆత్మగౌరవాన్ని దెబ్బకొట్టి నట్లనిపించింది. అయితే చేసేదేమీలేదు ఉద్యోగం దొరికే సావకాశం యేమీ కనిపించటంలేదు.

మళ్ళీ కాపరానికి వసంత వచ్చే నాలుగు రోజులు ముందే, మధు యింటికి చేరుకున్నాడు. ఈసారి వసంత చిట్టినికూడా తీసుకువచ్చింది. ఒంటిగంటకు ఒకసారివచ్చి చూసిపోతుంది. మళ్ళీ సాయంత్రం అయిదు కాగానే. యింట్లోకి వచ్చి పడుతుంది వసంత. ఈలోగా చిట్టి విషయం అంతా మధే చూస్తూ వుంటాడు. రాను రాను మధు చేతిలో రాగిపైసకూడా లేకుండా పోతోంది. భార్యను అడగటానికి నామర్దాగావుంది. అయితే తన విషయం తెలిసి వసంతే యెప్పుడోవకప్పుడు తాను అడగకుండానే డబ్బుయిస్తుందని మధుకు నమ్మకంకూడా వుంది. అయితే ఆ ఘడియ యెప్పుడు వస్తుందా అనే ప్రతీక్షణే మధు ఆలోచన.

ఆనాడు సాయంత్రం, వసంత. చిట్టినిఆడిస్తూ సావిట్లో కూర్చుంది. ఎదురుగుండా కుర్చీలో కూర్చున్నాడు మధు. రెండుమూడు సార్లు మధు చూడకుండా. మధు మొహం

వేగత యోగ్యమని ప్రయత్నం చేసింది వసంత. మధుకూడా ఆలోచనలో ఉన్నాడు కుండగ యేమిటు మూర్ఖంగా అనే నిష్కృతి [illegible] గొణుగుతుంది మధు యొక్క సహనం అంతమైపోతోంది. వసంత నిబ్బరంగా యోచిస్తూ ఉంది.

"బియ్యం నిండుకున్నాయి తెలుసా" గట్టిగా అరిచాడు మధు.

"ఈ అయిదు రూపాయలుపెట్టి తీసుకురండి" ముభావంగా ఒక నోటు అందిచ్చింది. మధు చెయ్యికూడా వెనక్కు వెనక్కు జంకుతూనే ముందుకు సాగింది. తన అభిమానం బాగా దెబ్బ తిన్నదనుకున్నాడు మధు. నిజం చెప్పేస్తే, మరింత అవమానం. తనకోసం డబ్బు అడగటానికి అభిమానం పూర్తిగా అడ్డు వచ్చేసింది. చివాలున కుర్చీలోంచి లేచాడు.

"బియ్యం తీసుకురండి .... మీ జేబులో యుందాకి అయిదు రూపాయలు పెట్టాను చూడారా .." నవ్వు ఆపుకోలేకపోయింది వసంత.

తాను, వసంత నవ్వు చూడనట్లు ప్రవర్తించాలని చివాలున వాకిట్లోకి వెళ్ళిపోయాడు. బజార్లోకి వెళ్ళాడే కాని తన హృదయం అంతా కలవర పెట్టేసింది. వసంత అన్న "బియ్యమే తీసుకురండి" అన్నమాటఅర్థం మధుకు చాలావికటంగా స్ఫురిస్తోంది. ఏదైనాచెయ్యటమా, ఏదైనా చేసుకోవటమా అనే ఆలోచన తన మెదడులోకి క్షణంలో వచ్చి యెగిరిపోయింది. ఇంటికి వచ్చి ఆనాడు సరిగా అన్నం తినలేదు. వసంత ఒక్కసారి మాత్రం అట్లాపున్నారే అని వూరుకుంది. వసంత యింకాయేవేవో అడగాలని మధుకువుంది. కాని సావకాశం యేమి యివ్వలేదు. మధు శరీరం అంతా తగలబడి పోతున్నట్లుంది. వసంత చూచీ చూడనట్లు ఊరుకుంది.

పండగనాడు వసంత తనకోసం బుష్షర్టు, ప్యాంటు తీసుకు రావటం యేమాత్రం యిష్టంలేదు మధుకు. తనకు యిష్టమైన పిండివంటలు చెయ్యటం అంతకంటే యిష్టంలేదు. తనకోసం ఆమె వేచియుండటం. మధుకు సహించరానిదై పోయింది.

ఉద్యోగం కోసం వెళ్ళినవాణ్ణి వేళకురావటానికి వీలుంటుందా చెప్పు వసంత. నువ్వుకూడా నాకోసం... మాట స్వాతంత్ర్యమిచ్చి [illegible] తప్పేమి గదిలోకి వెళ్ళిపోయాడని [illegible] పట్టుకున్నాడు మధు.

ఎంతో [illegible] భ్రమయింది వసంత మధుకు అన్నానికి [illegible]. [illegible] పోతున్నరావాగ్ని ఒక్కసారిగా గుప్పుమన్నది.

"వసంతా నీమనస్సుతెలుసుకోలేక యెన్నో అన్నాను నిన్ను యెంతో హింసపెట్టాను. నేనేం చెప్పలేను నన్ను" ఏదో అనబోతున్న మధు నోటిని మూసేసింది వసంత. అనుకోకుండా వసంత కళ్ళల్లో కూడా నీళ్ళు తిరిగినాయి. నిబ్బరం చేసుకుని, "నేను మిమ్మల్ని కోరేదల్లా ఒకటే. నేనుకూడా మనిషినే, నన్నుఆవిధంగానే చూడండి. అంతకంటే యేంలేదు. ఇది మీ హృదయానికి తెలుస్తేచాలు. నన్ను క్షమాపణ కోరాలని కాదు నా వుద్దేశం"— ఇంకా యెక్కువ అనలేక పోయింది వసంత. మధు కూడా అక్కడ ఉండలేక పోయాడు.

మర్నాడు మధుకు ఇంటర్వ్యూ. ఈ సారి చాలా ధైర్యంగా ఉన్నాడు. తప్పక ఉద్యోగం వస్తుందనే నమ్మకం అతను చేసిన ప్రయత్నాల వలన కలిగింది. వసంత వుత్సాహంకూడా, మధును తృప్తిపరిచింది. ఆనాడు వసంత శలవు పెట్టింది. ఇంట్లోచిట్టిని ఆడిస్తూకూర్చుంది. రెండుగంటలు దాటేటప్పటికి, మధు అతి సంతోషంగా ఒక్క పరుగులో వచ్చిపడ్డాడు వసంత దగ్గరకు.

"వసంతా, నన్ను ఫస్టునుంచి జాయిన్ అవమన్నాడు. ప్రస్తుతం నూటయేభై జీతం. ఏడాదయిన తర్వాత రెండు వందల గ్రేడులో తీసుకుంటారుట" అంటూ ఆర్డరు కాగితం వసంత చేతిలో పెట్టాడు.

"మా మామయ్య పలుకుబడికి తిరుగులేదని నేను చెప్పటంలే" వసంత గట్టిగా చిట్టిని ముద్దుపెట్టుకుంది.

"పోస్టు" అంటూ ఒక ఉత్తరం విసిరిపోయాడు. వసంత ఉత్తరాన్ని చదువుతూ విచారంగా, మధువైపుకు చూసింది.

"ఏమిటి వసంతా మీనాన్న దగ్గరనుంచి కార్డు" మధు ఆదుర్దాగా అడిగాడు.

"అవును మా నాన్నే వ్రాసింది. పాపం యేముంది సంపాదన ఉన్న యెకరన్నర నా పెళ్ళికి అమ్మేశాడు

ప్రయివేట్లమీద మేమొస్తుంది. ఒకపూట తిని ఒకపూట తినక ఇక్కట్లు పడుతున్నామని ప్రాణాలు మా అమ్మ నన్ను ఎట్లా పెంచింది.. యెంతచేసింది. ఆవేళ నా యీనాటి వాళ్ళకు యీస్థితి" వసంత మధుకు చెప్పుకుపోతోంది.

మధు మనస్సు చాలా బాధపడింది. తన పెళ్ళి విషయాలు యేవేవో జ్ఞాపకంవచ్చి తన మనస్సును కలవర పెట్టినాయి. ఏదో ఒక ఆవేశం, మధును క్షణంలో ఆవహించింది.

"వసంతా నీవేమీ విచారపడకు, పైనెల నుంచి మీ నాన్నకు 'ముప్ఫయిరూపాయలు పంపిస్తాను' మధు ఉత్సాహంగా వసంత కళ్ళలోకి చూశాడు.

కనురెప్పలు తుడుచు కుంటూ, కూతురి సొమ్మని మానాన్న పుచ్చుకుంటాడా అని వసంత నీరసంగా అన్నది.

"వాళ్ళిచ్చిన కట్నం వాళ్ళకే యిచ్చేస్తాను. ఇది మన సొమ్ము క్రిందలెక్క" వప్పుదల కోసం ఆశగా మధు వసంత వంక చూశాడు.

పెదిమలమీదకు రానిచ్చిన వసంత చిరునవ్వే మధును సంతోషపెట్టింది,

ఫస్టుతారీఖు వచ్చి పడుతోంది. నిబ్బరంగా నిర్ణయం చేసుకోవలసిన సమయం వచ్చేస్తోంది.

ఆరాత్రి సంబరంగా గదిలో కూర్చున్న మధు దగ్గిరకు వెళ్ళి "మీతో ఒకమాట చెప్పదామనుకుంటున్నా .... నేనూ మీరూ ఆఫీసులకు వెళ్ళి కూర్చుంటే చిట్టి సంగతి చూసే దెవరు...అందుకని మీకు ఉద్యోగం దొరికింది గదా.... మరి మాఘమాసం నాటికి చిట్టికి తమ్ముడో చెల్లెలో .... ఆపేసింది వసంత.

మధుకు పిచ్చెత్తి నట్లయింది.

"చెల్లెలే.... ఒక మగపిల్లాడు ఒక ఆడపిల్ల"....

ఇద్దరూ ఒకళ్ళ మొహం ఒకరు చూసుకుని నవ్వుకున్నారు.

ఫస్టుతారీఖు వచ్చేసింది. గడియారం పదిగంటలుకూడా కొట్టేసింది.

గబగబ బూట్లు తొడుక్కుని చిట్టినంటూ గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు మధు.

హడావిడిగా వాకిట్లోకి వెళ్ళిపోతున్న మధును చూసి నాన్నా నాన్నా అంటూ తప్ప టడుగులు వేసుకుంటూ వస్తున్నాడు చిట్టి ప్రక్క సందులోంచి.

వంట పిల్ల పెండ్లి

మూలం : చెకోవ్ అనువాదం : నం.రా. శివస్వామి.

వంటింటి తలుపు కన్నంలోంచి సీరియస్‌గా చూస్తున్నాడు 'గ్రిషా'. లోపల, తనయెరుకలో అసాధారణమైనదీ అపూర్వమైనదీ వింత జరుగుతూండడం చేత. ఆయెర్రని ఏడేళ్ళబాలుని ముఖం మరీ యెర్ర బారి కందగడ్డలా తయారయింది.

కూరలు, పల్లిపాయలు తరుగుకునే టేబిల్ వద్ద కూర్చున్నాడొక ఏపైనమనిషి. దృఢమైన దేహం; ఎర్రని జుట్టు : చిన్న గడ్డం. అతడు బండి తోలేవాళ్ళు వేసుకొనే పొడవైన కోటు తొడుక్కున్నాడు. అతని నాసికమీద ముత్యమంత స్వేదబిందువు చేరివుంది. అతచేతిలో సాస యంచుకొని టీ త్రాగుతున్నాడు. అది చూస్తూంటే గ్రిషాకికూడా నోరూరింది.

బండివాని కెదురుగుండా ఒక పాతబడిన కుర్చీమీద ముదుసలి నర్సు 'అక్సిన్యా' ఆసీనయైయుంది. ఆమె కూడా తేనీరు త్రాగుతోంది. ఆమె వదనం గంభీరంగా వున్నప్పటికీ మధ్య మధ్య విజయ సూచకమైన దరహాసాలతో నిండిపోతోంది.

స్టవ్ దగ్గరనున్న వంటపిల్ల 'పాల్గెయా' తనముఖాన్ని కప్పిపుచ్చుకోడానికి ప్రయత్నిస్తోందని గ్రిషాకి తోచింది. వాడామె ముఖంలో మతాబావలె వికసించేవింత వెలుగును గమనించకపోలేదు. గులాబి యెరుపునుండి పాలిపోయిన తెలుపువరకూ ఆమె ముఖంలో రంగులు మారుతున్నయ్. గడియగడియకూ కత్తినో, ఫోర్కునో, కర్రముక్కనో, చింకిగుడ్డనో ఏదోవస్తువుని తీస్తూనేవుంది. ఆమె హస్తాలు వణకుతున్నాయి. ఆమె గొంతు కంపిస్తోంది. ఇంతకీ నిజానికామె ఏపనీ చెయ్యలేదు.

టేబిల్ దగ్గరున్నవారి వేపు ఆమె ఒక్కసారికూడా చూడలేదు. నర్సు అడిగే ప్రశ్నలకేవేవో అర్థంలేని అవ్యక్తపు సమాధానాలు చెప్తోంది.

"మొగమాట పడతావేమోయ్. ఎంతసేపూ టీయేనా? కొంచెం వోడ్కాకూడా పుచ్చుకో" అన్నది అక్సిన్యా పొడుగుకోటు ధరించిన బండివానితో. (వోడ్కా ఒక రకం మద్యం)

నర్సు అతనిముందొక వోడ్కా-సీసానూ గ్లాసునూపెట్టి, కనుకొనలతో అతనివేపు చూస్తోంది. గ్రిషాకి నర్సు ముఖ కవళికల్లో ఏదో గడుసుదనం కనిపిస్తోంది.

"అబ్బేబ్బే, వద్దులెండి.... నేనెప్పుడూ తాగను" అన్నాడు 'దానిలో' నామాంకితుడైన శకట చోదకుడు.

"ఓ! ఎంత మొగమాటం!— బండివాళ్ళు ఎక్కడేనా తాగకుండా వుంటారా? అందులోనూ బ్రహ్మచారులు! ఫరవాలేదు పుచ్చుకో!" అన్నది అక్సిన్యా.

వోడ్కా సీసావేపు క్రీగంట చూపులు చూచాడు శకట చోదకుడు. తలఎత్తకుండానే అక్సిన్యా ముఖాన్ని, ఆ ముఖంలోని గడుసుచూపుల్ని చూచాడు. తన మోహం కూడా "నీకేం తెలీదులే, ముసలమ్మా" అన్నట్లు చిలిపిగా పెట్టేడు.

"నేనేం తాగనండీ, క్షమించండి. అలాంటి దురభ్యాసాలు మా వృత్తిలో పనికిరావు. వర్తకులైతే హుషారుగా త్రాగి ఒకచోట కూర్చోవచ్చు. ప్రజల్లో తిరిగే మాకెలా పనికొస్తుంది? గుర్రాన్ని పైనవదలి పానశాలలోకివెళితే, యీలోపుగా యెవరేనా దాన్ని కాజేయవచ్చు. లేదా ఒక చుక్క ఎక్కువవేసుకొని బండిమీద కూర్చుంటే నిద్రరావడమో, తూలిక్రింద పడడమో జరుగుతుంది. అంతే"

"అయితే ...దానిలో!, నీకు రోజుకెంత కిడుతుంది?" విషయం మార్చింది, అక్సిన్యా.

"ఇంతని చెప్పలేం. ఒకరోజున జేబులునిండుతయ్. ఇంకొకరోజున కానీలేకుండా తిరిగిరావలసివుంటుంది. అయినా రోజులు బాగులేవు. బళ్ళు లావయిపోయాయి. గడ్డికి కరువు. అందరూ గడుసు మీరిపోయి ట్రాముల్లో చవగ్గా వెళ్ళిపోతారు....కాని దేవుడిదయవల్ల నాకు మాత్రం ఫరవాలేదు. కావలసినంత తిండికీ బట్టకీ సరిపోతున్నది."

కొంచెంసేపాగి దానిలో పాల్గెయావేపు ఓకసారిచూసి "కావలిస్తే మరొకర్నికూడా పోషించగల స్థితిలోవున్నాం" అని పూర్తిచేశాడు.

వంట పిల్ల పెండ్లి

ఇంతలో గ్రిషాతల్లి వచ్చి వాకిలి దాటి గదిలోకి తొంగిచూసి "ఏమోయ్ పాలాగెయా పనుచూసుకో! ఇక్కడ గంటసేపు నిలబడటం ?" అని కసురుతూ.

గ్రిషా తన గదిలోనికిపోయి 'స్వబోధిని' పుస్తకం తెరిచాడు. కాని పాఠాలేవీ తలకెక్కలేదు. తనింతసేపూ చూచిన దృశ్యమూ, విన్నమాటలూ ఎన్నో సమస్యలని రేకెత్తించాయి వాడిబుర్రలో.

"వంట మనిషికి పెళ్ళయిపోతుంది గాబోలు. అదేమిటో, ఈ పెద్దవాళ్ళంతా ఎందుకుచెప్మా పెళ్ళిళ్ళు చేసేసుకుంటారు ? నాన్న అమ్మని పెండ్లాడాడు. అత్తయ్యని మామయ్య పెండ్లాడాడు. కాని, నాన్ననీ మామయ్యనీ ఎవరేనా పెళ్ళాడినా అర్థంవుంది. వారికి బంగారపువాచీ గొలుసులు, మంచి మంచి సూట్లూ, జిగ జిగమెరిసే బూట్లూవున్నయ్. ఈ బండివాడికేమిటి వున్నాయి ? ఎర్ర ముక్కూ, పాతజోళ్ళూ వాడూను.... ఛ ఛ, నర్సు ఎందుకు పాల్గెయాని వాడికిచ్చి పెండ్లి చెయ్యాలని చూస్తోందో ?"

దానిలో వంటగదిలోంచి వెళ్ళిపోగానే, పాల్గెయా గదంతా శుభ్రంచేసింది వస్తువులన్నీ చక్కపెట్టింది. కాని, కలవర మింకాపోలేదు. ముఖం ఎర్రబారివుంది. నిజంగా 'భీతహరిణాక్షి'వలె వున్నదామె. చీపురుని నేలపై ఆనించకుండానే ఒకొక్కచోట ఐదేసిసార్లు తుడిచింది. అమ్మ కూర్చొనివున్న గదిలో చాలాసేపు మసలింది.

ఎంత సేపిలా వొంటరిగా ? తన భావాలింకొకరితో చెప్పుకోవాలి. తన హృదయాన్ని విప్పిచెప్పాలి.

అమ్మ సంభాషణ ప్రారంభించదని గ్రహించి ఆమె "అతను వెళ్ళిపోయారు" అన్నది.

"చాలా మంచివాడులా కనిపిస్తున్నాడు. శాంతం స్థైర్యం వున్నవాడు" అన్నది అమ్మ కుట్టుపనిమీదనుంచి కళ్ళు పైకెత్తకుండానే.

పాల్గెయా ముఖంలో ముదురు మందారరంగు ముంచు కొచ్చింది "నేనెంతమాత్రం ఆయన్ని చేసుకోను. .ఎంత మాత్రం. ."

"బాగానేవుంది వెర్రి. ఇదేమిటనుకున్నావు ? ఆలోచించనిదీ 'వీటి'లో ఏమి అనకూడదు. ఇంతకీ నీ కతడు నచ్చినట్టేనా ?"

పాల్గెయా సిగ్గుపడుతూ "లేదండీ, అమ్మగారూ, అది కాదండీ. .నేను నాకొద్దండీ. ." అన్నది అస్పష్టంగా.

ఇది విన్న గ్రిషా విసుక్కుంటూ "నేనెప్పటికీ పెళ్ళిచేసుకోనని వంటమనిషెందుకు ఖచ్చితంగా చెప్పదూ ?" అనుకున్నాడు.

"అతడంటే యిష్టమైనట్టేనా ?" అడిగింది అమ్మ.

"అయనముసిలి వారు కాదండీ ?"

ఈమాట చెవిని పడగానే ప్రక్కగదిలోనుండి రుసరుసలాడుకుంటూ వచ్చింది నర్సు. "ఆమాటమాత్రం అనబోకు. అతనేమంత ముసిలివాడు ? నలభైయేళ్ళ కంటే వుండవు. అందచందాలకేం లోపంలేదు" అన్నది పాల్గెయాను సమీపించి.

"నేను చేసుకోను. .నిజంగా" అని కాతరకంఠంతో అన్నది పాల్గెయా.

"ఏమి తెలివిమాలినతనము ? ఇంకెలాంటివాడిని పెళ్ళాడాలనివుంది ? ఇతణ్ణిచూసి ఇంకెవరేనా యీపాటికి చంకలెగరేశేవారు. ఈ అమ్మాయి ఇంతేనండమ్మ గారూ. .ఆ పోష్టుబంట్రోతువేపు, చిన్నబ్బాయికి చదువు చెప్పే మాష్టరువేపూ మురిపెపు చూపులుచూస్తుంది; సిగ్గులేనిపిల్ల. చక్కని మగవాణ్ణిచూసి పెళ్ళిచేసుకోమంటే వద్దంటోంది."

"దానిలో నింతకు పూర్వం చూచావా ?" అ నడిగిం దమ్మ, పాల్గెయాని.

"ఎలాగ చూస్తానండీ ? ఇవాళ ప్రొద్దుటే మొట్ట మొదటిసారి చూచాను. అక్సిన్యా ఎక్కడినుండో తీసుక వచ్చింది. .ఎక్కడినుండి వచ్చిపడ్డాడో నాపాలిటికి !"

భోజనసమయంలో బండివానిమాట ఎత్తి అందరూ పాల్గెయాని ఎకసక్కెమాడారు. ఆమె ముఖం భయం వేసేటంత యెర్రబడింది. కొంతసేపట్లో అనుకోకుండానే ఆమెకి నవ్వువచ్చింది. ఆనవ్వు నాపుకోలేకపోగా ఆమె నయనాల్లో బాష్పాలు చిందాయి.

"పెండ్లాడడం అంత అవమానకరంగా వుంటుంది గాబోలు. అవును, చాలా సిగ్గుచేటు" అనుకున్నాడు గ్రిషా.

భోజనపదార్థాలన్నిట్లో ఉప్పు ఎక్కువయింది. కూరలు సగం సగం పచనమయ్యాయి. ఇదికాక, పాల్గెయా

తలుపులను, గిన్నెలను చేతుల్లోంచి జార్చేస్తున్నది. ఆమె మనోభావాల నర్థం చేసుకొనుటచేత ఆమె నెవ్వరూ పల్లెత్తుమాట అనలేదు. ఒక్క-సారిమాత్రం నాన్న కోపంతో టేబిల్ మీద కొట్టి అమ్మవేపు చూసి

"అయినా నీకెందుకందరి పెళ్ళిళ్ళబాధాను ఎవరికి కావలసినవార్ని వారు చేసుకొంటారు. నీబాధవంత మెందుకు?" అ నడిగాడు.

భోజనానంతరం ఇరుగుపొరుగు వంటమనుషులు పాల్గెయావద్ద చేరి ఏవేవో గుసగుసలాడారు. ఆమె వివాహ ప్రయత్నం గురించి వారికెలా తెలిసిందో, దేవుడికే తెలియాలి. నడిరాత్రి గ్రిషాకి తెలివివస్తే, పిధి. గదిలో నర్సూ పాల్గెయూ ఏవో మాటలాడుకోనడం విన్నాడు. నర్సు ఒప్పించేటట్లు చల్లనిమాటలు చెబుతోంది. పాల్గెయా ఒకొక్క-ప్పుడు వెక్కి వెక్కి ఏడుస్తోంది. మరొకప్పుడు కిలకిల నవ్వుతోంది. గ్రిషా కాశ్చర్యం వేసింది. మళ్ళా నిద్రపట్టేక వాడు, పాల్గెయా నెవరో మాంత్రికుడు ఎత్తుకపోయినట్లు కలగన్నాడు.

ఆమర్నాడు ప్రశాంతంగానుంది బండివాని గురించి పూర్తిగా మరచినట్లు, పాల్గెయా తన పనులు సక్రమంగా నిర్వర్తిస్తోంది.

నర్సు మాత్రం ఒక క్రొత్తశాలువని ధరించి వీధిలోకి వెళ్ళి, ఒకటి రెండు గంట లయాక తిరిగివస్తోంది. ఆమె యేవో మంతనాలు సలపడానికి పోయివస్తోందని సుస్పష్టం.

ఎవరేనా దానిలో పేరెత్తేసరికి పాల్గెయా కపోలాలరుణిమ వహించేవి. "అతడేమైతే నాకేం కావాలి? నేనేమేనా అతడిగురించి ఆలోచిస్తున్నానేమిటి? ఛా" అనేది.

"పాల్గెయా, నువ్వు ఆతణ్ణి పెళ్ళాడవచ్చు— అదెలాగా నీ ధర్మం — కాని ఒకటి చెప్పాలనుకుంటున్నాను. నావంటింట్లో ఎవరూ ఘూర్ఛోడం నాకిష్టంలేదు. చూశావూ, మరి నిన్నుకూడా పెళ్ళయేవరకూ బయటికి పంపించదల్చుకోలేదు" అన్నది.

"ఛీ. అబ్బ! అదేమిటండీ! అతణ్ణిగురించి నాకెందుకూ? అతడెవరో ఎలాపోతే నాకేం?"

• • •

ఒకనాటి ఆదివారం ఉదయం గ్రిషా వంటింట్లోని దృశ్యంచూసి ఆశ్చర్యచకితుడైపోయాడు. ఇరుగుపొరుగు వంటమనుష్యులు, ఒక కూలివాడు, ఇద్దరుపోలీసులు అక్కడ ఉన్నారు. ఒక పురోహితుడు అతడు కార్యానికి యోగ్యమైన వస్త్రాలుధరించాడు. పాల్గెయా, దానిలో ఒకరి ప్రక్క నాలయ నిల్చున్నారు. పాల్గెయా జడలో ఒక పువ్వువుంది. ఇరువురూ నూతన వస్త్రాలంకృతులై వున్నారు. ఇద్దరి ముఖాల్లో చెప్పరానంత సిగ్గు; నుదిటిమీద చెమట; కళ్ళల్లో కాంతి.

"ఆహా. ఇంక సమయ మయిందను కుంటాను" అన్నాడు నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ పురోహితుడు.

పాల్గెయా ముఖంలో వర్ణాలుమారాయి. భారంగా దొదల వాల్చింది.

వివాహం ఆయింది, సభాసదుల నాశీర్వదించారు.

"అయ్యో, పాల్గెయా, పాపం! ఆమె కన్నీరు కారుస్తోంది. ఆమె నెక్కడికి తీసుకపోతున్నారు! అమ్మ, నాన్న వారిని సంరక్షించలేరు?" అని మథన పడుతున్నాడు గ్రిషా.


నర్సువద్ద వోడ్కా-వాసన కొడుతోందనీ, ఇంట్లో టీ కాచడానికెవరూ లేరనీ, ఆ సాయంత్రమంతా అమ్మ రుసురుసలాడుతోంది. గ్రిషా రాత్రి పడుకోడానికి వెళ్ళిపోయినా, ఇంకా పాల్గెయా తిరిగిరాలేదు.

"పాపం, వంటమ్మాయి ఎక్కడో చీకట్లో ఏడుస్తోంది. బండివాడు 'నోరుమూసుకో' అని గదమాయిస్తున్నాడు" అని తలపోశాడు గ్రిషా.

మర్నాడు ప్రొద్దుట వంటమ్మాయి తన యథాస్థానంలోకి వచ్చేసింది. బండివాడుకూడా ఆమెతోవచ్చాడు. ఆమెవేపొకసారి అధికారపూర్వకంగా వీక్షించి అమ్మతో "మీరే ఆమెని పోషిస్తూ, సంరక్షిస్తూవుంటారు కాదండీ తల్లీ తండ్రీకూడా మీరే. అక్సిన్యా, మీరుకూడా ఆమెని విడిచి ఉండకండి ... మరేమీ అపసవ్యం జరగకుండా చూస్తారని నాకు తెలుసు. .అమ్మా, మీరు దాని జీతంలోంచి నా కొకైదు 'రూబుల్స్'ప్పిస్తే కొత్తచొక్కా కొందామనుకుంటున్నాను" అన్నాడు.

గ్రిషాకి మళ్ళా సమస్యలెదురయ్యాయి: ఇంతకపూర్వం పాల్గెయా హాయిగా, స్వేచ్ఛగా, నిష్పూచీగ జీవించేది. ఇప్పుడితడెవడోవచ్చి, అకారణంగా ఆమెపైనీ, ఆమె ఆదాయంపైనీ అధికారంపొందాడు!—గ్రిషా విస్తుపోయాడు. చాలా విచారించాడు. మానవుడి అన్యాయానికి దాసోహమనిన పాల్గెయా నెలాగైనా ఓదార్చాలనుకున్నాడు. కూరల బుట్టలోంచి అన్నిటిలోకీ చాలా పెద్దదైనఆపిల్ పండొకటితీసి, వంటింట్లోకిదారితీసి, పాల్గెయా చేతిలోదాన్నుంచిపెట్టి, తిన్నగా పరుగెత్తిపోయాడు.

ప్రణాళిక ప్రగతి సంఖ్య 1



రాష్ట్ర పరిశ్రమ

నాలుగున్నర సంవత్సరములనుండి మొదటి పంచవర్ష ప్రణాళిక విజయవంతం చేయడానికి పరిశ్రమ చేయుచున్నాము. ఈ ప్రణాళికలో భారతదేశంలో ప్రతివ్యక్తికి ప్రజాస్వామ్య పద్ధతిలో వుత్కృష్ట జీవితాన్ని పొందించడమే మా గొప్ప ప్రయత్నము.

ప్రణాళిక ముఖ్యాశయములు:

అధికాహారోత్పత్తి • అధికవస్తూత్పత్తి • సత్సాంఘికసేవ
ఎక్కువఉద్యోగములు • అత్యధిక జీవనప్రమాణములు

ప్రణాళికలో సంసిద్ధికి ప్రత్యేక ఆశయములు గలవు. దేశము సర్వతోముఖముగా అభివృద్ధి **పొందుటకు 2,324** కోట్ల రూపాయలు వెచ్చించుటకు ఏర్పాటు చేయబడినది. మొదటి నాలుగు సంవత్సరములలోను మా ప్రగతి సాఫల్యముగా నున్నది. మెల్లిమెల్లిగా సంసిద్ధిని పొందుచున్నది. నేడు మా ఆర్థిక పరిస్థితి బలపడి సుస్థిరమై రెండవ పంచవర్ష ప్రణాళిక ఆశయముల సంసిద్ధిని సూచించుచున్నది.


ప్రజా సంక్షేమమునకు ప్రజా ప్రణాళిక

AC/55/113,TG

మనలో మనమాట

పొరుగింటి పుల్లకూర రుచి

శ్రీమతి కె లక్ష్మి రఘురామ్



పొరుగింటి పుల్లకూర రుచి. అది నిర్వివాదాంశము. కారణము? పాత ఒక రోత. కొత్త ఒక వింత కలగటమే. అది ప్రకృతి లక్షణము. కట్టుకున్న చీర పట్టుచీరైనా, నాలుగుయాపాయల సరిక్రొత్త చీర కట్టుకోవాలని ఇల్లాలెందుకు ఆసక్తి పడుతుంది? బ్రాసేటి కాపీలైనా గీతలైనా విద్యార్థులెందుకు క్రొత్త నోట్సు పుస్తకముల కొరకు ఎదురు చూస్తారు. అది అంతా కొత్తలో వున్న మజాయే.

ఈ 'మజా' యే కారణంగా పొరుగింటి పుల్లకూర రుచిగా వుంటుంది. ఆపుల్లకూర రుచిగా వుండటానికి కారణము పక్కింటి అమ్మాయి ముఖలక్షణాలు కాదు కారణము. అసలు ఆ కూర పొరుగింటిదవటములోనే రుచి కలగటము సహజము. ఆ పొరుగింటివారికి ఆ కూరే 'ఉప్పు గిప్పు' లేనిదిగా తయారైనా తమకు అది బాగానే వుంటుంది.

ఏదో అప్పుడప్పుడు పొరుగింటి పుల్లకూరమీదకు మనస్సుపోతే ఫరవాలేదు. కాని అదే అలవాటుగా చేసుకుంటే ప్రమాదము. కేవలము ఒక వ్యక్తి కాకుండా ఒక జాతంతా అలవర్చుకుంటే మరీ ప్రమాదము. కాని అదేమి విపరీతబుద్ధియోకాని మన జాతికి ఇది బాగా అలవాటైపోయింది.

మన ఆంధ్రులకున్న తెలివితేటలలోకి ఎక్కువ ప్రధానమైంది మనము ఇతరులలో నున్న గొప్ప శక్తిని చిటికలో కనుక్కొనగలగటమే! కవులేమి, కళాకారులేమి, రాజభక్తులేమి, దేశభక్తులేమి, రాజకీయవేత్తలేమి, విద్వాంసులేమి, విదుషీమణులేమి, నటులేమి, నాట్యరాణులేమి, సంఘసంస్కర్తలేమి, మతప్రచారకులేమి వీరిని ఇట్టే పసికట్టగలము. కేవలము గుర్తించగలగడమే కాకుండా వారిని ఆదరించి గౌరవించటము మన కలవాటు. ఈ హడావిడిలో మన వెనుకనున్న మన్న మనవాళ్ళమీద చిన్న చూపు ప్రసరింప చేయటము మనకు మామూలే

మహామహులు. ప్రజ్ఞావంతులైన భర్త భార్యలు అలుసు. గుమ్మడికాయంత కత్తిపీటకు మలక్కన్సూత్మబుద్ధి సుచరితా అయిన భార్య, భర్తకు 'దద్దమ్మ.' విద్వాంసులైన బిడ్డలు తలిదండ్రులకు శుంఠలు. ఇంటివారి సంగతి సరేసరి. వేరే చెప్ప నవసరములేదు

మొన్నటికి మొన్న 'ఝనక్ ఝనక్' మని మనలని తకతైలాడించారు ఆంధ్ర ప్రజానీకము అది చూడనిది జన్మ జన్మ కాదని ఒకరంటే, చూస్తే అదే చూడాలి మరొకటి చూచి ఏమి లాభమని మరియొకరంటే, రోజూ జీవితాంతము వరకూ ప్రతిదినము చూడవచ్చునని మరియొకరంటే 'ఝనక్ ఝనక్' మని ఇల్లంతా ప్రతిధ్వనింపచేస్తూ వుంటే మనకీ ముడుపు చెల్లించక తప్పిందికాదు

తలలో ఝనక్ ఝనక్- హృదయములో ఖాళీ... సావకాశంగా ఆలోచిస్తే తేలేదేమిటంటే- గొప్పతనముంది కాని ... కాని లోపాలు చాలా వున్నవి. రంగులు బాగున్నవి కొన్ని నాట్యములు అద్భుతముగా నున్నవి. A thing of beauty is a Joy for ever. కాని రంగులు, నాట్యము, కథ- అంతా మొత్తము రక్తి కట్టలేదు. పాత్రల పోషణగాని, సన్నివేశాలుగానీ హాస్యాస్పదంగా వున్నవి పర్యవసానము పొరుగింటి పుల్లకూర రుచి అనే అనవచ్చు. మన చిత్ర పరిశ్రమలో ఇదివరలో తయారుచేసిన కొన్ని చిత్రాలలో కొన్ని కొన్ని నాట్యపు సీక్వెన్సులు మామూలు తెలుపు నలుపు ఫిల్ములో తయారైనవేగాని ఆ ఫిల్మలే రంగు ఫిల్ములో తయారై వున్నట్లయితే 'మేనక విశ్వామిత్రులకు తీసిపోకుండా వుండే వుండేవే. అయితే బాక్సాఫీసు మాటేమిటి? 'ఝనక్

యనక' మని భజానా నిండుతూండటంటే, అది వేరే సంగతి. వేలావిశేషమునే అనాలి.'

ఇదొక సినిమా రంగమునకే కాదు. మొన్ననే నగర ములో జరిగిన ఒక విద్యార్థి సమితి లలితకళా సన్మాన ములో వ్యక్తమైంది. అమాంతంగా 'భాయీ భాయీ' అనుకొని ఒకరి కొకరికి ఇంత ఆదరము, గౌరవము (ఒక ప్రక్కనుంచి బ్రహ్మాండమైన గొడవా, శబ్దము చెవులు చిల్లులు పడేటట్టున్నా) బహిరంగముగా తెలుపు కుంటూవుంటే. 'ఇది ఎప్పటినుండి చెప్మా' యని చూచిన వారు లేకపోలేదు. తలలూపినవారూ లేకపోలేదు. కలయా. నిజమా యని విస్మయము చెందినవారూ లేకపో లేదు. ఇంచుమించు అదే సమయంలో మరియొక జాతి. భాషలకు చెందినవారు 'ఇకే ఉత్తరీయాల గౌరవ సన్మా నములు' జరుపుకొన్నారు. ఇవి సన్మానముల రోజులని అందరికీ తోచకపోలేదు. కాని అవి కేవలము రాజకీయ వేత్తలకు మాత్రమే కాదని ఘంటాపథంగా స్పష్టము చేయటము జరిగింది.

కవి, నటి, గాయకుడు, చిత్రకారులు సన్మానింప బడ్డారు. ఆ సందర్భములో పెక్కుమంది చేసిన ఉపన్యాస ములలో తేలిన విషయ మేమిటంటే- చచ్చిన వాడికి చారడేసి కళ్ళనకుండా బ్రతికుండగనే సన్మానింపబడిన వారూ, వారిని సన్మానించిన విద్యార్థులు ధన్యులై కూర్చున్నారు. అంతేగాక ఇప్పటివరకూ రాజకీయ వేత్తలే ఈ సన్మానాలని గుత్తకు తీసుకున్నారు గనుక అవి వమ్ము చేయటానికి విద్యార్థులు సన్మానాలు చేస్తున్నా రని, అనవసరంగా రాజకీయములలోకి సన్మానాపేక్ష లతో దుముకుదామనే ఆతుర్దా ఇవ్విధంగా అరికట్టుటకు విద్యార్థులు సంసిద్ధులైనారని తేల్చారు. కాబట్టి రాజకీయాల లోకి దిగకుండానే సన్మానములు పొందే అవకాశము ఏర్పడింది గనుక పూర్వపు అపోహలను రద్దుచేసుకొన వలసియున్నది. ఇల్లలుకగానే పండుగ కాదని ఇంకా సన్మానములందవలసిన క్యాటగిరీలు చాలా వున్నవనీ హెచ్చరిక కూడా చేయబడ్డది.

ఇప్పటికైనా సంతోషించవలసిందే. ఒకరిని పూలు మరియొకరు సేవగించుకొని, వెక్కిరించి, తన్నుకున్నట్లు, ద్వేషాలు పెంచి, రోషాలు పెరిగి పెనుగులాడుకోకుండా ఏదో మర్యాదగా తంపక తాంబూలాలతో సత్కరించు కోవటము బాగానే వున్నది. కాని రేపటినుంచి ఇదీ ఒక వేలంవెర్రిఅయి స్వంత వారిని- ఇంటికొక సన్మానసభగా ఏర్పాటైతే మళ్ళీ అనుకోవలసినదేమీ లేదు.

సావధానంగా, సావకాశంగా, ప్రశాంతంగా చూస్తే మరుగుననున్నవి 'ఆణి ముత్యాలు, సానలేకుండావున్న రత్నమాణిక్యాలు- కొల్లలు, కవితా సారస్వతములలో నేమి, చిత్రకళలలోనేమి, నాట్య అభినయాలలోనేమి, చిత్రపరిశ్రమలలోనేమి, విజ్ఞాన వేదాంతములలోనేమి, రాజకీయ అర్థశాస్త్రవేత్తలలోనేమి. స్త్రీలలో నేమి, పురుష లలోనేమి కావలసినన్ని రత్నాలు- ముత్యాలు- వాటి కవేసాటి.

సామీప్యమువల్ల, సన్నిహితమువల్ల నిర్దుష్టంగా మరి యొకరు కనబడకపోవచ్చును. అవకాశము లివ్వగలిగిన వారు, ఏర్పాట్లు చెయ్యగల అదృష్టము కలవారు, కోటి వారికి సమర్థులకు అవకాశములు కలిగించటము, ఇవ్వ టము విధ్యుక్త ధర్మము. ఆంధ్ర రాష్ట్ర సౌష్టవానికి పునాదులు.

ఎక్కడ ? ఏరి ? అంటే కనబడకపోవచ్చు. అసలు కొందరికి కనబడకూడానూ ; కళ్ళుండి చూడలేనివారి సంగతి సరే సరి, నివురు గప్పిన నిప్పులు కనబడక పోవచ్చును. ఏ పుట్టలో ఏ పాముందోనని చూచుకుంటూ వుండటము అలవాటు కావాలి. కాని ఉత్తర కుమారుని వలె ఆమడ దూరంలో నున్న పుట్టను జూచి పరిగెత్తితే..........!

మనలో మనమాట- కనబడకపోతే వినబడాలి ఇం కొకరు చెప్పుకోకపోతే మన డబ్బా మనమే వాయించు కోవాలి. తప్పదు. అప్పుడు శరవేగంతో పోయే వాహ నాలు తప్పుకోక తప్పదు.

★ శంకరం బావ! ★

"గిరిధర్"

"నువ్వు శంకరాన్ని చేసుకోవాలి....!" అన్నారు నాన్నగారు. నా గుండె ఆగి నంత పనయింది !.... శంకర....! నాకు కాబోయే భర్త...! !....శంకరం మని షేనా....?

శంకరం పరిత్రాగుబోతు.... ! రౌడీ.... ! ! .... కోపిష్ఠి.... ! ! ! ఎలావేగడం? అమ్మకుచెబుతాను.... లాభంలేదు. "చావేగా!"అంటుంది. చావే.... ! కాని యీబావ శంకరంబావ కాదు! —శంకరంబావ ఎంత మంచివాడు ! ....కాని ఆశంకరంబావే యిలా మారిపోయాడు !

ఈరౌడీబావను చేసుకునేకంటే చావడం మేలు....! మేనరికం. ..అనిచేస్తున్నారా?....ఇదిఅబద్ధం !. .శంకరం బావ డబ్బుని చూచి నన్నుఅంటకడు తున్నారు !

ఆనాడూ యింతేచేశారు ! ....బావనన్ను ప్రేమించాడు పెళ్లిచేసుకుంటా నన్నాడు !.... నేనూయిష్టపడ్డాను.

"వయస్సుపుండొద్దా....!....శంకరంబావను చేసుకునే వయస్సునీ కుందా? అన్నా రప్పుడు. -మరి ఆనాడు లేని వయస్సు యిప్పుడు యెలా వచ్చింది? ...బావ అలాగే వుండి నేను పెరిగిపోయానా?....లేక నే నలావుండి... బావ....చిన్నవా డయ్యాడా?

డబ్బుకోసం.... ! ....కట్నంకోసం.... ! !....సరళని తీసుకువచ్చి బావకు చేశారు ! సరళను చేసుకోవడం బావకు యిష్టంలేదు ! దానికీ బావను చేసుకోవడం యిష్టంలేదు!.... దానిడబ్బును చూసి చేసేశారు !

బావకుమొదట్నుంచీ సరళంటే అసహ్యం ! నల్లగా పిల్లికళ్లూఅదీనూ... !....నేను అందంగావుంటా ననికాదు; కాని సరళకంటే అందంగావుంటాను !

సరళచచ్చిపోయింది ! ...సరళని బావే యేవిషమోపెట్టి చంపాడు ! ...అది నాఅనుమానం...! ఇద్దరూ తీయగా మాటాడుకున్నరోజే లేదు !....ఈపెళ్లివల్లే యింట్లో సుఖంలేక బావ అలాతయా రయ్యాడు !

ఆనాడే చేస్తే యింత అయ్యేదా? ....బావ యిలా తయా రయే వాడా??.... ఒకనాడు...భయంవేస్తోంది!.... అంతలా కొట్టాడు 'సరళ'ని బావ!

రోకలిబండతో తల బద్దలుకొట్టే వాడే....! నేనువెళ్లి అడ్డు కున్నాను. చిన్న దెబ్బ నాకూతగిలింది!....నిషా వదిలిన తర్వాత నాదెబ్బచూసి ఏడ్చాడు....!....మానమని, చెడు సావాసాలు విడువ మని బోధించాను ! వినలేదు.— మాటాడడం మానేశాను !....కాని చూడకుండా వుండలేక పోయేదాన్ని !

సరళ చచ్చిపోయిన తర్వాత అదీలేకపోయింది !! ఏంచేస్తాను ! బావ స్థితిచూచి ఏడిచే దాన్ని....నాయేడుపు వినేవా రెవరు?

సరళ తదనంతరం....బావకొచ్చింది దానిఆస్థి....! ఆఆస్థికి నేనే హక్కురాల్ని కాబోతున్నాను !....కాదు ... నన్ను చేస్తున్నారు !

నాన్నగారుకూడా గట్టిగా చెప్పేశారు ! పెళ్లినిర్ణయాలు అన్నీజరిగి పోయాయి : పెళ్లిపనులు సాగుతున్నాయి ! ... సరళవస్తువులు....నాకు పంపారు ! ....అమ్మా .... అమ్మలక్కలూ మురిసిపోయారు !

వస్తువులు చూశారు, చీరలు చూశారు. డబ్బు చూశారు! అంతే....బావ నెవరూ చూడలా !....త్రాగుబోతు అన్న వారు ఒక రిద్దరే ...!

ఇదేమిటిచెపుమా ! నిజాన్ని నమ్మదు సంఘం....! అబద్ధాన్ని నమ్ముతుందిసంఘం !! సంఘంలో వుండేది యీమానవులేగా. .! వా ళ్లింతే...!

రాత్రి బావిదగ్గరకు వెళ్ళాను !....ఎవరో నన్ను పిలిచారు ! నా లాగనేవుంది....'ఎవరూ ? 'అన్నాను...!

"అకాల మృత్యువుని....!నన్ను మీఆడవాళ్లు బాగా ఎరుగుదురు !...మిమ్మల్ని కష్టసమయంలో ....అకాలం లోనే యమునిదగ్గరకు చేరుస్తాను !..నల్లమందు తినిపించి, ఉరితీసుకొనేలా, చెఱువులో. .బావిలోపడేలా, ఎలాగో మీరు చచ్చేలా చేస్తాను"అన్నది నూతిలో బొమ్మ.

"అంటే....ఆత్మహత్య. .?"

"ఉఁ. .మీరంటారు అలా ! అదెంత మంచిది ?..." ఇంతలో నాజడలో పువ్వు బావిలో పడింది !. .నీళ్ళు కదిలాయి ! అది నాలా. . లేదు ! భయంకరంగా తయారయి చేతులుజాచింది !. • కెవ్వునకేకేసి. .పరిగెత్తా

పెంట్లోకి!..కాని అంటేనే ఒళ్ళుగుబగుబలాడేది!

..పెళ్లిఅయిపోయింది!..త్రాగుబోతు శంకరం బావ మూడుముళ్లూ...రెండోమారు వేశాడు!...సరిగ్గ గతే...నాకూ నేమో!...ఏంచేస్తాం... పందిట్లో ..పాటలా "తలరాతయెవరుతప్పింపగలరూ..." ?

బావ నేనూ మాటాడుకున్నాం!..బావనెక్కడకూ పంపకూడదు!...ఆదేష్టాను...!

పాటలు పాడేదాన్ని..నృత్యం చేసేదాన్ని..కథలు చెప్పేదాన్ని..అయినా బావ "అలావెళ్తా"ననేవాడు. బయటకు వెడితే..తప్పకుండా తూలుతూవస్తాడు.

తాగుడు చేరలమేసరికి..నాగుండెల్లో రాయి పడేది! బావబట్టలువేసుకున్నాడు!..కాఫీ తెచ్చి యిచ్చి— "బావ!..నీకుపేకవద్దా!" అని అడిగాను.

"అబ్బే.. నేను .. చిన్నపిల్లాణ్ణి..గా!" అన్నాడు వెటకారంగా బావ.

"నాతో ఆడతావా!"


"ఓ!.."—కవ్వించి బావను ఆటలో పెట్టాను. ఆట రసవత్తరంగా వుంది!...

"టంగ్..టంగ్.."—ఎనిమిదిగంటలయింది!..నేను వేడి నిట్టూరుపు విడిచాను!..భోజనంచేసిన తర్వాత. మంచి నవల చదవడం ప్రారంభించాను. అదివింటూ బావ నిద్దరోయాడు!

ఒకరోజు సినిమా..మరోనాడు నాటకం..తర్వాత..షికారు.. పిక్నిక్..బావ తాగుడు మర్చిపోయాడు!

అదో..!బావ! వస్తున్నాడు..తాగుబోతుబావకాదు!.. నా..శంకరంబావ!!చూండి..బావ!!!—

ఇంకేం..రాయనూ?..కథ బావ రాస్తున్నాడు!..నా ఆలోచనలు గాలిలో కలిసిపోయాయి! కథ ఆగిపోయింది!



ఏదోటున కేగిన, ఆట
ఆచారములందు భేద మగపడినను, నీ
వేచోటఁ బుట్టినాఁడవొ
ఆ చోటుంగూర్చి మెచ్చ నగురా సుమతీ!

గోంగూర - ఆవకాయల
సంగతి. పరదేశములకుఁ జని మఱవకుమీ
రంగులుగని, పేరులు విని
పొంగకు మా శాకములకు, మోసము సుమతీ!

పదునారణాల ఆంధ్రుఁడు
పదుగురకున్ మేలు గూర్ప వాంఛించినచో
వదలవలెన్ భేదమ్ములు
పొదలున్ సంపద మహాభ్యుదయమున్నే సుమతీ!

పదవులకై యాశించుచు
మదిచెదరిన మాటలాడ మనకుందగునా?
ముదము విశాలాంధ్రమ్మనఁ
గుదురదె? యాంధ్రులకు మూఁడుకోట్లకు సుమతీ!

ఇంటింట కొక్క ప్రొయి, మా
యింటికి మఱియొక్క ప్రొయ్యి యెసఁగు నటంచున్
కంటసపడు నాంధ్రులకున్
తంటా లింతటఁ దొలంగఁ దలఁపవె! సుమతీ!


పతి, తనకు సతి వెంటిరి
ఆతివ లభింపంగఁ దహతహం బొందినచో
సతి, తనకు దామఁ బోలిని
పతి దక్కం గోరుకొంట పాప్యమె సుమతీ!

వ్రాఁతలు, చేఁతలు పురుషుల
ఖ్యాతిన్ సమముగ నొనర్పవచ్చును కాంతల్
మాతృత్వ మహిమ మహిళకె
ధాత విధింపఁగఁ దొలంగ ధర్మమె? సుమతీ!

ఇంతి యొకతె యతి దుర్మతి
కుంతి రవంతైన వంతఁ గూడక సుతు భా
స్వంతుని గంగ కొసంగదె?
అంతక యగు మాత యొక్కొక్కప్పుడు సుమతీ!

లోకము వాలకముం గనఁ
జీకాకు జనించు మాకు; సీతాదేవిన్
దాకి యొకఁడు లేకిగ నన
సాకేత పురీశ్వరుండు "సరి" యనె సుమతీ

లలన యనఁ జపల యనుచున్
దలఁచి సమీపించు నీచు తనియంగలఁడే?
ప్రళయ జ్వాలనమ్ముం గని
శలభమ్ము ఫలాశ నొంది చావదె? సుమతీ!



ప్రేమసమాజము 15 వార్షికోత్సవము

నిన్న మధ్యాహ్నం ప్రేమసమాజ శరణాలయ నూతన భవన ప్రారంభోత్సవమును, 15వ వార్షికోత్సవం ఆచార్య శ్రీ వినోబా భావేగారి అధ్యక్షతను వేలాది ప్రజల సమక్షంలో అతివైభవంగా జరుపబడినది. సమాజ బాల బాలికలు, సభ్యులు తెల్లవారున నగర సంకీర్తన ముగించుకుని సమాజానికి విచ్చేస్తున్న శ్రీ వినోబా భావేగారికి యెదురేగి స్వాగతము చెప్పారు. మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ వినోబాజీ సమాజాశ్రమంలోని వివిధశాఖలను తిలకించిన పిదప శ్రీ మండవిల్లి సత్యనారాయణ నాయుడుగారు వారి సతీమణి జయలక్ష్మమ్మగారి జ్ఞాపకార్థం యిచ్చిన రూ 10,000—లతో కట్టించిన అనాథశరణాలయానికిని, శ్రీ కొల్లూరు శేషగిరిరావు గారిచ్చిన రు 5,000— లతో కట్టించిన ఔషధాలయానికి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ శాఖకు కావలసిన పరికరాలు కేంద్రసంక్షేమ సంస్థ వారిచ్చిన రు 6,000లతో సమకూర్చబడినవి. వార్షికోత్సవ కార్యక్రమం జరిపించడానికి భావేజీ సభావేదిక పైకిరాగా సమాజఅధ్యక్షులు శ్రీ కే. యస్. దత్‌గారు సన్మానపత్రం సమర్పించారు. శ్రీ వినోబాజీ తమ అధ్యక్షోపన్యాసంలో మానవసేవయంతలి ఉత్కృష్టతను, పవిత్రను విపులీకరిస్తూ, ప్రేమసమాజ సేవలను ప్రశంసించారు. సమాజ కార్యదర్శులు వార్షిక నివేదికను వినిపించడమైన పిదప, సమాజసేవను, ఆశయాలను వివరిస్తూ శ్రీ బిరేంద్రనాథ్ భట్టసాలి, యింగ్లీషులో అద్భుతమైన వుపన్యాసమిచ్చారు. శ్రీ గొర్రెపాటి అప్పారావుగారు కూడ దరిద్రనారాయణ సేవను గురించి తెలుగులో మాట్లాడారు. అనంతరం, సుప్రసిద్ధ ఎక్స్‌పుంబెంట్ శ్రీ సి. పి. రావుగారు 50 ఎకరాలభూమి (తోటతో), శ్రీ గొర్రెపాటి అప్పారావుగారు 20 ఎకరాల పంట భూమిని సమాజానికి సమర్పించగా, డా॥ బెండపూడి ప్రేరాజుగారు రూ 558 లు దాసరిపైడయ్యగారు రు 116— లు ముక్క అప్పలస్వామి నాయుడుగారు రు 116— లు, వమ్మి రంగనాయకులుగారు రు 116—లు మొసలకంటి రామాబాయమ్మగారు రు100లు అడ్డగర్ల నారాయణమ్మగారు రు 100లు విరాళాలివ్వడానికి వాగ్దానముచేశారు. సమాజస్థాపకులు వందనసమర్పణతో సభముగిసిన తక్షణం శ్రీ కే. యస్. భూషణదాసుగారి దర్శకత్వం క్రింద, ప్రేమానాట్యమండలిచే "ఇదినాకథ" అనే తెలుగు నాటిక, నేత్రపర్వంగా ప్రదర్శించబడింది.



మద్రాసు రాజాజీ హాలులో మహిళాసభ 39 వ వార్షికోత్సవము. శ్రీమతి ముత్తులక్ష్మి రెడ్డి అధ్యక్షత క్రింద డిసెంబరు 16 ఉదయం జరిగింది. శ్రీమతి దుర్గాబాయ్‌దేశ్‌ముఖ్ ప్రారంభం చేశారు.

కథానిక :

రైలు పట్టాలు

"పూజిస్తూంటాను - అగ్నిసాక్షిగా పెళ్ళిచేసుకున్నాం- అహర్నిశలు మిమ్మల్నే తల్చుకొంటూవుంటా - మీకన్న నాకు వేరే దైవ మేముంది?- ఏనాటి నోముఫలమో. నా కీనాటికి మీపాదసేవచేసే భాగ్యం లభించింది - మీ సంతోషమేగా నా సంతోషం"....

కొంతసేపు నిశ్శబ్దత నిరీక్షించింది. దాన్ని చీల్చుతూ మళ్ళీ —

"నేనేం చేసినా మీ ఆనందానికేగా- మరిచిపోకండి. పూజిస్తూన్నానన్నానుగా-! అగ్నిసాక్షిగా పెళ్ళిచేసుకున్నాంగా- మీరే నాదిక్కు.... ..."

• • •

దక్షిణంవైపు కిటికీ యినుపచువ్వల్లోంచి హోరుమంటూ చలిగాలి దూసుకొస్తోంది. కిటికీ వున్న పరజా వూడిపోయింది. సన్న చినుకు రాల్తోంది. అణచి అణచి ఎవరో పడతోస్తున్నట్లు ఆకాశాన్నంతా ఆవరించుకొంటూ కారుమేఘాలు స్వేచ్ఛావీథుల్లో ఎక్కడికో ప్రయాణం సాగిస్తున్నాయి.

సుందరం చలిగాలికి తట్టుకోలేక కప్పుకున్న రెండు దుప్పట్లను కాళ్ళకట్టకు త్రోసి- టేబుల్ లాంపు వెలిగించి కిటికీ మూయడానికి లేచాడు. గోడ గడియారం రెండున్నర చూపుతోంది. రోజూ మాదిరిగా నిద్రపట్టినట్లయితే యీ సమయంలో మెలకువ తెచ్చిపెట్టుకుందామన్నారాదు. కాని సుందరానికి నిద్రాదేవతమీద మమకారం తగ్గిపోయింది. ఒళ్ళుతెలియకుండా నిద్రపోయిన రోజులు ఒక్క కాలేజీ జీవితంలోనే తటస్థపడ్డాయి.

కిటికీలు పూర్తిగా మూసినా- చలిగాలి యెలా తన శరీరాన్ని రెండుదుప్పట్లలోంచి వడబోత పట్టించుకొని వచ్చి ఆశ్లేషిస్తోందో తెలియడంలేదు. "నిద్రకోసం దీపం ఆర్పేస్తే యేమైనా వీలుపడుతుందేమో" అని భావించాడు. అదికూడా చాలాసేపటివరకూ జరగలేదు.

"నిద్రకు వెలియై
నే నొంటరినై
నాగదిలోపల చీకటిలో
చీకటిలోపల నాగదిలో
చీకటిలో
నాగదిలో......"

అన్న ఆ మాటలు జ్ఞాపకానికి వచ్చుకున్నవి. కాలేజీ రోజుల్లో విన్నపుకున్న గేయం. అనుభూతిలో ఆనందం యిప్పటికీ అన్వాగింతగల్గుతున్నాను.

నాగదిలో- చీకటిలో- తను ఒంటరిగా వుంటున్నాడు! ఏవేవో ఆలోచిస్తూ అటూ- యిటూ పొర్లుతూ నిద్రపట్టక సతమతమవుతున్నాడు. చీకటిగదిలో సుశీలమ్మ గొంతులోంచి స్పష్టాస్పష్టంగా కొన్ని కొన్ని మాటలు వినబడుతున్నాయి. సుందరం ఆలోచనలకి అంతరాయం ఒక్కసారిగా కలిగింది. ఆగొంతులోంచి ఏవో మాటలు వస్తూండటం ప్రతిరోజూ మొత్తానికి జరుగుతూనే వుంటుంది.

గొంతులో జీరలేదు. అస్పష్టత అంతకన్నా రాను రాను తగ్గిపోతోంది.

"ఏయ్"—

"నిన్నే ... ఏమిటది."

• • •

"పూజిస్తూంటాను- అగ్నిసాక్షిగా పెళ్ళిచేసుకున్నాం. అహర్నిశలు మిమ్మల్నే తల్చుకుంటూవుంటా- మీరేగా నాకుదిక్కు.... వినుకోక్కబోకండి."

• • •

గొంతులో తీవ్రత- ఆవేదన అంతకంతకు ఎక్కువౌతోంది.

సుందరం లేచికూర్చొన్నాడు యీసారి. గోల్డ్‌ఫ్లేకు

రచన : 'విజయరాఘవ'

సిగరెట్టు పొగ్గుమ్మ గట్టిగాలాగి గదినిండా ఆవరించుకున్న చలిగాలిలోకి వూదాడు.

మళ్ళా ఆ గొంతు అవే మాటలు విషాదంగా పునశ్చరణ చేసింది.

ఏంచేయాలో తోచటంలేదు. సిగరెట్టు చివరిదశలో పడింది.

"ఏయ్.... నిన్నే ! యేమి టిదంతా–" గొంతు సారించాడు సుందరం.

"ఇట్లా అయితే యెలా... కాసిని మంచినీళ్ళుతాగు"

మంచంమీద నుండి మళ్ళా లేవక తప్పిందిగాదు. గడియారం టిక్ టిక్ మంటూ వెక్కిరిస్తోంది తన అప్రయోజకత్వానికి. భుజం పట్టి వూపేవరకు నిద్ర మేల్కొన రాకపోయేటప్పటికి. తనకన్నా రెండాకు లెక్కువ చదివిన భార్య దొరికిందని అప్రయత్నంగా నవ్వొచ్చింది.

"ఏమిటీనిద్ర .... వొళ్ళుపయి తెలియకుండా!"

"కాస్త దీపం వేద్దురూ !"

సుందరం లైటువేసి మంచంమీద మధ్యలో కూర్చున్నాడు. సుశీలమ్మ వూడిపోయిన కొంగెచుట్టను గట్టిగా ముడివేసు కొంటోంది.

"వర్షం కురుస్తోం దేమిటండీ"

"కురుస్తోందో, లేదో బయటికి వెళ్ళిచూసిరా! తెలుస్తుంది."

"కిటికీలన్నీ బిగించా రేమిటండీ గాలిరాక సతమత మవుతుంటే"

"చలిగాలికి వొళ్ళు కొంకర్లుపోయి చస్తుంటే ఎందు కేశారండీ ! అంటావేమిటీ?"

"అబ్బ ! మాట మాటికి చావునెందుకు తలుస్తారు గాని హాయిగా పడుకోండి"

"ఎట్లా పడుకొంటాం హాయిగా-"

"ఏం.... దుప్పటి కప్పుకొని"

"చాల్లే ! తెలివి తేటలు, సంతోషించినట్లే వున్నాయి. యింత తెలివి వుండబట్టే యీ కాపురం యిట్లావుంది."

"ఊరికే.... నవ్వుతూ మాట్లాడినా అంతలోకే కోపం యెక్కణ్ణుంచి వూడిపడుతుందో ఆ ముక్కుమీదికి"

"ఎక్కడున్నా?"

"నీ దగ్గరకి – వెళిపోవాల్లోంది..."

"ఏం కేకలేశానండీ. నెమ్మది గానే మాట్లాడుతున్నాగా –"

"ఇప్పుడు నెమ్మదిగానే మాట్లాడుతున్నావులే మెలకువని.... యిందాకటినుంచి"

"ఇందా కెప్పుడు ?"

"మెలకువ రాకముందు !"

"కలవరించావేమో .... ఒకవేళ"

"ఎందుకు కలవరించవు ? కొత్త అలవాటైతేగా నేను క్రొత్తగా వింటానికి."

"అంటే ! మీరు వింటూ కళ్ళుతెరచుకొని పడుకొని వున్నారన్నమాట. బలేవారండీ ... కాస్త లేపకూడదు ... అరిగిపోతారా కరిగిపోతారా.... పోనీ ఏమన్నానో గుర్తుందా !"

"కాగితం కలం దగ్గర్లోలేవుగాని, లేకపోతే అమాట లన్నీ వ్రాసిపెట్టి దేవిగార్కి సమర్పించేవాణ్ణే....!"

అంత గౌరవం అక్కర్లేదులెండి. మీరే వుంచుకోండి ఏమన్నానో చెపుదురూ !"

"ఎందుకు? మళ్ళా మరచి పోయిన మాటలేవైనా వుంటే మధ్యమధ్య చేర్చికూర్చి యీసారి గట్టిగా కలవరిద్దా మనా !"

"మెలకువగావుండే అంటానంటారా ! తెలియకడుగుతా! వూరికే మనిషిని తూర్పార పడతారు."

గడియారం మూడుగంటలు కొట్టింది. సుశీలమ్మ కోరగా, పడుకోబోయేటప్పుడు కిటికీ తలుపులు తెరచి పడుకున్నాడు. సుశీలమ్మ పడుకోవడమే తడవు, యిట్టే కునుకు పట్టుతుంది.

"సుశీలంటే తనకెందుకింత అర్థంలేని కోపం విసుగున్నూ ! తనెన్నిసార్లు ఎంత చిరాకుపడ్డా యీ పది హేనేళ్ళ కాపురంలో, ఒక్కసారైనా సుశీల మూతిబిగించుకొని కూర్చుందా ! తన కిష్టంలేనిపని యేంచేస్తోంది. హిందూమత సాంప్రదాయాలను ఆచారాలను అర్థంచేసుకొని ప్రవర్తించే గృహిణి. తన దృష్టిలో ఒక్క సుశీలే. యీ వొక్కటీ యేనాడో నిర్ధారణ చేసివుంచాడు. తన కిష్టంలేకుండా యేనాడైనా దినచర్యల్లో పాల్గొందా ! పిండి

వంటకాలు కోరకుండా యెన్నిసార్లు తయారుచేయలేదూ! యిన్నిచేసి 'సుశీల' "సుశీలమ్మ" అయినా, తనలో మాత్రం యీ చిరాకు — విసుగు — ముక్కుమీద నివసించే కోపం తగ్గలేదు. ముక్కుమీద పుట్టుమచ్చ వుంటే కోపం అధికం అంటా రని పెద్దలసామెతల్ని సందర్భోచితంగా వుపయోగిస్తుంటే, ఛడామడా తనలోతాను తిట్టుకొని టర్కీటవల్ భుజానవేసుకొని వీధిరోడ్డుమీదికి చకచకమని, భూమి కంపించేలాగు యెన్నిసార్లు నడిచిపోలేదు...."

ఆలోచనలట్లు అంతరించే సమయంలో సుందరం నెమ్మదిగా కాళ్ళగట్ట దుప్పటి మెడదాకా లాక్కొని సుషుప్తావస్థలోకి అడుగెట్టాడు.

2

"ఓం .... కేశవాయస్వాహా .... మాధవాయస్వాహా; సుబ్రహ్మణ్యం తావళం తిప్పుకొంటూ జపంచేస్తున్నాడు.

"నాన్నా ! నాన్నా"

"కృష్ణాగోదావరీ మధ్యప్రాంతే.... శుక్లపక్షే ..."యీ లోకంతో సంబంధంలేకుండా ధ్యాననిమగ్నుడై వున్నాడు సుబ్రహ్మణ్యం.

"నాన్నా ! నాన్నా !!" అనిఅరిచి శంకరం విసుగుతో కాళ్ళు బాదుకొంటూ వసారాలోకి వచ్చేశాడు.

సుగుణమ్మ మధ్య వసారాలో రేడియో టేబిల్ దగ్గరగా కూర్చొని స్త్రీల మాస పత్రికలు వనితాలోకం ప్రమదావనం వరుసగా చదవడానికి ప్రయత్నించ బోతోంది.

ముద్దుల కొడుకు శంకరం కూనిరాగంతో ఏడుపు ప్రారంభించిన ధ్వని మెల్లగా వినిపించడం జరిగింది.

"ఎందుకురా ప్రొద్దస్తమానం యేడుస్తావ్" పేజీలు తిరుగవేస్తూ కసిరింది సుగుణమ్మ. శంకరం బుర్ర గోక్కుంటూ సమాధానం యివ్వలేదు.

"ఓరేయ్ శంకరం ! ఒకసారి యిలారా !" సుబ్రహ్మణ్యం వంటయింట్లోంచి కేకవేశాడు. "వెళ్ళరా ! నాన్న పిల్వడంలా" సుగుణమ్మ ముద్దుగా పలికింది.

"ఎందుకేంటి?...." శంకరం

"ఎందుకో అక్కడికిపోతే తెలుస్తుందిగా" సుగుణమ్మ

"ఓరేయ్ శంకరం ! ఒక్కసారి యిలా రారా సుబ్రహ్మణ్యం మళ్ళా కేకవేశాడు.

"సాలిగ్రాం పూజకు పూలుకావాలేమో ! పోయి తేరాదూ! "

"రోజా పూలయితే, తేవాలిగాని నైవేద్యం పెట్టిన పటిక బెల్లం కాస్త పెట్టమన్నా పెట్టరు — ఏమైనాసరే.... యివ్వాళ నేచస్తే తేను ...ఎందుకు తేవా లేమిటి?"

"పోనీలేరా పెట్టకపోతే నే పెడ్తాగా.... మానాయనగా! మా బాబుగా! వెళ్ళిరా పో"

"ఏమేవ్ పోనీ నువ్వేనా ఒకసారి యిలారావే. వాడు లేదేమిటి? దాందుంపతెగా పూజకు పూలు తెమ్మంటే తెచ్చి పెట్టలేని స్థితిలో వున్నాడన్నమాట"

సుగుణమ్మ రెక్కలోడు పైకెగర్తోసు కొంటూ చరచరాలోపలికి వచ్చేసింది.

సుబ్రహ్మణ్యం భాగవతంలో చదువవలసిన భాగం కోసం పేజీలు తిరుగ వేస్తున్నాడు.

"ముందుగా పూలు తెచ్చిపెట్టుకోవడం కూడా గుర్తు లేకపోతే ఎలాగండి! పాత విషయంలోకూడా యింతపరధ్యానంగా వుంటే యెలా చెప్పండి!"

"సరే యేంజేస్తాన్లే. పూలు తెమ్మన్నందుకేగా ! ... పోన్లే యెవ్వరూ తేవద్దు - కష్టపడొద్దు. నా యెడుపేదో నే నేడుస్తాన్లే. యింట్లో పిల్లవాడన్నమాటే గాని, సమయానికి కొరకాకుండా వున్నాడన్న మాటేగా ! అయినా, ఎవర్నని యేంలాభంలే !"

"ఏదన్నా చెప్పినప్పుడు ఆత్మనింద చేసుకొంటుంటే యెలా చెప్పండి."

"నిజంగా.... నేనంటే యీయింట్లో యేం లక్ష్యం వుంది. చదువుకోరా నాయనా ! అనవసరంగా మాల కాకిలాగా ఎండలో తిరగద్దురా! అంటే వింటాడూ? బజారుకెళ్ళి కూరగాయలు తెచ్చేపని నీకెందుకే! అంటే నువ్వు విన్నావూ ! ఎవ్వరూ నామాట వినకపోయిన తర్వాత, నావిషయంలో నోరుతెరచి సహాయ మడిగానంటే — రెండుచెంపలు వేసుకోవలసిందేగా !"

"చాల్లెద్దురూ ! కాస్త విషయాన్ని గంపంతచేస్తారు. మీరేం లేవనక్కర్లేదు. నేపోయి తెస్తాలెండి.... వుండండి..."

రైలు పట్టాలు

"సరిగ్గా చెప్పాలి, రంభాపుర యోగముని, నేడొచ్చు నందించ దీ...."

"ఇదిగో ! త్వరగా పూజకానివ్వండి. పదిగంటలు కావొస్తోంది. ఆకలికూడా వేస్తోంది" సుగుణమ్మ పమిట చెంగుతో చెమట తుడుచుకొంటూ నిలబడింది.

తులసీదళం కళ్ళకద్దుకొని తడిచెవి సందుల్లో యిరికించుకొంటూ - "అంతా అయిన తిర్వాత కంతకడియా అన్నట్లు"— యిప్పుడెందుకు ? ఆ తెచ్చినవేవో నువ్వే పట్టుకుపోయి ముద్దుగా చెండుగుచ్చుకొని పెట్టుకో !— నేనూ కళ్ళారాచూసి మురిసిపోయి చాలారోజులయింది."

"పూజ యెప్పుడైంది !— ఎలా అయిందీ !— పూలు లేకుండానే !"—

"ఎలా గేముంది. పటికబెల్లం మహాత్త్వంతో శంకరం తన్మయుడై. సూర్యావతమ్మ గోడమీది మందారాలు, గోడప్రక్క పారిజాతాలు — నిత్యమల్లియలు హఠాత్తుగా పట్టుకొచ్చి యిచ్చివెళ్ళాడు. యీకాలంలో ప్రతిపనికి అంతో — యింతో. ఓపికనైనా అంటారు సహించకపోతే యెలా సఫలమవుతుంది?"

"వాడు పూలుతేవడానికి వెళ్ళాడని తెలిసినప్పుడు మళ్ళా నన్నెందుకు వూరికే వేధించారు"—

"నాకు తెలుసునా ! వాడు తేవడానికి వెళ్ళాడని. అయినా తెచ్చినపూలవల్ల నష్టంయేంలేదుగా ! చక్కగా ఆజారుముడిలో కుక్కరాదూ !- ఎంతో బాగుంటుంది."

"యిక నా యేడుపేదో నేనేడుస్తాలెండి"- సుగుణమ్మ ముక్కుమీదికి కోపం చెంగునదూకింది. సిల్కుచీర చెమకుల్తో చక్కావచ్చింది వసారాలోకి శంకరం పటికబెల్లం చీకుతూ బొమ్మలపుస్తకాలు తిరుగవేస్తున్నాడు —. అరివేణంలో సంధ్యవార్చుకున్న నీళ్ళు తులసికోటలోపోసి — సూర్యనమస్కారంచేసి, మడిపట్టు బట్టతో - "లావొక్కింతయులేదు. ధైర్యము విలోలంబయ్యె" అన్న పోతన్నగారి పద్యం పఠిస్తూ మెల్లగా వసారాలోకి రాసాగాడు. 'సుగుణమ్మ' చాపమీదనుండి లేచి పత్రిక రేడియోమీదపెట్టి - "అయిందా ! వడ్డించమంటారా"— అంది. "తెలతెల వారకుండానే కాఫీ కషాయాన్ని కప్పున్నర త్రాగినా అప్పుడే ఆక లవుతోందా?" సుబ్రహ్మణ్యం భుజంమీద తడితుండు పిండుతూ చమత్కారంగా అన్నాడు. "కాఫీ తాగేవాళ్ళను చూస్తే, అంత కడుపుమంటదేనికి ! మిమ్మల్నిమాత్రం త్రాగవద్దని ఎవరన్నారు !" "నువ్వుత్రాగి నీమాత్రం పుద్ధరించ దల్చుకున్నావ్. నే త్రాగడం మొదలెట్టితే ఆ మాత్రంకూడా అఘోరించలేను"—

"సరే, యెప్పుడూవున్న జగడమేగా మనింట్లో యిది. ప్రతివిషయాన్ని అంతలోతుగా పరిశీలించి, తర్కించి, సంస్కరించాలని పూనుకొంటే ప్రతికడంకూడా చాలా వరకు కత్తిమీద నడిచినట్లే". "మనస్సుని తేలిగ్గా చిదుక్కు మనిపించుకోవడం మానాభిమానాలు కల్గిన వివేకికి లక్షణంగాదు. హాయిగా — గుట్టుగా సంసారాన్ని చక్కదిద్దుకోవాలని మాటవరుసకన్నా పట్టించుకోకుండా, తలవంచుకొని నాకు సంబంధంలేదన్నట్లు వుండటం యేమంత మంచిపని. ఒక్కసారి నీలో నువ్వే ఆలోచించుకో !"

సుగుణమ్మ అలమారాలోని పెరుగుగిన్నెను దింపుతూ "మీరెందుకింత యిదిగా బాధపడుతున్నారో నాకర్థం కావడంలేదు"—

సుబ్రహ్మణ్యం కంచంలో నేతిన్నాన్ని తాటాకుల విసనకర్రతో విసురుకొంటూ - "అర్థంచేసుకోలేనిస్థితి నీలో యింతవరకూ యింకా వున్నదంటే నాకేమో ఆశ్చర్యంగా వుంది. నీవుచేసే ఖర్చు ఎంతవరకు వుపయోగమో ఆలోచించావా ! కంటికి కనిపించిన వస్తువల్లా బేరమాడి కొనకుండా యేనాడు విడిచిపెట్టావ్."

"అవసరమైనవాటినే బేరమాడటానికి ప్రయత్నిస్తున్నా గాని, దూబరాగా నేనేం ఖర్చుచేశాను?"- సుగుణమ్మ శంకరంకి నెయ్యివేస్తూ మెల్లగా జారవిడిచింది.

మెత్తని కొనామణి అన్నంతో దోసావకాయమేళవింపజేసి,— ముద్దచేస్తూ—

"అవును. నీవు దూబరాగా చేసినఖర్చు యేముంది. అంతా మంచిపనే. ఏదిమంచో — ఏదిచెడో వూహించలేని సమర్థతాసమర్థతలు నాలోవుంటేగా. నిన్ను విమర్శించడానికి. అన్నీమంచివనే దృక్పథంలో నువ్వుండచ్చు. దానివల్ల వుపయోగంకూడా యేమిటో - యెంతవరకో అదికూడా ఆలోచించవలసిన విషయంకూడా !"

"అవును. కాదని ఎవ రన్నారు."

"ఎవ రంటారు - ఎవ్వరూ అనరు. నాబోటివాడు తప్ప. అదైనా నూటికో - కోటికో ఒకసారిమాత్రం."

"అదేమిటి! పుస్తిగపోసుకుంటాడు! లేగడిపెరుగు తోడుపెట్టివుంచితే. అలేవాగండి! మాటల్లోపడి పుస్తిగ మీద చెయ్యివేశారు"

పులుసులో వుడికిన బెండకాయముక్కల్లో గింజల్ని ముద్దుముద్దుగా యేరుకొంటూ సుబ్రహ్మణ్యం—

"యింకా నాకు 'లేగడిపెరుగు ఎందుకులే! శంకరం కాస్తా, నువ్వుకాస్తా వేసుకోండి-"

"అదేమిటండీ! అట్లా అంటారు. వాడికీ, నాకు యింకా వుందిలెండి. కొంచెం అన్నం పెట్టమంటారా."

"వద్దులే."

"మరి యిదంతా యేంజేసుకోను"

"ఏంజేసుకోనేమిటి? రాత్రికి వుంచుకోండి." పుస్తిగలోకి అన్నం మెత్తగా పిసుగుతూ - గరిటెతో పుస్తిగపోసుకొంటూంటే -సుగుణమ్మకి తలకొట్టేసినట్లైంది.

"మీమాటే మీకుగాని, ఒకరిమాట తోచదుగా. పోనెండి. యెంతో యిష్టంగదాఅని వుంచానుగాని లేకపోతే...."

"లేకపోతే....పారబోసేదానివా-"

"పారబోయడమనేది యెందుకు జరుగుతుందిగాని. మరొక రకంగా వుపగించేదాన్ని"

"ఆ వుపయోగమేమిటో రాత్రికి చేయతాదూ"

"అబ్బ! నాయేడుపేదో నే నేడుస్తాగా — మీ రూరుకోండి." యిదిగో పెద్దరసం మామిడిపండు—"

కడుపునిండిపోతున్న సుబ్రహ్మణ్యంకి పెద్దరసంచూడగానే "దీన్నెక్కడదాచుకోవాలి కడుపులో" అనిసందేహం ఉదయించింది.

"యీమాట ముందుచెప్పినట్లయితే. గోంగూరపచ్చడి ముద్ద రెండోసారి మట్టగించడం మానేశేవాణ్ణిగా! ఎంత మోసం చేశావ్!"

"ఇందులో మోసంయేముంది. మామిడిపళ్ళు తేవడం చూశారుగా. అంత మాత్రం గుర్తులేదూ."

"నువ్వు చేసిన పనులన్నిటిని గుర్తుంచుకో మంటావన్నమాట. అంతేనా?"

"మీతో యేది మాట్లాడినా తప్పేనండీ"—

"తప్పు నీదీంగాదు....

సుబ్రహ్మణ్యం చెయ్యలేక చెయ్యలేక మామిడికాయను పిల్చిపిప్పి చేశాడు.

శంకరం టెంక చీక్కుంటూ కంచంపక్కే జారగిలబడి కూర్చొన్నాడు.

అర్థంకాని ఆవేశంలో సుగుణమ్మ గోంగూరముద్దలో వుల్లిపాయను కసితీరా కరకరమంటూ కొరుకుతోంది,

• • •

సుబ్రహ్మణ్యం మొదటినుంచి చాలా జాగ్రత్తగా బ్రతకాలనే కాంక్ష గలవాడు. చదువుకొనే రోజుల్లోనే అతన్ని "ప్రతివిషయంలోను చాలా జాగ్రత్తగా వుండే మనిషి" అని స్నేహితులేగాని, బంధువులేగాని, వుండ బట్టలేక అనగల్గిన మాట వాస్తవమే. ప్రతివిషయాన్ని తరిచితరిచి చదిచూడాలనే కుతూహలం గలవాడు. ఆడంబరంగా వుండి నవీన నాగరికతాభి వృద్ధికి తోడ్పడే సామాజికుడిలాగా వుండాలనేది యేనాడూ అతనిలో గోచరించదు. అనవసరంగా ఖర్చుచేసి. అవసరసమయాల్లో తారుమారయినప్పుడు అవస్థలు పడటం అతను వొప్పుకోడు. ముందుగా జాగ్రత్త పడటం అనేది అతని అలవాట్లలో ఒకటి. ఇటువంటిమనస్తత్వంగల్గిన సుబ్రహ్మణ్యం హృదయంలో జాలి - కరుణా - ప్రేమ - వాత్సల్యం - సానుభూతి యిటువంటివి లేకపోలేదు. కాని వాటిని ముఖప్రీతికి సమయాసమయ విచక్షణాజ్ఞానం లేకుండా ప్రయోగించడానికి వుద్యమించడు. అన దల్చుకొన్నది కుండబ్రద్దలు కొట్టినట్లు అనగలిగే మనిషి. అభిమానం కోసం పడిచచ్చే రకం. కాని ఒక్కొక్కసారి ఆత్మ వంచనను నిద్రలేపి కూర్చోపెడుతూంటాడు. సుగుణమ్మ కాపురంకి వచ్చిన మొదట్లోనే తనలక్షణాల్లో కొన్నిటిని మచ్చుకు చూపాడు. వాటిల్లో నగ్నసత్యం యీనాటికి ఆమె గ్రహించుకోలేక పోయిందీ, అంటే ఆ తప్పుకి బాధ్యుడు సుబ్రహ్మణ్యమే. ఎందుకంటే ఆమె కర్థమయ్యే స్థితిలో అతను వాటిని ప్రయోగించలేక పోవడమే.

సుగుణమ్మ యేనాడూ సుబ్రమణ్యం గురించి అంతగా ఆలోచించడానికి ప్రయత్నించదు. మనస్సులో మాత్రం "ఏమిటో అదోరకం మనిషి మావారు" అని కళ్ళల్లో చిరునవ్వు జీరలు చూసుకొంటూ అద్దాన్ని ప్రక్క నుంచుతుంది. సుగుణమ్మ దృష్టిలో తను చేసేటటువంటి ఖర్చు

నిరుపయోగ మైనదనే భావన జనించదు "ప్రపంచంలో ప్రతివస్తువు మానవునితో సన్నిహిత సంబంధం యేర్ప రచు కోవాలనే సదుద్దేశంతో అవతరించి వుంటాయి." ప్రతివస్తువు అకారం తాల్చేముందు తనవల్ల ప్రపంచానికి లాభనష్టాలేమిటో అని భయపడుతూ దూరాలకున్న. ఉప యోగించుకొనే శక్తి సామర్థ్యాలు స్పష్టంగానే మానవునికి చేకూరబడి వున్నాయి. "నాకున్న యీ శక్తి నుపయోగించు వాటినే దైవతం చేసుకొని, అనుభూతిని పొందడానికి ప్రయత్నిస్తున్నా" అంటే చెప్పుకోతగ్గ విషయమే!

"నేను పొదుపుగా సంసారాన్ని చక్కదిద్దక తప్పు దారి తొక్కిందెక్కడ?" యీ ప్రశ్నకు జవాబు ఆమెలో లేకపోయింది. "పెట్టెడు చీరలుంటే, అంతడబ్బు తగ లేసి యిప్పుడా చీరకొనకపోతే యేంచెప్పు" అని పెద్దా పురం సిల్కుచీర కొన్నప్పుడు సుబ్రహ్మణ్యం ఎంతబాధ పడ్డాడో ఎంత విసుగు ఆతనిలో చెలరేగిందో సుగుణ మ్మకు తెలియందిగాదు "మనసులో కోర్కెల్ని సాయ శక్తులా ప్రయత్నించి నేరవేర్చు కోవాలనే దృఢ్పధం కల్గిన వ్యక్తి కాబట్టి" అని తనకు తాను సంభాళించు కొం టుంది. "వెధవ పుస్తకాలు చదవకపోతే. కాసేపు ఆ భాగవతం చదవరాదూ" అని సుబ్రహ్మణ్యం హెచ్చరించిన సమయాల్లో, ఆమె చెప్పేది "ఏ వారపత్రికో." ఎలా సంగా – వినోదంగా వుండటం అయినా. సుగుణ మ్మకి ఆయన చదువుతున్న పుస్తకం చదివి అర్థంచేసు కొనే జ్ఞానం కలగలేందే. అంతమాత్రంచేత తను చదివే పుస్తకాలు నీచమైనవా! అంటే కాదనిమాత్రం రూఢిగా తెలుసు. "ప్రతివారం పావలా పావలా తగలేసే బదులూ" అంటూ సణిగేలోగా నిజంగా చెప్పరానంత వుక్రోషం సుగుణమ్మలో ప్రచండరుంయూ ప్రభంజనంలాగ వీస్తుం దంటే అతిశయోక్తిగా పరిగణించవలసిన విషయంకాదు. అంతయిదిగా వున్నా "మావారు అదోరకం మనిషి" అన్నమాటవచ్చి చివరకు అడ్డుతగిలేటప్పటికి అంతలోకే వుపశమనం జరిగేది. యిటువంటి వాటికి వేళా – పాళా అనేది వుండదుగదా!

సుబ్రహ్మణ్యం సినిమాలంటే సహజంగా చాలా వరకు మెచ్చుకునే మనిషికాడు. అయితేం చూడదగ్గవి చూడక పోలేదు. అతను చూసినవాటిలో ఎన్నిసార్లయినా విసు క్కోకుండా మెచ్చుకోగల్గినవి "పోతన. యోగి వేమన. మల్లీశ్వరి" యీ మూడే మూడు ముచ్చటైన వంటాడు. కళాత్మకంగా వుండాలని పర్యవసానం. పోతన "సినిమా చూస్తూ "కాటుకకంటినీరు చనుకట్టుపయిన్ బడ యేల యేడ్చెదో" అన్న పద్యంవిని, అక్కడే కంటనీరు పెట్టు కొని, వెక్కి-వెక్కి-యేడ్చినప్పుడు సుగుణమ్మ "అదేమిటి మరీ పిల్లవాడిలాగ" అని నవ్వుతాయిప్పటి మాటకు ఉన్నా నాటికీ గమ్మత్తుగాను యోగ్యతా పత్రంలాగా తోచిస్తాయి. తనకూ సెంటిమెంటలని చూడమని ప్రోత్సాహమిస్తాయి. కాని సుగుణమ్మలు దాదాపు అన్నిటిని చూడాలనే వుండటం జరుగుతూంటుంది. ఒక్కొక్కమారు "అనవసరంగా యీ రోజు రెండురూపాయలు వందుగే" అని పశ్చాత్తాపపడిన సమయాలు కూడా లేకపోలేదు. ఒక్కొక్క స్త్రీ కూర గాయలు-గాజులు-బట్టలు-బేరమాడుతుంటే అక్కణ్ణుంచి లేచిపోవా లనిపిస్తుంది. బేరంతెగదు. ప్రతివస్తువుని బేరం చేస్తున్నాం అంటే న్యాయ విచక్షణ రూ పొందుతూండాలి. సుగుణమ్మ దృష్టిలో బేరం అన్నది యీ విధంగా వుం డాలని ప్రతి వ్యక్తి బ్రతకాలనే వుద్దేశంతో ఏవో వస్తు వుల్ని ఆధారం చేసుకొని వాటివల్లనే జీవనాన్ని గడుపు తూండటం సహజం. 'లాభం' కోసం ప్రతీదీ సృష్టించ బడివుందని గట్టినమ్మకం వుండబట్టి తను తెలివిలేని దాని లాగా అనుకొని సినిమాకి లాభాన్ని వ్యక్తపరచం దానికి మనస్ఫూర్తిగా స్త్రీ అతిక్తమైనప్పుడు సినిమాకి కానటం వల్ల మోజు తగినటుంది. అన్ని కొన్నిటిని తప్ప వుండా పిక్చరి మరీ కొనాలనే మాట అసలు లేకుండా పోలేదు. యిటువంటి వింత దృక్పధాలు సుగుణమ్మలో వుండబట్టి సుబ్రహ్మణ్యం తన సంసారంగురించి బయట అరుగుమీద చుట్ట కాల్చుకొంటూ తలబోసు కొంటూ వుంటాడు.

పదిగంటలయింది. చదువుతున్న ఆంధ్రపత్రిక టేబిల్ మీదకు విసిరాడు సుందరం. పూజచేసుకొంటున్న సుశీ లమ్మ తులసికోటలో దీపారాధన చేస్తోంది. దొడ్లోకితొంగి చూశాడు. అరికాలి మంట నడినెత్తికెక్కింది. చరచరా వాకిట్లోకివచ్చేశాడు. ఆఫీసుకి వేళయింది. అని గడియారం హెచ్చరిక చేస్తోంది. తువ్వాలు భుజాన వేసుకొని మళ్ళా దొడ్లోకి వచ్చాడు.

"ఏంయింకా? కాలా పూజా పునస్కారాలు" కను బొమలు దగ్గరకు చేర్చి, విసుగంతా వెళ్ళగ్రక్కాడు.

"అప్పుడేనా!" చిరునవ్వుతో సుశీలమ్మ మందారాలు కోయబోయింది.

“ఏమిటీ పూజలూ నా తొందరానూ, ఊరికిఊరికే సెలవా! యీ పనికాలంతలో పసుకున్నంటూ తలనిండా స్నానాలు ఏవేయ కావాలని యేడ్చారు”

“ఏడ్వడమేమిటి? కార్తీక సోమవారం పూట ఒకరు కావాలంటే చేస్తాంయేమిటి? అంతా మనమంచికే సముద్ర స్నానానికి బందరు వెళ్ళాలని అనుకొంటున్నా.” అంటూ ఏకరువు పెట్టడం మొదలెట్టింది.

“చాల్లే, నీ తలకాయ స్నానాలు. ఆనీళ్ళు యీ నీళ్ళు ఒకటికావూ? దూరపు కొండలు నునుపు అన్నట్లు అక్కడి కివెళ్ళి చేస్తేగాని ముక్తి దక్కదా? ”

“అదేమిటండీ అలా అంటారు. కార్తీక పౌర్ణమి. సముద్రస్నానం చెయ్యక పోతే యేం బాగుంటుంది”

“ఏం ఫర్వాలేదు. ఎవ్వరూ తలకొట్టి మొలెయ్యరు — యిప్పుడక్కడికి వెళ్ళకపోతే”

“ప్రతి సంవత్సరం చేస్తున్నాంగదా! యీసారి చెయ్యకపోతే యేంబాగుంటుంది. ఆ ఆచారం యెందుకు బల వంతాన తప్పించాలి.”

“నా దగ్గర ప్రస్తుతం డబ్బుకూడాలేదు”

“ఎంతకావాలేమిటి? మహాఅయితే ఒక అయిదు రూపాయిలేగా....ఆ మాత్రం లేకుండా వున్నాయా ;”

“నీ వద్దేమన్నా కూడబెట్టి వుంచావా!”

“ఆనాటికి యెలాగైనా దొరుకుతాయి”

“ఎట్లాగేమిటి”

“ఎలాగో మరి పుణ్యకార్యానికి పోతున్నాం అంటే భగవంతుడే చూపిస్తాడు.”

“ఆయన కనికారంకి అంతచేరువలో వుండటం జరిగి నప్పుడు గదా !”

“ఆయనకు మనమీద కనికారం లేదనుకోవడం చాలా తప్పు. భగవంతుని దృష్టిలో అందరంసమానమే”

“అయితే అయ్యాం గాని త్వరలో పూజముగిసే వీలేమైనా వుందా ....ఆకలవుతోంది....ఆఫీసుకు వేళయింది”

“మీరిట్లా తొందరపడి ముంగాళ్ళమీద నుంచుంటారని నాకెప్పుడో తెలుసు. అందుకే ముందుగానే వంటచేశాగా మీకు వీలుగా. పదండి ....వడ్డిస్తా....

సుందరం సుశీలమ్మ వియ్యానివిన్నప్పుడల్లా “మొదలొక్కొక్క గలమనిషి” అని అస్పష్టంగా కట్టడం ప్రతిరోజూ ప్రొత్తి కనిపిస్తూనే వుంటుంది. ఏపనిలోనైనా అలయార్పితే పిల్లి సంతవరకు తెమల్చుకొని రావాలనే వుద్దేశం సూటి కల్గివున్న మనిషి సుందరం, సుశీలమ్మకి అలా రావ మంటేసుతరామూ యిష్టముండదు. ఎన్నిసార్లయినా చన్నీ ళ్ళ స్నానం చెయ్యగలదు. “పొరుగింటి పసుపు కుంక కావాలనే వ్యక్తి” సుందరం యెంతతొందర పడుతూ టాదో సుశీలమ్మలో అంతఅలస్యం పుట్టుకొస్తూంటుంద అతను పడాలనిపడటమూగాదు. యీమె చేయాల చేయటమూగాదు. మరియెందుకీవిధంగా జరుగుతోందంటే “ఏమో!” అన్న సమాధానంతప్ప మరేం గోచరించద లేదు. “వూరికే ఆ సిగరెట్లకి డబ్బు తగలెయ్యక పోతే చక్కగా ఆ డబ్బుపెట్టి యే రామపట్టాభిషేకమో, ఫ సత్యనారాయణ పటమో తెస్తే యెంత బాగుంటుంది దేవుడి పటాలు యింట్లో వుంటే యెంతోమంచిది.” అ తాను గోల్డ్‌ఫ్లేకు సిగరెట్టు ముట్టించి నప్పుడల్లా సూ పోటు పొడుస్తుంటే, తనకి బాధకలగకుండా యెలావు టుంది. “సూదిపోట”ని సుందరం అనుకోవడ మాత్రమే. “సుశీలమ్మ” పల్కే ప్రతిమాటలోను తనక మేలేకల్గాలని వుంటుందిగాని, వేరేదీ వుండదని అతః కెంతో నమ్మకం. “ఎలాగో అయిదురూపాయలు సంప దించి కార్తీకపౌర్ణమి సముద్ర స్నానం చేయించార కాబట్టే మీకు భగవంతుడు పెద్ద వుద్యోగపదవికి పిల్చాడ (Promotion) యిందులో నానోముల ఫలంకూడావుం సుమా!” అని సుశీలమ్మ అన్న రోజున ఎంతగా తాను తబ్బిబ్బయి పోయాడో వూహించలేం. ప్రతి రోజూ యేవో పువ్వులు కొండె చుట్టలో పెట్టుకోవడ సుశీలమ్మకు అలవాటు. అధవా. యేనాడైనా సుందరం మరిచిపోతే. యెంత చక్కగా మళ్ళా బజారుకు పంపి పూలు తెప్పించుకొని పెట్టుకొనేదో సుందరంకి యీనాటి వరకు జ్ఞాపకం వుంది.

అనవసరంగా ఖర్చుచేసి అవీయివీ యింటికి తెచ్చిన రోజున “ఎందుకండీ! యివన్నీ యిట్లాఖర్చుచేస్తే రేపటి మా టేమిటో ఆలోచిస్తున్నారా” అని యెంత మృదువుగా చురకవేసేదో జ్ఞప్తిలో వున్న విషయమే. ఆ ఫరవా లేదులే! రేపు తిన్నా మనమేగా- పిల్లాజల్లానా! వాడు వీడు పాడుచేస్తారని భయపడ్డానికి” అని తనేదో గొణిగే వాడు.

రైలు పట్టాలు

సంతానం పెరిగినప్పుడల్లా నాలుగ్గాయిక్కనేవాడు. అనవసరంగా సుశీల హృదయాన్ని కలత పెట్టానే!" అని తంగాయ పలుతుంటే, సుందరమైన కోపంతరాము స్వామిపట్లవంక తీక్షదృష్టితో సుశీలమ్మ చూస్తూండేది "భగవంతుని అనుగ్రహం వుండాలిగాని, మన సంసారాన్ని నిలబెట్టేవాడే పుట్టలేదా!" అని నిట్టూర్పు విడిచినప్పుడు. గుండెల మీదనుంచి యేదో బరువు దించినట్లుగా వుండేది.

"పరుగెత్తికెళ్ళి పాలుతాగేకన్న, నెమ్మదిగావెళ్ళి నీళ్ళుతాగడం మంచిదని" ఉపదేశంచేసినప్పుడెల్లా సుశీలమ్మ తనకు అదృష్టవశాత్తు అనుకూలించిన భార్య. తనకింతహాయి చేకూర్చుతోందని సుందరం శూన్యాకాశంలోకి తొంగిచూస్తూ ఉండిపోయాడు ఆనాటిరాత్రి.

ప్రక్కభాగంలో వున్న నరసమ్మ "సుశీలమ్మగారు! యేమిటి నిన్నరాత్రి సుందరం అన్నగారు అంతకోపంతో కేకలేస్తున్నారు. దేనికి?" అని ప్రశ్నించినప్పుడు సుశీలమ్మ ఎంత అసూయంగా "ఆ... ఏముంది. మావారు ఆదోరకం మనిషిగా! అప్పుడప్పుడు మాట్లాడుతుంటాడు. నాదంతా చాదస్తమని, పాత ఆచారాలమనిషినని అనుటంలో ప్రత్యేకముంది" అని చక్కదిద్దుతూనేటప్పుడు ఆనేదో ముఖావంగా వుండాల్సొచ్చేది.


'సంఘం' దృష్టిలో సుశీలమ్మ చాదస్తురాలని, పూర్వాచార పరాయణురాలని, ఏమాత్రంకూడా ఆధునిక భావాలు గల్గినమనిషి కాదనివుంటే అభిప్రాయంవుండొచ్చు. అందువల్ల [illegible]కల్గే లాభనష్టాలు. సుగుణమ్మ నవీననాగరికతాభివృద్ధికి తోడ్పడే మనిషియని, సుబ్రహ్మణ్యం ఆమె స్వేచ్ఛాయుతచేష్టలకు అనుగుణ్యంగావుండక అనవసరంగా అడకత్తెరలాంటి అవరోధాలు కల్పిస్తున్నాడని అనుకోవడంవల్ల కల్గే లాభనష్టాలకీ ఎంతవరకు తేడా ఎలావుందో! వీరిద్దరిలాంటి వ్యక్తులవల్ల 'సంఘం'కి యేంనష్టం వచ్చిపడుతోందో, బాధ్యత యెంతవరకు వుందో! సామాజికవ్యవస్థలో వీరిద్దరి సంసారాలు యే రూపంలో వుండాలో! యిట్లా యీనాటి సాంఘిక సంసారాలపై ప్రతివిషయాన్ని తీసుకొని, తలెత్తిచూసే సందేహాల్ని నివృత్తిచేస్తూ, తీసుకొనిపోవడానికి సృష్టిలోనే ఒకసాధన యేర్పడివుంది. ఆసాధనను అలవర్చుకోవడం మానవుని కర్తవ్యం. ప్రతివ్యక్తికి 'సంఘం'లో స్థానంవుంది. సమానహక్కులే ప్రతిపాదించబడివున్నాయి. ఒకవ్యక్తిని మరొకవ్యక్తి చులకనగాచూడటం - విమర్శించటం - వెలెత్తిచూపటం యిలాంటివి చేయగూడదని చెప్పలేదు. అలాగే సుందరం సుశీలమ్మ సంసారాన్ని, సుబ్రహ్మణ్యం సుగుణమ్మ సంసారాన్ని సృష్టిలోకి తీసుకొని వానిస్వరూపంతేడని ఆలోచించటం కేవలం తెలివితక్కువతనం. పురుషుని దృష్టిలో 'స్త్రీ' అబల అని యీనాడు మహిళా సంఘాల్లో అనుకొనేమాట. అది సగ్గు సత్యానికి దూరమైంది. సృష్టిలో 'స్త్రీ' యొక్కపాత్రచాల ఉదాత్తమైంది. పురుషుడే బలవంతుడని. స్త్రీనీచయని తేల్చడానికి యెలాంటివిషయం ఆధారభూతంగాదు. ఆ భావం భగవద్దృష్టిలోనే తప్పు. స్త్రీపురుషుల్లో నీచ ఉచ్ఛ లుంటే 'స్త్రీ' పాదాలనుండి, పురుషుడు శిరస్సునుండి పుట్టవలసింది. కాని సృష్టికర్తకు యీ భేదాలు లేకపోబట్టి యిద్దర్ని ఒకే స్థానాన్నుంచి పుట్టించాడు.

సుందరం — సుశీలమ్మ కాపురంలో మూర్తీభవించిన భావాలు - సుబ్రహ్మణ్యం - సుగుణమ్మ సంసారంలో నిండిపోయిన వృద్ధేశాలు యేనాటికానాడు క్రొత్తగానే రూపొందుతుంటాయి. సుశీలమ్మమీద సుందరానికివున్న అభిప్రాయాలను, రూపకల్పన చెయ్యలేం. సుబ్రహ్మణ్యం మీద సుగుణమ్మ వుద్దేశాలు యీవిధంగా వున్నాయని యిదమిద్ధంగా చెప్పలేం. కాని వీరిద్దరి సంసారాల్లో ఆవకతవకగా కనిపించే సంఘటనల్ని యెవ్వరూ. యింతవరకు చూడలేదు. వినలేదు.

"మావారు ఆదోరకం మనిషిసుమా!" అన్నమాటను బట్టి సుశీలమ్మ దృష్టిలో సుందరం, సుగుణమ్మదృష్టిలో సుబ్రహ్మణ్యంమాత్రం ఒకేరకంగావున్నారని తెలుస్తుంది.

రైలుకి బాధ్యతా యుతమైనవి పట్టాలు. ఎదురెదురు పట్టాలు ఎన్నటికీ - ఎప్పుడూ కలుసుకోవు. కాని ప్రతిదీ ఒకదానినొకటి నిత్యమూ చూసుకొంటూనే వుంటాయి. 'నాప్రక్కనే వున్నదంటే - నాప్రక్కనే వున్నదని' తృప్తిపడుతూంటాయి. ఆరెండు కలపడమనేది జరగడం సంభవిస్తే ఆధారభూతమైన రూపం అదృశ్యమవుతుంది. యీ సిద్ధాంతంమీదనే, యీమాట ఆధారపడివుంది. యీ మాటకు రెండుసంసారాలు బాధ్యతాయుతమైనవి. రూపం దృష్టిలో పక్షపాతం యేర్పడడం జరగదు. అయినప్పుడు యేదో ఒకదానిని ఆధారంచేసుకోవాలి. క్రియమాత్రం జరగదు. రైలు పట్టాల్లాగా ఎదురెదురుగావుండి నిత్యమూ చూసుకొంటూ. 'సంఘం'అనే రైలును తమపై నడిపించుకొంటూ వుండటమే యీసంసారాలవల్ల తేలేపర్యవసానం.

సంక్షేమం



నేషనల్ ప్రజా, చైనా కాంగ్రెసు స్థాయీసంఘ ఉపాధ్యక్షురాలు మదాం సన్‌యెట్‌సెన్ ప్రస్తుతము భారత దేశములో పర్యటిస్తున్నారు. భారతదేశములో కాలిడగానే ఆమె తన ఎన్నాళ్ళనాటి కోరిక ఈ నాటికి ఫలించిందని అమితానందముతో చెప్పారు.

జిల్లా	కేంద్రముల సంఖ్య.	ప్రదేశములు	'55 జూన్ 30 తేది వరకు పోసిన పురుళ్ళు	వైద్యం పొందిన గర్భిణీ స్త్రీలు.	సెప్టెంబరు '55 వరకు పోసిన పురుళ్ళు.	వైద్యం పొందిన గర్భిణీ స్త్రీలు
శ్రీకాకుళం	7	పాత్రునివలస, అంపోలు, చీడిపూడి, కూర్లకోట, ఏరికి, బొబ్బిలి, శ్రీకాకుళం.	30	101	78	265
విశాఖపట్నం	4	బాలాచెరువు, నెల్లిముక్కు, నడుపూరు, గాజువాక.	114	1108	140	2329
తూ॥ గోదావరి	7	రాజానగరం, బూరుగపూడి, వెదుళ్ళపల్లి, ధవళేశ్వరం, పాతతుంగపాడు, రంగంపేట, గాదరాడ.			215	
ప॥ గోదావరి	7	కాళ్ళకూరు, రాయలం, మల్లవరం, తుందుర్రు, లక్ష్మణేశ్వరం, దిరుసుమర్రు, లోసరిగుంట్లపాడు.	122	67	243	369
కృష్ణా	8	నున్న, పోరంకి, పెనమలూరు, ఉప్పులూరు, తవిసిపూడి, నిమ్మకూరు, లంకపల్లి, తాడేపల్లి.	273	296	445	716
గుంటూరు	7	మోర్జంపాడు, తొండపి, గన్నవరం, మురికిపూడి, జగ్గాపురం, నాదెండ్ల, వలపర్ల.	62 గురు కేంద్రాలలోను, 496 ప్రకాశకా ప్రదేశంలోను.	8748	1084	15[illegible]
నెల్లూరు	7	సంగం, కొరిమర్ల, మర్రిపాడు, సిద్దారెడ్డిపాలెం, డిండికం, చెన్నూరు, పడమటిపాలెం.	356	1068	509	3064
చిత్తూరు	7	యడమరి, నాంపల్లి, కోవసూరు, కావేరిరాజపురం, గుడిపాల, పొద్దతూరుపేట, వెన్నంపల్లి.	8 గురు కేంద్రాలలోను 405 ప్రకాశకా ప్రదేశంలోను.	1093	620	203[illegible]
కడప	6	వల్లూరు, కొప్పర్తి, నందిమండలం, గాడికోట, లక్కిరెడ్డిపల్లి, మాచానూరు.	167	2993	297	445[illegible]
కర్నూలు	7	బ్రాహ్మణకొట్కూరు, పర్ల, గోరంట్ల, రావిపాడు, హోసూరు, కొడుమూరు, ఎమ్మిగనూరు.	167	2193	851	48[illegible]
అనంతపురం	7	కూడేరు, మారూరు, గుగుడు, కుంటిమాడు, కృష్ణపాడు, పెద్దవడుగు, ఎర్రతిమ్మరాజుచెరువు.	33 + 202	809	393	2434
ఆంధ్ర మహిళా సభ ప్రాజెక్టు : సూళూరుపేట తా॥ నెల్లూరు జిల్లా.	6	మాంబట్టు, వాటంబేడు, తడ, ఇరకం, చేనిగుంట, వేనాడు.	81	50	171	378
మొత్తం	80		2,516	18,526	5,046	36,7[illegible]

మూడు మాసాలలోనూ పురుళ్ళు, వైద్యం విషయాలలోని అభివృద్ధి కేంద్రములవలన కలిగిన ఆరోగ్యాన్ని రుజువుచేస్తుంది.

ఆంధ్ర రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘము

పురోభివృద్ధి

జూలై 1954 — సెప్టెంబరు 1955

నివేదిక

1955-56

అధ్యక్షురాలు :

శ్రీమతి సి. సి. కృష్ణా రావు.

సభ్యులు :

శ్రీమతి డి. బుచ్చి కృష్ణమ్మ
,, కె. రామ సుబ్బమ్మ
,, వై. దమయంతి
,, సి. అమ్మన్న రాజా
,, అయేషా అబ్దుల్ కాదిర్

శ్రీ ఎస్. రాఘవరావు
కుమారి జె. జమునా బాయి (కోశాధికారి)
స్త్రీ సంక్షేమోద్యోగి (ఆంధ్ర)
డైరెక్టరు ఆఫ్ సోషల్ వెల్ ఫేర్ (ఆంధ్ర)
డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ (ఆంధ్ర)

ఐచ్ఛిక సేవాసంఘములకు గ్రాంటులు

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ వికేంద్రీకరణ సూత్రా న్ననుసరించి సత్వర ఫలితాపేక్షతో దేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ సాంఘిక సంక్షేమ సలహా సంఘాలను స్థాపించింది. ఆవిధంగా ఆంధ్రరాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘం 1954 సం॥ జూన్ మూడవ వారంలో రూపొంది 1954 వ సం॥ జూలై 1 వ తేదీ నుండి కార్యాచరణ సాగిస్తూ ఉంది.

రాష్ట్ర సంఘము - విధులు :

రాష్ట్ర సంఘము, కేంద్ర సంస్థకు సలహాలిచ్చే ప్రతినిధిగా పనిచేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికీ, కేంద్ర సంస్థకూ, స్వచ్ఛందసేవా సంస్థలకూ మధ్య సమన్వయ సంస్థగా ప్రవర్తిస్తుంది.

రాష్ట్ర సంఘముయొక్క ముఖ్యమైన విధులు ఈ దిగువ పొందుపరచ బడినవి.

1. కేంద్ర సమితికీ, సేవాకార్య రంగాలకూ నడుమ వార్తలందించి, సంప్రదింపులు జరపడమూ.

2. స్వచ్ఛంద సేవా సంస్థలచే విరాళాలకై దరఖాస్తులు పెట్టించడమూ, వాటిని అందుకోవడమూ, పరీక్షించడమూ, కేంద్ర సంస్థకు వాటిని గూర్చి సిఫార్సు చేయడమూ.

3. సహాయం పొందిన సంస్థలు తమ కార్యక్రమాలను ఎలా నిర్వహిస్తున్నవో పర్యవేక్షిస్తూ, కేంద్రానికి తెలపడమూ.

4. తమ తమ రాష్ట్ర పరిస్థితులలో కావలసినవస్తే కొత్త సంక్షేమ కార్యక్రమాలను నెలకొల్పే విషయంలో కేంద్రసంస్థకు సలహా లివ్వడమూ, సహాయం చేయడమూ.

5. రాష్ట్ర ప్రభుత్వపు వివిధ శాఖలు తలపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో సమన్వయము కుదర్చడమూ.

6. ఈ పైవిషయాలు ఫలించడం కోసం ఏవిధమైన కార్యక్రమాలైనా కొనసాగించాలంటే అటువంటివి ప్రారంభించడమూను.

ఆంధ్ర రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘము స్థాపించక పూర్వం కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘమే స్వచ్ఛంద సాంఘిక సంక్షేమ సంస్థల దరఖాస్తులను పరిశీలించి గ్రాంటులను మంజూరు చేసేది. ఆంధ్రరాష్ట్ర సలహా సంఘము స్థాపించిన తరవాత ఆంధ్ర ప్రాంతంనుంచి సేవా సంస్థల దరఖాస్తులను పరిశీలించి యోగ్యత గలిగిన వానికి గ్రాంటులను కేంద్ర సంస్థకు శిఫారసు చేసే బాధ్యత రాష్ట్ర సంఘమే వహిస్తూ ఉన్నది. 1955 సెప్టెంబరు వరకు మొత్తం 171 సంస్థలు, మొత్తం రు 5,86,441ల గ్రాంటులు పొందాయి. ఇందులో 155 సంస్థలకు రాష్ట్ర సలహా సంఘం శిఫారసు చేసింది. 1955 సెప్టెంబరులో సలహా సంఘం 42 దరఖాస్తులను పరిశీలించి, 12 సంస్థలకు శిఫారసు చేసింది. హరిజనులయొక్క షెడ్యూల్డు తరగతులయొక్క సంస్థలు అయిదింటికి హోంమంత్రిత్వ శాఖకు, కావలసిన సొమ్ముల గ్రాంటు నిమిత్తం, శిఫారసు చేసింది. కొన్ని సాంకేతికమైన కారణాలవల్ల 7 దరఖాస్తుల విషయమై ఇంకా ఆలోచన జరుగుతూంది. తక్కినవి తిరస్కరించబడ్డాయి.

రాష్ట్ర సలహాసంఘ సభ్యులూ, అధ్యక్షురాలూ రాష్ట్రం పర్యటించి, దరఖాస్తులు పెట్టుకొన్న దాదాపు అన్ని సేవా సంస్థలనూ దర్శించారు. ఆయా సంస్థలపైన వారు ఇచ్చిన రిపోర్టులనుబట్టి గ్రాంట్లు శిఫారసు చేయబడ్డాయి.

రాష్ట్రంలో ఇంతవరకు స్త్రీ సంక్షేమానికీ, సాధారణ సంక్షేమానికి మాత్రమే కృషి జరుగుతూ ఉంది. రాష్ట్ర స్త్రీ సంక్షేమ సంస్థలు వసతి గృహాలుగా ఉంటే, వీని స్త్రీలకు బోధన సదుపాయం కల్పించి ఏదో చేతిపనికి శిక్షణ ఇస్తూ ఉన్నాయి. కాని చాలా సంస్థలలో చేతిపనులు నేర్చుకోవడానికి ఏకోణకాకోణ పట్టి వెళ్ళిపోతూంటారు. శిశు సంక్షేమ సంస్థలలో అనాథులకు, ఎక్కువగా హరిజన శిశువులకు, ఇతర తక్కువ కులాలకు చెందిన బిడ్డలకూ వసతి, బట్టలూ, భోజనము ఇచ్చే అనాథ శరణాలయాలున్నాయి.

స్త్రీ సంక్షేమ సంస్థలలోనూ, శిశు సంక్షేమ సంస్థలలోనూ సాధారణంగా నూలు వడకుట, నేత, కుట్టుపని, ఎంబ్రాయిడరీ అక్కడక్కడ వస్త్రం మొదలైన చేతిపనులు నేర్పుతున్నారు. తాళ్ళు అల్లడం, తేనె సంగ్రహించడం, పూల మొక్కలను పెంచడం, టైపురైటింగు, షార్టుహాండు మొదలైనవి ఆయా సంస్థలలోని బాలబాలికలకు మామూలుగా విద్యతోపాటు నేర్పుతున్నట్లు ప్రవేశ పెట్టవలసిందని రాష్ట్ర సలహా సంఘం సూచించింది. ఒక చోటునుంచి ఇంకొక చోటికి వెళ్ళడానికి సుస్థిరాలు లేని పరిస్థితులలో అనుసరించవలసివచ్చేను తమతమ సంస్థలలోని బాలికలకు స్కిల్లు ప్రోగ్రాం నేర్పవలసిందని కొన్ని మహిళా సంస్థల కార్యకర్తలకు విజ్ఞప్తి చేశాము. వాళ్ళు మంత్రసానులుగానో, గ్రామ సేవికలుగానో, నర్సులుగానో పనిచేయునప్పుడు ఇది చాల ఉపయోగకరమైనదని వారే గ్రహిస్తారు.

వికలాంగులకు పాఠశాలలు :

ఈ రాష్ట్రంలో ప్రభుత్వ నిర్వహణలో కడపలో అంధులకొక స్కూలున్నూ, కాకినాడలో మూగి –చెవిటి వారికొక చిన్న స్కూలున్నూ, గుంటూరులో క్రైస్తవ మిషనరీలచే నడపబడే ఒకటి రెండు స్కూళ్ళూ తప్పిస్తే వికలాంగులైన శిశువులకు పాఠశాలలు లేనే లేవు. ఈ స్కూళ్ళల్లోనైనా శిక్షణకు తగిన సదుపాయాలు కల్పింపబడలేదు. నిజం చెప్పాలంటే ఈ రంగంలో ఏమీ కృషి జరగడంలేదనే చెప్పాలి. మందమతుల నిమిత్తం ఏదీ స్కూలేలేదు. వికలాంగులకీ, చెవిటివారికీ, మూగివారికీ, గుడ్డివారికీ మితముగానైనాసరే, వసతి గృహాలు స్థాపించవలసిన దని రాష్ట్ర సలహా సంఘం సుస్థిరమైన సంస్థలకీ, కొత్తగా స్థాపించిన సంస్థలకీ సలహా ఇచ్చింది. ఇప్పుడు గుంటూరు జిల్లాలో భారత సేవక సమాజం



గుంటూరుజిల్లా, నరసరావుపేట తాలూకా మురికిపూడి గ్రామంలో జిల్లా ప్రణాళికా నిర్వాహకులు పిల్లలకు స్నానం చేయిస్తున్నారు.

యొక్క మహిళాశాఖల ద్వారా ఈ రంగంలో స్వల్ప మాత్రమైన కృషి ప్రారంభించబడ్డది. చక్కని ప్రారంభం. ఫలితాలు కనిపెట్టాలి. మంద బుద్ధుల విషయమై మాత్రం ఇంక సంస్థలను నెలకొల్పాలి.

బాలనేరస్థులు :

బాలనేరస్థుల విషయమైన సేవా కార్యక్రమం ఏదీ జరగడంలేదనే చెప్పాలి. జైలు నుండి విడుదల అయిన వారిని స్వీకరించే రక్షణ గృహాలుకాని, ప్రొబేషన్‌మీద ఉన్నవారికి వసతిగృహాలుకాని, సర్టిఫైడ్ స్కూళ్ళుకాని ఏమీలేవు. కొన్ని మాసాలక్రితం రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో ఒక రక్షణ గృహనిర్వహణను ప్రారంభించింది. పోయిన అక్టోబరులో నెల్లూరులో మునిసిపాలిటీ ఒక రక్షణగృహాన్ని ప్రారంభించింది. కొద్దిపాటి మహిళా గౌరవ మేజిస్ట్రేట్లతో నెల్లూరులో బాలనేరస్థుల కొక కోర్టు స్థాపించబడింది. విడుదల అయిన ఖైదీల సహాయక సంఘాలు కొద్దిగా ఉన్నాయి. అవి సరిగా పని చెయ్యడంలేదు. నేరస్థులను ఉంచడానికి జాగ్రత్త అయిన బిల్డింగులు ఉండాలి కాబట్టి బిల్డింగుల నిమిత్తం విరాళాలు లభిస్తే ఈ రంగంలో కృషి సాగించడానికి ఉత్సాహంగానే ఉన్నారు. బాల నేరస్థుల భద్రతను గూర్చిన ప్రత్యేక కమిటీనుండి నివేదిక వచ్చేవరకు రాష్ట్ర సలహా సంఘము నిర్దిష్టమైన సిఫారసులేవీ చేయడానికి వీలు కలగలేదు. రాష్ట్రంలో అత్యవసరమైన ఈ సేవా కార్యక్రమానికి మిక్కిలి ప్రోత్సాహం ఇవ్వవలెనని రాష్ట్ర సలహ సంఘము అభిప్రాయపడుతూ ఉంది.

పతితస్త్రీ పునరుద్ధరణ :

పడుపు వృత్తితో జీవితాలను గడుపుతున్న స్త్రీల రక్షణ సేవా కృషి మన రాష్ట్రంలో చాలా తక్కువ స్థాయిలో ఉంది. స్వల్పకాల రక్షణ గృహాలూ, తరవాత వారికి వృత్తి కల్పించే పథకాలూ, వృద్ధులకూ పటుత్వ హీనులకూ వసతి సౌకర్యాలూ, దొరికిన పిల్లలకు బాల మందిరాలూ ఇకముందు నెలకొల్పవలసి ఉన్నవి. ఇవి నెలకొల్పుటకు స్వచ్ఛంద సంస్థలకు తగిన ప్రోత్సాహం కలగజేయవలసి ఉన్నది. ప్రత్యేకంగా ఏర్పాటైన నైతిక సాంఘిక ఆరోగ్య సలహా సంఘం ఆచరణ యోగ్యమైన సలహాలనిచ్చి, సునాయాసంగా ఈ పథకాలను నిర్వహించడానికి స్వచ్ఛంద సేవకులను ప్రోత్సహించగలదని ఆశిస్తున్నాం.

సాంకేతిక సలహా :

రాష్ట్ర సంక్షేమ సలహా సంఘాధ్యక్షురాలుగాని, సభ్యులుగాని ఏదైన ఒక సంస్థను సందర్శించినప్పుడు ఆ సంస్థకు గల ఆర్థికస్తోమతతో, ఉన్న సాధన సంపత్తితో నిర్వహణ కర్తలు ఉత్తమ ఫలితాలను రాబట్టి, సక్రమనిర్వహణకు తోడ్పడే సలహాలు ఇస్తూ ఉంటారు. జమాఖర్చుల పట్టీలను తయారుచేయుట, రికార్డులను సవ్యంగా ఉంచుట. మొదలైన విషయాలలో కూడా సలహా లిచ్చి క్రమబద్ధం చేస్తున్నారు.

తరిఫీదు పొందిన వ్యక్తులను, ముఖ్యంగా చేతిపనుల ఉపాధ్యాయులను, సిఫారసు చేసి కావలసిన పరికరాల విషయమై కూడా అర్థించిన సంస్థలకు సహాయం చేస్తూ తమ సూచనలను అందిజేస్తున్నారు.

సమీక్ష :

అనేక సంస్థలు బోర్డువారు ఇచ్చిన విరాళాలవల్ల ఎన్నో ప్రయోజనాలను పొంది పోషణం అవుతున్నాయనే నమ్మకం సాధారణంగా అందరికీ కలుగుతూంది. కేంద్రమూ, రాష్ట్రాలూ సంఘ సేవను గుర్తించి సేవా సమాజాలను ప్రోత్సహించడంవల్ల చాలా మంది కొత్త సేవకులు ఈ రంగంలోనికి ప్రవేశించారు.

తమకు ఇచ్చిన విరాళాలు నిర్దేశింపబడ్డ కార్యానికి సంతృప్తికరంగా వినియోగించని సంస్థలు అక్కడక్కడ ఉన్నాయి. అలాంటివాటి విషయంలో రాష్ట్ర సంఘం గ్రాంటులను ఆపుచేసింది. కాని మొత్తంమీద గ్రాంటులన్నీ సక్రమ మార్గాలలో సంక్షేమ కార్య విస్తరణకు సవ్యంగా వినియోగించబడుతున్నాయనుటకు సందేహములేదు.


సంక్షేమ విస్తరణ ప్రణాళికలు

గ్రామ సీమలకు సమాజ కల్యాణ ప్రణాళికలను విస్తరింపజేసే కార్యాచరణ ఒక మహాద్భుత నవ్య పరిశోధన. పార్టు ఎ. స్టేటుగా పరిగణింపబడే ఆంధ్ర రాష్ట్రానికి 17 ప్రణాళికలు కేటాయించబడ్డాయి. ఇంత వరకు 12 ప్రణాళికలు ప్రారంభించబడ్డాయి. పదకొండు ప్రణాళికలు పదకొండు జిల్లాలలోను పన్నెండవది మద్రాసులోని ఆంధ్ర మహిళాసభ, ఆంధ్ర బాలానంద సంఘం, చిల్డ్రన్సు గార్డెనుస్కూలు ఆధ్వర్యమున నెల్లూరు జిల్లాలోనూ నిర్వహింప బడుతున్నాయి.

1955 సం॥ అక్టోబరు నెలలో ఇంకొక రెండు ప్రణాళికలు, ఒకటి గుంటూరులోనూ రెండవది అనంతపురంలోనూ ప్రారంభింపబడ్డాయి. మొత్తం 14 ప్రణాళికలు అయాయి. పశ్చిమగోదావరి జిల్లాలో రెండు ప్రణాళికలు ప్రారంభించడానికి పథకాలు సిద్ధంగా ఉన్నాయి. అనుమతి రాగానే ప్రారంభించబడతాయి. కర్నూలు తూర్పుగోదావరి జిల్లాలు తమ పథకములను ఇంకా సిద్ధపరచలేదు.

ప్రణాళికా నిర్వహణ సంఘమనే పేరుతో నడపబడుతున్న ఈ అధికారేతర సంస్థలు ఇంతవరకు 80 కేంద్రాలను ప్రారంభించి 474 గ్రామాల అవసరాలకు ఆదుకుంటూ అందలి 5,42, 220 జనులకు సహాయము చేస్తున్నాయి. గడచిన 14 మాసాలలో 1955 సెప్టెంబరు నెలవరకు మాకు వచ్చిన నివేదికలనుబట్టి 5,046 పురిటి కేసులకు ఆయా కేంద్రాలలో వైద్యసహాయం జరిగింది.

ఆంధ్ర రాష్ట్రంలోని పల్లెపట్టులలో వైద్యానికి సౌకర్యాలు తక్కువ. అందులో గర్భిణీ స్త్రీలకే తగిన వైద్య సహాయం లేకపోవడంవల్ల ఎక్కువ బాధ కలుగుతూ ఉంది. అందుచేత ఆంధ్రలోని దాదాపు అన్ని సంక్షేమ



గుంటూరు జిల్లా, పల్నాడు తాలూకా మోర్జంపాడు కేంద్రంలో అప్పుడే ప్రసవించిన మాతా శిశువులను సంరక్షిస్తున్న మంత్రసాని.

కేంద్రాలలోనూ ప్రసూతికి ప్రథమ చికిత్సకూ గ్రామస్థులకు ధన సహాయం జరిగేటట్టు ఏర్పాట్లు కావించబడ్డాయి. ఈ సేవాకార్యంతోపాటు శిశు సంక్షేమంకూడా జరుగుతూ ఉంది. కేంద్రాలలో శిశువులను రావించి, స్నానాలు చేయించి, తలదువ్వి శుభ్రవస్త్రాలు ధరింపచేస్తున్నారు. గజ్జి, కండ్ల ఒరుపులూ, చెవిపోటు మొదలైన అల్ప రోగాలకి మంత్రసానులు చికిత్స చేస్తున్నారు. తరవాత వారికి పాలుపోసి మల్టివిటమిన్ మాత్రలు ఇస్తున్నారు. ఈ కేంద్రాలను సుశిక్షితులైన కార్యకర్తల అధ్వర్యం క్రింద బహుళ ప్రయోజన కేంద్రాలుగా మార్చవలెనని ప్రస్తుతం మేము సంకల్పిస్తున్నాం. ఉదయపువేళ ప్రిబేసిక్ క్లాసు నడపవలెననీ, తరవాత ఇంటింటికీ వెళ్ళి గ్రామీణ స్త్రీలతో, ఆరోగ్యము, పారిశుద్ధ్యము, శుభ్రత, సంసార నిర్వహణలో పొదుపు మొదలైన విషయాలను గురించి ప్రసంగించవలెననీ. మధ్యాహ్నము కేంద్రంలో సాంఘిక విద్యను నేర్పాలనీ, చేతిపనుల తరగతులను నిర్వహించాలనీ ఏర్పాటుచేశాం. సాయంకాలం పిల్లల ఆటలు, సాంస్కృతిక కార్యకలాపాలు నిర్వహించాలి. కొన్ని జిల్లాలలో, ఉదాహరణకు కృష్ణా జిల్లాలలో, అన్ని కేంద్రాలూ బహుళప్రయోజన కేంద్రాలుగాపనిచేస్తున్నాయి.

1955 ఏప్రిల్ నెలనుంచి రాష్ట్రంలోని అన్ని సంక్షేమ కేంద్రాలూ బహుళప్రయోజన కేంద్రాలుగా పనిచెయ్యాలని తలపెట్టబడినది. కేంద్రాలు సాధన సామగ్రులను మెల్ల మెల్లగా సమకూర్చసాగాయి. రాష్ట్ర సలహా సంఘము ఇవ్వవలసినంత ప్రోత్సాహాన్ని ఇవ్వలేకపోయింది. నెల 1కి 40 రూపాయల జీతంపైని ఒక ఆయాను, 60

బాహాళ్ళ కేంద్రంపైన ఒక అర్థసైబయు మాత్రమే అనుమతిస్తూ కేంద్రసాంఘిక సంక్షేమసంస్థ ఆదేశాలను, అందచాలను పంపింది. పరిపాలిక చేసేదేదు. దీనితో ఇదివరలో ఉన్న సిబ్బందీ విషయంలో, ఇప్పటి కొత్త మార్పులు కొన్ని ఇబ్బందులను కలగజేశాయి. రాష్ట్ర సంక్షేమసలహాసంఘాల అధ్యక్షురాండ్ర సమావేశంలో ఈ విషయాన్ని చర్చించి కర్తవ్యం తెలుసుకునేవరకూ బహుళ ప్రయోజనకేంద్రాలు ఎనిమిదిగల కృష్ణా జిల్లాలోనూ, ఇతర జిల్లాలలో కొన్ని కేంద్రాలలోనూ తప్పిస్తే తక్కిన కేంద్రాలన్నింటిలోనూ ఒక మాతా శిశుసంరక్షకురాలూ, ఒక కండక్టరుస్ పని చేస్తూనేఉన్నారు.

ప్రణాళికా నిర్వహణ సంఘాలు ఒకటో రెండో తప్పిస్తే తక్కిన అన్నింటిలోను అందరికీ ప్రాతినిధ్యం ఉండే ప్రాతిపదికమీద తొమ్మండుగురు అనధికార సభ్యులు ఉంటారు. అందులో ఒకరు కన్వీనరుగా ఉంటారు. జిల్లా వైద్యాధికారి, జిల్లా ప్లానింగు ఆఫీసరు, జిల్లా ఆరోగ్య ఆఫీసరు, అసిస్టెంటు స్త్రీ సంక్షేమాధికారి ఈ సంఘంలో ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా ఉంటారు. వీరుగాక ప్రతికేంద్రానికీ, అయిదునుంచి తొమ్మండుగురు వరకు గల స్థానిక అనధికార కార్య నిర్వాహక సభ్యుల సంఘం విరాళాలను ప్రోగుజేసి, కేంద్రాలలో కార్య సాధనకు కార్యనిర్వహణ సంఘాలకు సహాయంచేస్తుంది.

ప్రజా సహకారం :

వెనుకబడిఉండి, కరువు కాటకాలతో ఉన్న ప్రదేశాలలో, దారిద్ర్యంవల్ల గ్రామస్థులు ఏమీ ధనాన్ని సేకరించి ఇవ్వలేకపోవడం తప్పితే సాధారణంగా తక్కినచోట్ల ప్రజల విరాళాలు సంతృప్తికరంగానూ ప్రోత్సాహజనకంగానూ ఉన్నాయనే చెప్పవలసిఉంది. గ్రామ ప్రజలలో వివేకం కలిగింది. కేంద్రాల ద్వారా, స్త్రీజనానికీ, శిశువులకీ లభించే సేవాప్రయోజనాలను గుర్తించి మెచ్చుకుంటున్నారు. ధనరూపంలోను వస్తురూపంలోను, శాశ్వత భవనాల నిర్మాణానికి ధనికవర్గాలనుంచి విరాళాలు నిర్బంధం లేకుండా ఇచ్ఛాపూర్వకంగా వస్తున్నాయి. జిల్లా బోర్డులు, గ్రామ పంచాయితీలు, ప్రావిన్షియల్ వెల్ఫేరు ఫండు, గిల్డు ఆఫ్ సర్విస్, రెడ్ క్రాస్ సొసైటీలలాంటి ఇతర సంస్థలనుండి పాలు, మల్టీవిటమిను మాత్రలూ, ఇంకా సామానులూ బహూకరింపబడుతున్నాయి.

ప్రధాన ఆకర్షణ :

ప్రణాళికా కేంద్రాలలో నెలకొల్పబడిన శిశువిహారములలోనూ, వినోద వికాస కేంద్రాలలోనూ నేర్చుకొనిన పిల్లల నృత్యగాన వినోద ప్రదర్శనములను చూచుటకు తల్లిదండ్రులూ, గ్రామస్థులూ ఎంతో ముచ్చటపడుచున్నారు : ఆరోగ్యము, శుభ్రత మొదలైన విషయముల ప్రచారమునకు తోడ్పడుచున్న ఈ ప్రదర్శనములు, చాలమంది జనులను ఆకర్షించుటకు ఎంతో తోడ్పడుతున్నాయి. వీటి అన్నిటికంటె స్త్రీలకు శిశువులకు ఏర్పాటుచేసిన ప్రసూతి వైద్యసహాయములు ఎక్కువ ఆకర్షణీయమైనవని చెప్పుటలో భేదాభిప్రాయం ఎంతమాత్రమూలేదు. మారుమూల ప్రదేశాలలోని గ్రామాలు పర్యటించినవారు తప్ప ఇతరులు, అచ్చటి జనబాహుళ్యం పడుతున్న బాధలు ఊహించుకోజాలరు. ఇరవై ఇరవై అయిదు మైళ్ళ దూరం వెళ్ళాలంటే ఇసుకపర్రలలోనో, రాతిగుట్టల మీదనో, కాలవగట్లమీదనో, అడవులలోనుంచో అవసరానికి కర్రలతోను గుడ్డలతోనూ సమకూర్చిన డోలీలలో బుజాలమీద మోసుకొనితగిన వైద్యసహాయం కోసం కష్టసాధ్యంగా ప్రసవించే గర్భిణులను తీసుకురావలసిఉంటుంది. చిన్న అంటువ్యాధి బయలుదేరిందంటే అదుపులో పెట్టలేనంత విస్తారంగా వ్యాపిస్తుంది. నగరవాసులు కని విని యెరగనికష్టాలు గ్రామస్థులు అనుభవిస్తారు. ఈ దౌర్భాగ్యప్రజల బాధా నివారణకు ఎంత చిన్న సహాయంచేసినా అది దైవదత్తం క్రింద పరిగణింపబడుతుంది. వారికి ఏదైనా ఐచ్ఛిక సహాయం లభిస్తూఉంది అంటే ఇందుకొరకే. ఇప్పుడు జరుగుతున్న కార్యవిధానంలో దీక్షాపటుత్వాలకు అంతరాయం కలిగించే మార్పులేవైనా జరిగితే, శక్తివంచనలేక, శ్రమకోర్చి, అత్యావశ్యకమైన సంక్షేమ జ్యోతిని జిల్లాలలోని మూలమూలలా వెలిగించుటకు పూనుకున్న గ్రామస్థులూ, నిర్వాహక సంఘాలూ, ఉత్సాహభంగము వల్ల చల్లబడిపోగలరు.

సామగ్రి :

ప్రసూతి కేంద్రాలన్నీ అత్యావశ్యకమైన కనీససాధన సామగ్రులుమాత్రమే కలిగిఉన్నాయి. ప్రతి మంత్రసానికీ



గుంటూరు జిల్లా గన్నవరం ప్రసూతి కేంద్రంలో ఒక ఆనరరీ లేడీ డాక్టరు శిశువుల్ను పరీక్షించుట.

అవసర పరికరాల సంచిఉన్నది. ఒక పరీక్షబల్ల, ఒక మంచము, ఒక ఉయ్యాల, టేబిలూ, కుర్చీ, మొదలైనవి గ్రామస్థులే ప్రసూతి కేంద్రాలకు సమకూర్చారు. కుట్టు మిషను, పిల్లల ఆటవస్తువులు, శిక్షణ సామగ్రి, వయోజన విద్యాచిత్రములూ పారిశుద్ధ్యమునకూ ప్రజారోగ్యమునకు సంబంధించిన చిత్రములూ మొదలైనవి బహుప్రయోజన కేంద్రాలుగా మార్చే దృష్టితో కొనే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

కేంద్రములకు వసతులు :

ఉత్తర హిందూస్థానంనుంచివచ్చే అతిధులు సాధారణంగా మన కేంద్రాలేర్పడిన గృహాలుచూచి చాలా నిరుత్సాహ పడుతుంటారని కనిపెట్టాం. బీదవారి కోసం ఏర్పాటయిన ఈ కేంద్రాలు బీదవాళ్ళు నివసించేచోట ఉంటున్నాయి. అందుచేత సాధారణంగా మట్టి గోడలూ, తాటాకుల ఇంటికప్పులు ఉంటాయి. నగరాలలోని భవనాల మాదిరి గృహాలు లభించడం అసంభవం. ఇందు విషయంలో మా సిబ్బందికి ఏమీ ఇబ్బంది కలగడంలేదు నిర్వహణ సంఘ సభ్యులకు ఏమీ వింతగా తోచడంలేదు. గ్రామాలలో మట్టి గోడల తాటాకు ఇళ్ళు సర్వసామాన్యమే కదా !

ఎక్కడైనా మంచి వసతి లభించినప్పుడు పంచాయితీ బోర్డు ఆఫీసులో ఏదైనా భాగంగాని, డిస్ట్రిక్టుబోర్డు సత్రంగాని, లేక ఇంకెవరిదైనా మంచి ఇల్లుగాని దొరికినట్టయితే మా కేంద్రాలను అక్కడే ఉంచుతున్నాం.

కొన్ని ప్రదేశాల్లో గ్రామస్థులే ప్రత్యేకంగా కేంద్రాల నిమిత్తం కావలసినవిధంగా లోకల్ వర్కర్సు సహాయంతో గృహనిర్మాణం చేస్తున్నారు. కాని సాధారణంగా గృహంయొక్క అలంకారం మీద కంటె అక్కడ జరిగే కృషిమీద ఎక్కువ శ్రద్ధ కేంద్రీకరింపబడుతూ ఉంది.

నిర్వహణ సంఘ కార్యాలయము :

మొదట్లో చాలా మంది కన్వీనర్లు తమ వసతి గృహాల్లో కొంతభాగం ప్రణాళికా కార్యాలయాలనిమిత్తం ఉపయోగించుకుందుకు తమ ఔదార్యాన్ని చూపెట్టేరు. కాని కార్యక్రమం విస్తరించి కృషి పెరిగిన కొలదీ ప్రత్యేకఆవరణలో బోర్డులు మొదలైనవానితో కార్యాలయం ఉండడం మంచిది అనిపించింది. రాష్ట్ర సలహాసంఘం

ఆదేశాన్ననుసరించి కస్తూర్బాట్రస్టు వారి వారి ప్రణాళికా నిర్వహణకు తగిన కార్యాలయాలు వాటికి కావలసిన కనీస అవసరపరికరాలు కొని ప్రత్యేకంగా నెలకొల్పారు.

ప్రతి కార్యాలయానికి ఒక చిన్న టైపురైటరు మిషను ఉంది.

సిబ్బంది :

ప్రతీ ప్రణాళికా హెడ్ ఆఫీసులోను ఒక బంట్రోతు, ఒక డ్రైవరూ, జమాఖర్చులు చూసి టైపుచేయగల ఒక గుమాస్తా ఉన్నారు. కార్యరంగంలో నిర్వహణసంఘానికి సహాయంచేస్తూ కేంద్రాలన్నింటిని పర్యవేక్షించడానికి 1955 జూలై 16 వ తేదీనుండి ప్రణాళికా ప్రదేశానికి ఒక ఆర్గనైజరు కూడా నియమించాము. ప్రతి ప్రసూతి కేంద్రంలోనూ ఒక మంత్రసానీ ఒక కండక్ట్రెస్సీ నియమించాము. ప్రతి బహుళ ప్రయోజన కేంద్రంలోనూ గ్రామావసరాలకు తగిన ఆర్గనైజరుని నియమించాము. ఆ విధంగా ఇప్పటికి ప్రణాళికానిర్వహణ ప్రధాన ప్రదేశం లోనూ ప్రణాళికా కేంద్రాలలోనూ రెండువందల పదిహేను మంది సిబ్బంది నియమింపబడ్డారు. పైగా ప్రణాళిక కొక్కొక్క ఆర్గనైజరుచొప్పున నియమింపబడ్డారు. జిల్లా సంక్షేమ ఆర్గనైజర్లుకూడా ఉన్నారు.

జిల్లా ఆర్గనైజర్లు గ్రామాలలో పర్యటిస్తారు. కేంద్రాల లోని కృషిని పరిశీలిస్తారు. గ్రామస్థులను కలుసుకుని వారితో ముచ్చటిస్తారు. కేంద్రాలయొక్క ఉపయోగాలను గూర్చిన విజ్ఞానం బోధించడానికి మీటింగులు ఏర్పాటు చేస్తారు. ప్రజానీకంయొక్క సహకారాన్ని సంపాదిస్తారు. కేంద్రాలలో జరుగుతూన్న కృషినిగూర్చిన నెలవారీ నివేదికలను తయారుచేస్తారు. ఆవిధంగా సక్రమమైన పర్యవేక్షణ జరుగుతూంది. తత్ఫలితంగా సమర్థమైన కృషి జరుగుతూ ఉంది.

ఖర్చు

1955 మార్చి 31 తేదీతో అంతం అయే తొమ్మిది మాసాలకూ, పన్నెండు ప్రణాళికలకూ కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ బడ్జెటులో రు 59,130 లు ఏర్పాటుచేసింది. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం రు 24,000 లు కేటాయించింది.

గ్రామాలలోని విరాళాలు చాలవరకు వస్తురూపంగా ఉండడంవల్ల వివరాల అంచనా తెలియనందువల్ల సరియైన లెక్క వేయడానికి వీలులేకపోయింది. విరాళాల వివరాలు సేకరించి రాష్ట్ర సలహాసంఘానికి తెలియపరచవలసిందని సంక్షేమ కార్యకర్తలను కోరాము. అనంతపురం జిల్లాలో మాత్రం ధనరూపమైన విరాళాలు అన్ని జిల్లాలకంటె ఎక్కువగా వచ్చాయి.

1955-56 సంవత్సరానికి అంచనాలు ఇంకా నిర్ధారణ చేయలేదు. కేంద్రసాంఘికసంక్షేమ సంస్థ రు 60,000 లు విరాళభాగంగా ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తమ వాటా విరాళం రు 30,000 లు ఇచ్చింది.

సమీక్ష :

అత్యంత శ్రమకోర్చుకుని శ్రద్ధాసక్తులతో, సమర్థతతో, పలుకుబడి ఉపయోగించి సంక్షేమ విస్తరణ అనే స్వప్నాన్ని, నిజంగా చేసిన ప్రణాళికా నిర్వహణ సంఘాలనూ వారి కార్యకర్తలనూ ఎంతో అభినందించవలసి యున్నది. కొందరు కొందరికంటె ఎక్కువగా కృషిచేసినప్పటికీ అందరూ కూడా చక్కగా నిర్వహించారనే చెప్పవలసిఉన్నది. రాష్ట్ర సలహాసంఘము వారినందరినీ అభినందిస్తూ, తన కృతజ్ఞతను తెలియపరుస్తూ ఉంది. కఠిన తరమైన నియమ నిబంధనలతో కట్టివేయకుండా ఆమోదింపబడిన కార్యవిధానంయొక్క సాధారణ స్థూలరూపం ఆదర్శంగా, అవకాశాలూ స్వేచ్ఛా ఇచ్చి, వారివారి ఉత్సాహానికీ, విచక్షణకీ విడిచిపెట్టినట్టయితే ప్రణాళికా కృషి అఖండవిజయం సాధించగలదని నమ్ముతున్నాము.

అధ్యక్షుల సమ్మేళనము :

ఆంధ్రరాష్ట్ర సలహాసంఘ అధ్యక్షురాలూ, ఆంధ్రరాష్ట్ర మహిళా సంక్షేమ ఉద్యోగి, 1954 నవంబరు 11 నుండి 14 వరకు ఢిల్లీలో జరిగిన సమ్మేళనములో పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకూ, మోటారువేనులు ఖరీదు చేయుటకూ గ్రాంటులను పరిశీలించుట, సిబ్బంది శిక్షణ ఏర్పాట్లు విచారించుట, బహుళ ప్రయోజన కేంద్రాలుగా వృద్ధిచేయుట మొదలైన విషయాలమీద సలహాలు ఇవ్వడమైనది. అవన్నీ ఇప్పుడు ఈరాష్ట్రంలో ఆచరణలోనున్నవి.

రాష్ట్ర కార్యకర్తల సమావేశము :

గుంటూరులో 1954 డిసెంబరు 15, 16 తేదీలలో రాష్ట్ర కార్యకర్తల సమావేశం జరిగింది. అందులో



తడ గ్రామంలోని వినోద వికాస కేంద్రంలో బాలికల కోలాట ప్రదర్శనం.

ఎనిమిది జిల్లాల కార్యకర్తలు పాల్గొని, సలహాసంఘ సభ్యులతో సంప్రదించి తమ ఊహలను, అభిప్రాయాలను తెలియజెప్పి వారివారి సమస్యలూ, అనుభవాలూ చర్చించారు. గుంటూరు పరిసరాలనున్న సంక్షేమ కేంద్రాలను దర్శించారు. ఇటువంటి సమావేశాలవల్ల పరస్పరాభిప్రాయాలను తెలుసుకుని, తమ తమ అనుభవజ్ఞానాన్ని వృద్ధి చేసుకోవడానికి సదవకాశాలు ఉన్నవని గ్రహించారు.

ప్రాంతీయ కార్యకర్తల సమావేశం :

దక్షిణప్రాంతీయ రాష్ట్రాలైన ఆంధ్ర, కూర్గు, హైదరాబాదు, మద్రాసు, మైసూరు, తిరువాన్కూరు–కొచ్చిన్ రాష్ట్రాల ఆరింటి కార్యకర్తలు మద్రాసులో 1955 జనవరిలో కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ సమక్షంలో సమావేశమయ్యారు. జిల్లా ప్రణాళికా నిర్వహణ సంఘ కార్యకర్తలు ఈసమావేశంలో పాల్గొన్నారు. ఆంధ్ర సలహా సంఘాధ్యక్షురాలు సమాజకల్యాణ కేంద్రాలలోని కృషిని గూర్చి సమీక్షించారు. కార్యకర్తలు తమ తమ కృషిని విశదపరచారు.

సిబ్బంది శిక్షణ : గ్రామవారీ సేవకులు, జిల్లా ఆర్గనైజర్లు : గ్రామసేవికలు, మంత్రసాని - నర్సులు :

గ్రామాలలో కృషిచేయుటకు సుశిక్షితలైన కార్యనిర్వాహకుల కొరత అనిపించింది. పల్లెపట్టుల సంక్షేమ సేవకు, మద్రాసు స్కూలు ఆఫ్ సోషల్ వర్కు సంస్థ అధ్వర్యమున స్వల్పకాల శిక్షణపొందుటకు అభ్యర్థులను ఎన్నుకోవలసినదిగా కార్యకర్తలను కోరినాము. ఆరుగురికి నెల 1కి రు 50 ల చొప్పున ప్రణాళికా నిధినుండి స్కూలు ఇచ్చే స్టయిఫండుకు చేర్చి ఇవ్వబడేది. వీరు ఇప్పుడు ప్రణాళికా కేంద్రాలలో నెల 1కి రు 60 ల జీతాలమీద నియమింపబడ్డారు.

జిల్లా సంక్షేమ నిర్వాహకులు :

ప్రతి ప్రణాళికయందు పని ఎక్కువ అవుతూ ఉండడంవల్ల రికార్డు ఎప్పటికప్పుడు సరిగా ఉంచుతూ, కేంద్రాలను పర్యవేక్షణచేయడంలో కార్యకర్తలకు సహాయంచేస్తూ జిల్లా అంతలోనూ పూర్తికాలం పనిచేసే నిర్వాహకులు అవసరమని గ్రహించాము. ఇందుకు

బి.యే. పాసయినవారికిగాని, అంతవరకు చదువుతున్నవారికి గాని తరిఫీదు ఇవ్వడానికి రాష్ట్ర సంఘం కేంద్ర సంస్థ అనుమతి పొందింది. మే 16 నుండి జూన్ 30 వరకు ఆరువారాల శిక్షణ తూర్పు గోదావరి జిల్లాలో ఆంధ్ర ప్రభుత్వ మహిళా సంక్షేమశాఖ సహాయంతో ఇవ్వబడింది. 15 గురు అభ్యర్థులు శిక్షణపొందారు. తరిఫీదు కాలంలో వారు చాలా సాంఘికసంక్షేమసంస్థలూ, సంక్షేమ విస్తరణ ప్రణాళికా కేంద్రాలూ పర్యటించారు. ప్రముఖ సంఘ సంక్షేమసేవకుల ఉపన్యాసములు విన్నారు. సంఘ సేవాకార్యకలాపాలలో పాల్గొన్నారు. సీతానగరంలో ఒక వారంరోజులపాటు తరిఫీదు తీసుకున్నారు. తరవాత విజయవాడలో మధ్యతరగతి ప్రజల కుటుంబ సంక్షేమ పథకముల ఆచరణకు విశేషమైన పరిశోధనలు కావించారు. కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ అనుమతిప్రకారం ఈ శిక్షణ వ్యయము ప్రణాళికలకు కేటాయించిన ధనం నుంచి ఖర్చుపడినది. ఈ పదిహేనుగురిలోనూ పన్నెండు మంది పన్నెండు విస్తరణ ప్రణాళికలలోనూ పని చేస్తున్నారు. తక్కినవారిని, అవసరంవెంబడిని నియమిస్తాము.

గ్రామసేవికలు:

గ్రామసేవికల తరిఫీదును గురించి, కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థ కస్తూర్బా గాంధీ స్మారకనిధితో ఏర్పాటు చేసుకుంది. 35 మంది ఆంధ్ర జిల్లాలనుండి, 15 గురు హైదరాబాదులోని తెలంగాణా జిల్లాల నుండి మొత్తం యాభై మందికి ఒక్క సంవత్సరం శిక్షణ ఇవ్వడానికి సీతానగరంలోని కస్తూర్బాగాంధీ స్మారకనిధి సంస్థ ఎన్నుకోబడింది. పేపర్లలో ప్రకటనబట్టి చాలా దరఖాస్తులు వచ్చినప్పటికి జిల్లానిర్వహణసంఘాలు, అసిస్టెంటు వెల్ఫేరు ఆఫీసర్లూ, ఇతర ప్రముఖ సాంఘిక సేవకులూ సిఫారసు చేసిన వారినిమాత్రమే ఇంటర్వ్యూకి పిలిచాం. ఆంధ్రజిల్లానుంచి 43 గురు, తెలంగాణానుంచి 5 గురు అభ్యర్థులు వచ్చారు. అందరికీ ప్రాతినిధ్యంగల ప్రాంతీయ సంఘం అభ్యర్థులను 1955 జూన్ 14 వ తేదీని మచిలీపట్టణంలో పరీక్షించి ఆంధ్రజిల్లాల నుండి 35 గురునీ తెలంగాణానుండి 5 గురినీ ఎన్నుకుంది. ఈ ఎన్నికలో శరీరసౌష్ఠవమూ, విద్యయేగాక, వీరికి సేవాసంస్థలలోగల పూర్వానుభవమూ, గ్రామసేవయందలి అభిరుచి కూడా ఆలోచించబడ్డాయి. జూన్ 15 తేదీని హైదరాబాదు రాష్ట్ర సాంఘికసలహా సంఘాధ్యక్షురాలు శ్రీమతి విమలాబాయ్ మెల్కోటే. ఆంధ్రరాష్ట్ర సలహాసంఘాధ్యక్షురాలు శ్రీమతి ఎ. సి. కృష్ణారావు అధ్వర్యమున ప్రారంభోత్సవము జరిపారు. కొందరు అభ్యర్థులు ఇందుపాల్గొనుట, మానివేసినారు. మహిళాసంక్షేమ ఉద్యోగినీ. ఆంధ్రరాష్ట్ర సలహాసంఘ అధ్యక్షురాలు వీరిద్దరి సలహాపైని కస్తూర్బా నిధి సంచాలక్ క్రొత్త అభ్యర్థులను ఎన్నుకొని ఖాళీలు భర్తీచేశారు. ప్రస్తుతం తెలంగాణానుండి వచ్చిన 8 గురు ఆంధ్రజిల్లాలనుండి వచ్చిన 39 గురు మొత్తం 47 గురు తరిఫీదుపొందుతూన్నారు. వెయిటింగ్‌లిస్టులో ఇంకెవరూ లేరు.

మంత్రసాని-నర్సులు:

కేంద్రసాంఘికసంక్షేమసంస్థ ఆరోగ్య మంత్రిత్వశాఖ సలహా ననుసరించి 50మంది నర్సు-మంత్రసానుల శిక్షణ ఇవ్వడానికి నిశ్చయించేసి అది ఆంధ్రమహిళాసభ నర్సింగ్ హోమ్ అండ్ ట్రెయినింగ్ సెంటరులో నడపడానికి ఏర్పాట్లు చేసింది. పత్రికలలో ప్రకటనమీద దరఖాస్తులను రావించాము. ఎన్నుకున్న అభ్యర్థులలో 15 గురికి 55 ఆగస్టునెలనుంచి శిక్షణ ఇవ్వడం ప్రారంభించాం. వారి అభిరుచి, విద్య, శరీరసౌష్ఠవమూ సేవాసంస్థలలో పూర్వానుభవమూ, ఇతర యోగత్యాపత్రాలు పరిగణించబడినవి.

రాష్ట్రసలహాసంఘాధ్యక్షురాలు, ఆంధ్ర మహిళాసభ కార్యదర్శినులు, నర్సింగుహోమ్ కార్యదర్శినులూకూడా, ప్రాతినిధ్యం వహించిన సెలక్షనుబోర్డు 55 గురు అభ్యర్థులను పరీక్షించి 45 గురిని ఎన్నుకున్నారు. 5 గురిని రిజెర్వులో ఉంచారు.

ఆంధ్ర మహిళాసభ రెండేళ్ళ నుంచి, కమ్యూనిటీ ప్రాజెక్టునందు పనిచేయుటకు నర్సులకు శిక్షణఇస్తోంది. అలా తయారైన మొదటి జట్టు 12గురు నర్సు- మంత్రసానులు నవంబరు నెలనుంచి ఉద్యోగానికి సిద్ధంగా ఉన్నారు. రెండో జట్టు 30 మంది 1956 ఆగస్టు నెలకు సిద్ధంగా ఉంటారు.

కుటుంబ సంక్షేమ పథకము:

కేంద్రసాంఘిక సంక్షేమసంస్థ ఆంధ్రరాష్ట్రంలో ఒక పట్టణానికి ఉపయోగించే ప్రణాళిక మంజూరు చేసింది.

అందునిమిత్తం ప్రథమంగా విజయవాడ పట్నం శివారుల సత్యనారాయణపురం, దుర్గాపురం, ముత్యాలంపాడులోని 1,500 కుటుంబాల ఆర్థికపరిస్థితుల పరిశీలన 1955 జూన్ నెలలో జరిపించింది. ఇందులో అభిప్రాయం ఏమిటంటే ఢిల్లీలోని నజఫ్‌ఘర్‌లోని ప్రణాళికలాంటిది స్థాపించమని. చిన్నరకపు పరిశ్రమల డిప్యూటీ డైరెక్టరు శ్రీ చిత్రే సెప్టెంబరు నెలలో రాష్ట్రసలహా సంఘాధ్యక్షురాలికి ఈ పథకములను విశదపరచారు. సెప్టెంబరు 15, 16, తేదీలలో జరిగిన బోర్డు సమావేశంలో దీని విషయమైన చర్చలు జరిగాయి. విజయవాడ శీతోష్ణస్థితిని బట్టి, పనివారి ఆదాయావకాశాలను బట్టి అక్కడ ఒక అగ్గిపెట్టెల కర్మాగారం నిర్మించవలెనని అభిప్రాయ పడ్డారు.

(ఈ విషయం ఇప్పటికి నిర్ధారణ అయింది. డిసెంబరు ఆఖరునాటికల్లా విజయవాడలో అగ్గిపెట్టెల కర్మాగారం నిర్మించడానికి ప్రారంభోత్సవం జరిగింది.)

ఉద్యోగాలు-ఆశ్రయము :

రాష్ట్రసలహా సంఘం అనధికార ఎంప్లాయ్‌మెంటు ఎక్స్చేంజివలె వ్యవహరిస్తూఉంది. నిరుద్యోగులవిషయమై విచారించి రాష్ట్ర ప్రభుత్వానికో, ఐచ్ఛికసేవాసంఘములకో శిఫారసుచేసి పనికల్పిస్తూఉంది. అభివృద్ధిశాఖకు గ్రామ సేవికలు చేతిపనుల శిక్షకులు కావలసి వస్తూ ఉంటారు. 12 గురు అప్పుడే ఆశాఖలో నియమింప బడ్డారు. ఇంకా పదిహేనుమందికి శిఫారసు చేశాం.

ఎవ రెవరికి దరఖాస్తులు పంపుకోవాలో, వారివారికి తగిన పనుల నిమిత్తం ఎవరిని చూడాలో సలహాలిస్తూ ఉంటాం.

సలహాసంఘం ఆఫీసుకు అనేక అనాథ బాలురనూ బాలికలనూ తీసుకు వస్తూ ఉంటారు. చాలామంది విడిచి పెట్టబడ్డ భార్యలూ, అనేక వితంతువులూ వచ్చి సలహా సంఘ అధ్యక్షురాలితో వారి దుఃఖకర జీవితాల గురించి మొరపెట్టుకుంటూ ఉంటారు. ఈ అనాథలనీ దౌర్భాగ్యులనీ ఆంధ్రరాష్ట్రంలోని స్వచ్ఛందసేవాసంస్థలలో చేర్పించి సహాయం చేస్తూఉంటాం.

ప్రచారం :

రాష్ట్ర సలహాసంఘము ఇప్పటికి రెండు చిన్న పుస్తకాలను ప్రకటించింది. ప్రతినెలా సంక్షేమవిస్తరణ ప్రణాళికల, స్వచ్ఛంద సేవాసంస్థల కార్యకలాపాలను గురించి ఆంధ్రమహిళ సంక్షేమ అనుబంధములో ప్రచురింపబడు తూఉంది. సలహాసంఘము యొక్క కార్యకలాపాలు ఎప్పటికప్పుడు దిన పత్రికలలో ప్రకటింప బడుతూనే ఉన్నాయి. సంఘంయొక్క అభివృద్ధిని తెలియపరచే నివేదిక జూలై 1955 లోనే ప్రకటింప బడ్డది.

రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం :

ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వపు స్త్రీ సంక్షేమోద్యోగితో రాష్ట్ర సలహా సంఘం నిరంతరం సన్నిహితంగా ఉంటూ క్రొత్తపథకాలు నిర్వహించడంలోనూ, కొత్తసేవాసంఘాలు ప్రారంభించడంలోనూ పరస్పరం సంప్రదించుకుంటూనే ఉన్నారు. చేసినపనే తిరిగిచెయ్యకుండా ఉండడానికి సర్వే ఫారాలూ, కొత్త ప్రణాళికల పథకాలూ రాష్ట్ర ప్రభుత్వానికి పంపబడుతూ ఉంటాయి. జిల్లా ఆరోగ్య శాఖోద్యోగి, జిల్లా వైద్యశాఖోద్యోగి, జిల్లా ప్లానింగు ఉద్యోగి, సహాయస్త్రీసంక్షేమ ఉద్యోగులు జిల్లాలలోని నిర్వాహక సంఘాలలో ఎక్స్అఫిషియో మెంబర్లుగా వుంటూ అందలి కార్యకలాపాల పురోభివృద్ధితో సన్నిహిత సంబంధం కలుగజేసుకుంటూ ఉంటున్నారు. ప్రణాళికా కేంద్రాలలో జరిగే కృషియొక్క నెలసరి నివేదికలు రాష్ట్ర ప్రభుత్వాలకు పంపబడుతూ ఉన్నాయి. జిల్లా ఆర్గనైజర్ల స్వల్పకాల తరిఫీదు విషయంలో స్త్రీ సంక్షేమ శాఖ సలహాసంఘాలకు సహాయముచేస్తూంది. రాష్ట్ర సంక్షేమ సలహాసంఘాధ్యక్షురాలు రాష్ట్ర ప్లానింగు అడ్వైజరీ కమిటీలో మెంబరు కావడంవల్ల ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రప్రభుత్వంతలపెట్టిన సంక్షేమ పథకాలను సలహాసంఘం కార్యకలాపాలతో సమన్వయ పరచడానికి అనువుగాఉంది.

జిల్లా కలెక్టర్లు సాధారణంగా ప్రణాళికల విషయంలో ఎంతో శ్రద్ధాసక్తులను చూపిస్తూ కేంద్రములలోని కృషి చక్కగా సాగడానికి ఎంతో సహకరిస్తున్నారు.

జీపుకారులు :

ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమ కార్యాల ఉపయోగార్థం. కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థ పదమూడు జీపుకారులను, ప్రణాళికకు ఒక్కొకటిచొప్పున పన్నెండు ప్రణాళికలకూ పన్నెండున్నూ తక్కిన ఒకటీ ఆఫీసు నిమిత్తమున్నూ కేటాయించింది.

★

అగ్గిపెట్టెల కర్మాగారం

విజయవాడలో ప్రారంభోత్సవం

కేంద్ర సంక్షేమ సలహా సంఘం కుటుంబ సంక్షేమ పథకం క్రింద నెలకొల్పిన నాల్గవ అగ్గిపెట్టెల కర్మాగారానికి ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి డిసెంబరు 18 వ తేదీన విజయవాడలో ప్రారంభోత్సవం జరిపారు. మిగతా మూడు కర్మాగారాలు ఢిల్లీ, బొంబాయి, హైద్రాబాదు రాష్ట్రాలలో ఉన్నాయి.

ఈ కర్మాగారం దుర్గాపురంలో ఉంది. దిగువ, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన స్త్రీలకు పని చూపించటం ఈ కర్మాగారం ముఖ్యోద్దేశం. దీనివల్ల 500 మంది స్త్రీలకు పని లభిస్తుంది. ఇంతవరకూ 160 మందిని చేర్చుకున్నారు. ఇంకా పరిశీలనలు జరిపించి మిగతా వారిని చేర్చుకుంటారు.

వీరికి నిప్పుపెట్టెలు తయారుచేయటం నేర్పేందుకు మద్రాసు రాష్ట్రంలోని శివకాశినుంచి ఈపని తెలిసిన ఒక కుటుంబాన్ని రప్పించారు. శివకాశిలో ఈపరిశ్రమ చాలా ప్రధానముయుంది.

కర్మాగారాన్ని ప్రారంభిస్తూ శ్రీ గోపాలరెడ్డి, దేశంలో సంఘ సంక్షేమ సత్వరాభివృద్ధికి శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ చేస్తున్న కృషిని మిక్కిలి ప్రశంసించారు.

మధ్య తరగతి వారికి అదనపు రాబడి అవకాశాలు కలిగించేందుకు ఇటువంటి కర్మాగారాలు విస్తారంగా నెలకొల్పటం అవసరమన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ సుమారు రెండువేల కుటుంబాల పరిస్థితులను పరిశీలించిన మీదట ఇక్కడ ఈ కర్మాగారం నెలకొల్పటానికి నిశ్చయం జరిగిందనిచెప్పారు. ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలంలో సంఘ సంక్షేమ పథకాలు అమలు జరపటానికి 500 కోట్ల రూపాయలు వెచ్చించబడినవని, రెండవ ప్రణాళికా కాలంలో మరి 800 కోట్లు వెచ్చింపబడగలవని అనుకొంటున్నారని ఆమె తెలియచేశారు.


ఆంధ్ర రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘం

1955 మార్చి 31 వ తేదీవరకు జమాఖర్చుల పట్టీ

జమ	రు.	అ.	పై.	ఖర్చు	రు.	అ.	పై.
కేంద్రసంస్థ ఇచ్చిన గ్రాంటులు :				సంక్షేమ విస్తరణ ప్రణాళికల నిㆍ	56,759	0	0
సంక్షేమ విస్తరణ ప్రణాళికల నిㆍ	59,130	0	0	రాష్ట్ర సంఘం ఆఫీసు నిㆍ	7,162	7	9
రాష్ట్ర సంఘం నిㆍ	12,000	0	0	ట్రావెలింగు, భత్యములు	5,195	0	0
జీపుకారుల రైలుచార్జీ నిㆍ	5,377	0	0	ప్రింటింగు, పోస్టేజీ, వగైరా			
ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం				చిల్లర ఖర్చులు	3,227	11	3
ఇచ్చిన గ్రాంట్లు :				జీపుకార్ల రైలుఖర్చులు, ఫర్నిచర్,			
సంక్షేమ విస్తరణ ప్రణాళికల నిㆍ	24,000	0	0	టైపురైటింగ్ వగైరా.	11,735	3	0
రాష్ట్ర సంఘం నిㆍ	12,000	0	0	నిల్వ	28,426	12	0
	1,12,507	0	0		1,12,507	0	0



ఢిల్లీలో నవంబరు 6వ తేదీన జరిగిన
రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా
సంఘాధ్యక్షుల ద్వితీయ సమావేశ
మును ప్రారంభిస్తున్న
ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ



రాజమండ్రి శ్రీ గౌతమీ జీ
కారుణ్య సంఘంవారిచే నిర్మించబ
బీదల ఉచిత వైద్యాలయమునక
కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘ
ఆంధ్రా స్టేట్ సలహా సంఘాధ్య
రాలు శ్రీమతి ఎ. చెన్నఘంటమ
కృష్ణారావుగారు 20-11-'55 ఆ
వారంనాడు శంఖుస్థాపన చేసిననా
ఛాయాచిత్రం.

మదాం సన్ యట్ సెన్

ఆమె జీవిత విశేషాలు :

ఈమెను మదాం సూంగ్ చింగ్ లింగ్ అనికూడా పిలుస్తారు. అమెరికాలో విద్యాభ్యాసము నొందినది. డాక్టరు సన్‌యట్‌సెన్‌కు కార్యదర్శిగాయుండి 1915 లో ఆయనను వివాహ మాడింది. కాని 1920 లోనే పాప మాయన మరణించారు.

భర్త మరణానంతరము ఆమె చైనా విప్లవంలో స్వయంగా పాల్గొన్నది. ఆ కాలంలో కోమింగ్‌టాంగ్ పార్టీ కేంద్ర కార్య వర్గ సభ్యురాలుగా ఎన్నికైంది. 1927 లో చాంగ్‌కై - షేక్‌ను అనుసరించింది. ఆ సంవత్సరములోనే నాంచాంగ్ తిరుగుబాటును ఆమె బలపరచిన కారణంగా దేశము విడిచి వెళ్ళవలసి వచ్చినది. చైనానుంచి మాస్కోకు యూరప్‌లోని అనేక ఇతర ప్రదేశాలకు వెళ్ళి ఆమె అనేక సమావేశాల్లో పాల్గొన్నది. 1927, 1929 లలో బెల్జియంలోను, జర్మనీ తోను జరిగిన అంతర్జాతీయ సామ్రాజ్య ప్రతికూల మహా సభల ఆధ్యక్షురాలుగా ఆమె ఎన్నికైంది.

1931 లో ఆమె తన స్వదేశానికి తిరిగివచ్చింది. అంతర్యుద్ధాన్ని విరమించాలనీ జపాను ప్రతికూల సంయుక్త పక్షాన్ని ఏర్పాటుచేయాలనీ వాదించే కమ్యూనిస్టు పార్టీ విధానాన్ని ఆమె గట్టిగా బలపరిచింది. ఈవిషయంలో చాంగ్‌కై — షేక్ ఉదాసీనతను తీవ్రంగా ప్రతిఘటించింది. 1932 లో చాంగ్‌కై - షేక్‌ను ప్రతిరోధించే నిమిత్తము మానవహక్కుల సంరక్షణకై చైనా లీగ్ అనే పక్షాన్ని నెలకొల్పింది.

1937 లో కోమింగ్ టాంగ్ పక్షాన్ని బలపరచే వివిధ వర్గాలను తీవ్రంగా ప్రతిఘటిస్తూ జపాను దురాక్రమణను ప్రతిఘటించటానికి చైనా ప్రజలు ప్రారంభించిన యుద్ధాన్ని హృదయపూర్వకంగా బలపరచింది. 1938 లో చైనా రక్షణ పోలీసు ప్రారంభించింది. యుద్ధ కాలంలో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన జపామ ప్రతికూల సైన్యానికి విశేష వైద్య సహాయం చేసింది.

ఆమె చైనా ప్రజాభ్యుదయము కోసము చేసిన కృషికి ఫలితంగా చైనీస్ రిపబ్లిక్ కేంద్ర ప్రభుత్వ ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైనది. 1950 లో ప్రపంచ శాంతిమండలి సభ్యురాలుగా ఎన్నుకోబడింది. విప్లవాలు నడిపించి శాంతి మండలి సభ్యురాలైనది। అంతేకాకుండా 1950 స్టాలిన్ అంతర్జాతీయ శాంతి బహుమతినికూడా పొందింది. 1954 లో జాతీయ ప్రజా మహాసభకు ప్రతినిధిగానూ, స్థాయీసంఘ ఉపాధ్యక్షురాలుగాను ఎన్నుకోబడింది.

ఈమె భారత నారీమణుల కెట్టి సందేశ మివ్వగలదో చూడవలసియున్నది.

ఆంధ్రదేశపు జానపద గీతములు

శ్రీ కపిలాంచల వెంకట్రావు.

ఇదివరలో 'ఆంధ్రదేశ జానపదగీతాలను' గురించిమాట్లాడ్డంలోకంటె, ఈనాడు మాట్లాడ్డంలో యెక్కువవిశ్వాసం నాలో ప్రబలివుంది. నేడు మనకో రాష్ట్రం వచ్చింది. తెనుగుభాషకో ప్రత్యేకత యేర్పాటు అయింది. మనవారు ఖండ ఖండాంతరాల ఖ్యాతిని గంటూవున్నారు. అన్నింటి కంటె మిన్న అయిన విశేషం యేమిటంటే - గాలిమీద తఱుచు మీరు జానపద గీతాలను వింటూ వాటిలోని ఒక విశిష్టతను తెలిసికొంటూ వున్నారు.

తొలుత ఈ జానపద గీతాల్నీ, వీటిలాంటివాటినే మరి కొన్నింటినీ, అనగా పాటల్ని, పదాల్ని గొప్ప సారస్వతంగా పరిగణించేవారుకాదు. అయితే, అవి అన్ని రచనలకూ మూలాధారములు, సార్వజనీనములు. ఒక కట్టడమునకు పునాది యేప్రకారం కనబడకుండా ఆ కట్టడమును నిలుపుతూ, అందు కాపురమున్నవారికి దాని ప్రాశస్త్యము ప్రధానమై వఱగుతూవుంటుందో, అటువంటి అవిచ్ఛిన్న స్థానాన్ని, సారస్వతమందు ఈ అపౌరుషేయములు అలవరుచుకుని వున్నాయి. వాటి రూపం, వెనక్కు వెనక్కు వెళ్ళి, ఆలోచించినప్పుడే అవగాహన కాగలదుగాని, యీనాటి గ్రంథములలో దొరకదు. కాని, విమర్శించేటప్పుడూ, అర్థగాంభీర్యాన్ని చూటగొనేటప్పుడూ, నేటి పంథాను చొప్పించి ఆ గేయాల్ని పరిశోధించడానికి అవకాశంవుంది. ముడిపదార్థాలను, ఆధునిక విజ్ఞాన ప్రయోగాలద్వారా ఉపలక్షించి, అందునుండి విలువను గ్రహించడంలేదూ ? అలాగే యీ గేయాలలోని నిజమునీటూ తీరు తేటూ, మనము వడియగట్టి పరకాయించవచ్చు. అదే యిప్పుడు మన అధునాతన భాషాసంస్కర్తలు చేస్తూన్న పని. వారు వీటిని క్రొత్తగా రచించి మీయెదుట పెట్టడంలేదు. ప్రజలలోదాగివుండి, చైతన్య రూపం దాల్చివున్నవాటినే, ఒకచోటికి చేర్చి, యేర్చి, యెఱుకకు తెస్తూవున్నారు. ఇవి దేశమంతటా వ్యాపించి వైవిధ్యంతో కూడినవై యున్నాయి. అందునుండి మొదట్లో సభ్యతను నిరూపించేవాటిని కేటాయించి, వాటిని సారస్వత లక్ష్యాలద్వారా క్రోడీకరించి మనలో కొందరు ప్రకాశకులు, పత్రికాధిపతులు విపులంగా కృషిచేశారు.

"కాళ్ళ గజ్జె కంకాళమ్మ
వేగు చుక్క వెలగా మొగ్గ"

మోస్తరుగ చిన్న పిల్లలు అభ్యసింపనగు సారస్వత శాఖగా వర్ణిస్తారు. కాని యింకో ప్రత్యేకత సాధిస్తే యిందునుండి చక్కటి చరణాలు పాడవచ్చును అని అభిజ్ఞులు కొందరు తలపోశారు. "కేవలం సభ్యతే కాకుండా కొన్నింటిలో సరళతకూడావుంది. చిన్ని స్త్రీల పాటల్లో యెక్కువగా చూడవచ్చును ..." అవి ఊర్మిళాదేవి నిద్ర, కుచ్చుల కత, లంకాయాగం, యిలాంటివాటిని బహిరంగవేదిక నెక్కించారు.

"కోమలీ పాన్పుపైని, తొడవొత్తి, కోకసవరించి వేగ"
"అమృతధారలు కురియగా పలుకవే!
ఆత్మచల్లన చేయవే"
"తన్ను తామఱచియున్న అకొమ్మ
తమకమున వణక దొడగి"
"చిత్త మొక దిక్కు నుంచి సమయమున
చిన్నబుత్తురు ఇంతులు"

చూడండి యెలావున్నాయో యీ చరణాలు అని పాడజొచ్చారు. కాని, 'సరళ' అన్న శబ్దము "సరళరేఖ"లా తిన్నగావుండి కేవలం నీతిని మాత్రమే బోధించు కళగానే నిల్చిపోయిందేమో అని మరీమరి తరిచి చూచారు యింకా అభిరుచి మిక్కుటంగాగొన్నవారు. అప్పుడు వారికి "సరళత" కంటె "సరసత" అంటే మెఱుగేమో అని అనిపించే కొన్ని గేయాలు వినబడ జొచ్చాయి. వీటిని గుంపు గుంపులుగా ఊడ్పుగత్తెలు, ఉబలాట పురుషులు ఎలుగెత్తి వినిపించడం, వీథుల్లోకూడ యెంచక్కటి మాటలు, జాణైన ఊహలు పొదుగబడి వుండడం కనిపెట్టారు. రానురాను సరసత అన్న నిర్వచనముకూడా సరిపడదేమో అని క్రమేణా సంస్కర్తలకు తోపఫాగింది. పదిమంది కార్మికులు కలిసిపాడే పాట్టాలే కాకుండా, యువతీ యువకులు తమ తమ కాలాన్ని సూచించే అతి సూక్ష్మమైన సున్నితమైన భావాల్ని ప్రకటించి వుండడం, మఱిన్నీ స్వగతంగా ఒకానొక విరహ, ముక్తకంఠంతో ఒకానొక వీరుడు తమ తమ ప్రజ్ఞాప్రభావాల్ని మనమీద ప్రసరింపజేయడం కనుగో

ఆంధ్ర దేశపు జానపద గీతములు

సాగాయి. యీ మూడవ రకానివే హెచ్చుగా నేడు ఉద్ఘోషింపబడి తెలుగు భాషపైకి ఆంధ్ర దేశ జానపద గీతాలుగానూ, మరోభాషనైతే, ఆదేశ జానపదగీతాలు గాను వాసికెక్కాయి.

ఆంధ్రదేశ జానపదగేయాల్లాంటివి ఒక్కొక్కప్పుడు లలితగానంతో మేళవింపబడి "లలిత గీతాలు"గా ప్రసారం గావింపబడుతున్నాయి. ఆలోచించండి; ఈ ఆంధ్రదేశ జానపద గీతాలనుండి యెన్నింటిని లలిత గీతాలుగా పాడవచ్చును? ఎన్నింటిని కేవలం జానపద గేయాలుగా వినవచ్చును? ఈ సమస్య మీకు విడాలి అంటే, యిదో మహా కృషిగా భావిస్తూ ఆంధ్రదేశ జానపదగేయాల్ని యెక్కడెక్కడ వినేవాటిని సేకరించి, వాటిని లలితంగా పాడడం నేర్చుకోవాలి. భావంలో, పనిలో యేకం అయి, ఆగేయాల్ని కంఠోపాఠంగా ఆయా ఋతువులందు హృదయపూర్వకంగా పాడుకోవడం మనం అలవర్చుకోవాలి. ఈ నడుమను నేను పైరీతిని నభోవాణిగుండా పట్టుకున్న ఒక కొన్నింటిని అవధారు;

"జోడు కొయ్యల వోడమీద సిరిసిరి మువ్వ!
నీకు జోడుంగ్రాలంపానో సిరిసిరి మువ్వ
అవి అందినాయో లేదో అని సిరిసిరి మువ్వ
నీవు తిరుగ జాబు లంపలేదు సిరిసిరి మువ్వ
మూడు కొయ్యల వోడమీద సిరిసిరి మువ్వ
నీకు ముక్కుపుడక లంపానో సిరిసిరి మువ్వ
అవి అందినాయో లేదో అని సిరిసిరి మువ్వ
నీవు తిరుగుజాబు లంపలేదు సిరిసిరి మువ్వ
నాలుగు కొయ్యల వోడమీద సిరిసిరి మువ్వ
నీకు నానుకోళ్ళు అంపానో సిరిసిరి మువ్వ
అవి అందినాయో లేదో అని సిరిసిరి మువ్వ
నీవు తిరుగుజాబు లంపలేదు సిరిసిరి మువ్వ
నీవు పవిటి పావడ తొడిగితేనో సిరిసిరి మువ్వ
నాకు పడుచుతనము వచ్చేను సిరిసిరి మువ్వ."

మరోపాట వుంది 'గోపాలకృష్ణయ్యా' అన్నది.

"గోపాలకృష్ణయ్యా పెళ్ళియ్యే నాడు
గోరింట పూచింది కొమ్మ లేకుండ
మా చిన్న అమ్మాయి పెళ్ళియ్యే నాడు
మల్లియ పూచింది మొగ్గలేకుండా
వెంకటేశ్వరు మొక్కు కేలుపుల మొక్కు
జంగెట్లో వడపప్పు దండిగా మొక్కు,
ఏటికీ యింటికీ యెంత దూరంబు?
ఎంచంగ తల్లికీ యెంత మోహంబు?"

మరో అప్పుడు విన్నాను.

"అది యొకటి ఇది యొకటి
అప్పన్న గుడి యొకటి
ఏ గుళ్ళో కేశదాసా?
లంబాడోళ్ళ రామదాసా!"

అన్న చరణం. ఇవన్నీ మీలో ఎంతమంది విని పేరుక పడ్డారో? కొన్ని వాక్యాలు అస్థికి పట్టి వున్నాయి.

"కాడి మేడి లేని వ్యవసాయం
వొడ్డు గడ్డి లేని పంట"
"పునిస్త్రీ పరియిస్తే పూవుల్ల గాజులు"

ఇలాంటివి విన్నప్పుడు నేను చాలా విస్తుపోయేను సుమండి. ఇటువంటి భావాలను వెదజల్లే అపురూప సారస్వతం యెందెందుదాగి యిన్నాళ్లూ వుందో అని.

"చెన్నపట్నం రేవులోన చెట్టాపట్టా లేసుకుంటూ"
అన్న ముక్క యెంత చరిత్రాత్మకమైందిగా ఒకనాడు నాకు తట్టిందో నేను యిప్పుడు చెప్పలేను. ఆంధ్రదేశ మన్నది యీ జానపద గీతాల్లోనే వున్నది. వాటిలోని మర్మము నర్మము మనం మననము చేయగల్గినప్పుడే మనజాతి పైకివచ్చి వికసిస్తుంది.

జానపదగేయ సారస్వతానికి యితర సారస్వతానికి కొన్ని కొన్ని భేదాలున్నాయి. అది మీరందరూ ముఖ్యంగా గమనించాలి. ఒకటి రెండు ప్రబంధాలుగాని, పురాణాలు గాని చదవడంతోనే తతిమ్మా ప్రబంధాలు, పురాణాలు చదివినా చదవకపోయినా తగువులేదు. చదవాలనికూడా అనిపించదు. వాటిల్లో ప్రతిచోటా వచ్చే నాయకీ నాయక వర్ణనము, పురవర్ణనము, యిత్యాదులన్నీ ఒకేమాదిరి వని పిస్తాయి. కాని జానపదగేయ సారస్వతముయొక్క మనస్తత్వము అలాంటిదికాదు. ఎంతమంది ఈ లోకంలో మానవులున్నారో అంతమందికి అన్ని విధాలా అనువైన ఆశయాల్ని అందించే ఆలాపన లున్నాయి అందులో; ఒకదాన్ని పోలి ఒకటి ఉండదు. ఇప్పుడిప్పుడంటే యివి కొన్నికొన్ని పుస్తకాల్లో కెక్కింపబడి, వ్యక్తిగతమైన యీసనువీడి, యేదోరైలుబద్దిమార్గంఅవలంబించేనేమోగాని వీటియొక్క అసలు ఇది అనుభవించాలి అంటే సూటిగా

పాటమీద పలికినప్పుడు వినాలి. అలాంటి స్వేచ్ఛాగానం ఆలకించినప్పుడు ఒక అంశాన్నిబోలి ఒక అంశం ఉన్నట్టు తోచనేరదు. దేనికదే అపురూప ప్రదర్శనం గావిస్తుంది. అది ఆ గేయంపాడే వివేకంలో ఉందిగాని విధానంలో అంతచేటు లేదని అనిపిస్తుంది.

నలభై నలభై అయిదేళ్ళయి నేను తొల్త "చల్ మోహన రంగా" అన్నపాటను, గోదావరి వడ్డున అప్పటి పడపల రేవులో బస్తాలమీద కూర్చుని కొందరు చిన్నలు పాడడం విన్నాను. అప్పటి పడవలరేవు అంటే యింత ఎత్తైన గట్టూలేదు. ఈలాగుండేదీకాదు మెట్లుకలిగి. ఆ ప్రాంతం అంతా రెండు చింతచెట్లు ఆవరించుకు, అమావాస్య చీకటిలా చేసిపారేసేవి వెన్నెల్నికూడా ! చెట్లను వ్రేలాడి పగలల్లావున్న తల్లక్రిందు పక్షులు క్రమ క్రమంగా చెట్ల నుండి విడివడుతూ నీటిమీదకు స్నానానికా అన్నట్టు యెగిరి పోయేవి. తలపోస్తే ఆ వాతావరణమంతా ఆపాట కప్పట్లో అనుకూలముగావుండేది అనే అనవచ్చు. కాని, ఆపాటను అప్పట్లో పట్టుకునే నేర్పు నాలో లేకపోయింది. ఇంపుగానే విన్నాను కాని, కుఱ్ఱకారు పాడవలసిందికాదేమో అని అనిపించింది. తరువాత ఆ పాటకే మెరుగుపెట్టి యేదో తెనుగు టాకీలో యీ మధ్యను పాడగా విన్నాను. కాని, దాన్నే యీ దరిమిలాను సేకరించడంలో కొత్త చరణా లొకటిరెండు తగిలాయి.

> అంతా ఇంతాటిలోన ఆ గంగా జలధిలోన
> సరిగంగా లాడివత్తాము – చల్ మోహనరంగా !
> నీకూ యెవ్వారులేరు నాకు యెవ్వారులేరు
> ఇద్దరిమూ అడవికెడదాం పదరా–చల్ మోహనరంగా !

అని, యీ చరణాలూ చోద్యంగానే వున్నాయి. ఎంతో కవి అనివుంటే యిన్నివిధాలుగా వుంటుంటా ? వివేకవంతులైన ప్రజలేనాడో ఆకాశంక్రింద అన్నిరూపాలుగా ప్రపంచించి వుండాలి. "ఆ గంగా జలధిలోన" అన్న పదం "సరిగంగా లాడ్డం" అన్న పదం యెంత సంప్రదాయప్రసిద్ధమైన చనువును రూపింపచేస్తూ వున్నాయో గమనించండి. "ఇద్దరం అడవి కెడదాం పదరా"అన్నది యెంతో వ్యక్తిగతమైన ఒక విలాసంగావుండి, "ఏటి యొడ్డున యిల్లుకడదాం పదరా" అన్న ప్రయోజన వాక్యం కన్న "మల్లెపూల తెప్పకట్టి తెప్పమీద తేలిపోదము పదరా" అన్నదానిలోని నాగరీక వాక్యంకన్న నవనవోన్మేషతరంగా వున్నదేమో ! ఊహించండి !

మరి "సిరిసిరి మువ్వ" అనే ఊతస్వరం యిందాకనే వినిపించిన పాటలో విన్నారుగదా. అదే ఊతం తీసుకుని ఒకడు "కమ్మోరి సిన్నోడా సిరిసిరి మువ్వ" అని ఎలుగెత్తి చాటడం యెరుగుదును. మరోచోట యింకో లాగుకూడా విన్నాను

> కనిరి కసిరి కొడితేను సిరిసిరి మువ్వ
> నే పగసమూనుకొన్నానే సిరిసిరి మువ్వ
> కంటి కాటుక పెడితేను సిరిసిరి మువ్వ
> నేను కన్నె దనుకున్నానే సిరిసిరి మువ్వ"

దీన్నే వేరేభావంగా–

> కంటికి కాటుక పెట్టి కడవా చంకన పెట్టి
> కంటి నీరే కడవ నింపితిగదరా"

అని చల్ మోహనరంగాలో చదివేము. ఇంక "సువ్వి సువ్వి" అన్న అంత్యప్రాసవుంది. అది "సువ్వి సువ్వన్నలార !" అని ఒక పాటలో వినిపిస్తుంది. మరోపాటలో ఆ పదాలే యెలా తిరుగ తిరుగ వస్తాయో చూడండి.

> చిన్నాడ వో చిన్నోడ మేనత్త కొడకా
> కన్నెత్తి చూచి కౌగలించరా సువ్వి సువ్వి చిన్నోడ !
> పున్నామ చంద్రునిబోలు నీ మోము
> ఎన్నాళ్ళనుంచో నీమీద ఆస ! సువ్వి సువ్వి చిన్నోడ

"వానదేముడా" అని యింకో ఊతం ఉంది.

> నీ సేవ కొస్తాము వానదేవుడా
> దోసెడు బియ్యం పెడతారు వానదేవుడా
> మూడు కుడుము లవుతాయి వాన దేవుడా
> కుడుములా కూరిమిని వాన దేవుడా !
> పొలిమేర కుంచాలు వాన దేవుడా"

అని ఒక పాటలో వస్తే మరో పాటలో–

> మోటలవారంత మోమకుని చచ్చిరి వానదేముడా
> గుంటకలవారంత గుద్దుకుని చచ్చిరి వానదేముడా !"

అంటూ వస్తుంది. ఇలా పరిశోధన చేయడం ప్రారంభిస్తే దీని కంతు వుండబోదు. దేనికదే మహాసముద్రం. మరి వొక్క ముక్కతో ముగించేను యీ ప్రసంగము. జానపదగీతాలన్నవి "దసరా పండగ"ను వినవచ్చే–

> "ఏమిరా శ్రీకృష్ణ యింత యాగడము
> తగునటర యిది నీకు జగతి లోపలను.

అన్నపూర్ణసుండి దారినకాసే మాదిగల తద్దితందానదాకా అందోళనలందాలుగా ఉన్నాయి.

"ఓయి భామల్లాల బంతమ్మ బంతి
పూసపాటోరింట పువ్వుల్ల బంతి
రాచపాటోరింట రవ్వల్ల బంతి
ఓయి భామల్లాల! ఓ భామలాల
గొల్లనీ పెద్దమ్మ పెద్దమ్మ బంతి
ఎందరే కోడళ్ళు ఏలుతున్నావు
ఏడుగురు కోడళ్ళు వంతెళ్ళినారు.

ముసిలివాళ్ళ నోటినుండి పిల్లముసిలివాళ్ళ నోటివరకు వేలాది జనబాహుళ్యంమీద వ్యాపించియున్నాయి.

"[illegible]"
ఆల్లాట పాల్యానీ అతి సంబరాము
మూర్ఖన్ని తీలపండ్ల [illegible]

ఇవన్నీ తెలిసికోగల విజ్ఞానం, జ్ఞానం మనదెంద మందు కోవాలి. మన ముక్కు ఒక పువ్వుయొక్క పరిమళం గ్రహింపగల్గినట్టు. అప్పుడే దాన్ని సవ్యంగా మనం చేబట్టా మన్నమాట.

(విజయవాడ రేడియోవారి సౌజన్యంతో)

మహాశిల్పి

శ్రీ ...పరి వెంకట కృష్ణయ్య

శిలావిగ్రహాలతోనూ, దారువిగ్రహాలతోనూ భగవంతుని సాక్షాత్కరింపచేసుకునే ప్రజలుగల దేశమది. విగ్రహాలలో భగవదంశ కన్పించే రోజులుకూడానూ. దేశమును పరిపాలించే మహారాజు ఐహికసంపత్తితో పాటు పారమార్థిక బుద్ధికూడా ప్రజానీకానికి సమకూర్చాలెననే కోరికగలవాడు. ప్రజలుకూడా మహారాజు కోరికను సఫలీకృతం చేసేవారు.

ఒకనాడు మహారాజు మంత్రులతోనూ, పరివారంతోనూ, తన రాజ్యమంతా సంచారంచేశాడు. ప్రజల సంతుష్టి తనకు బలమిచ్చింది. కాని, తన రాజ్యంలో అన్నిదేవాలయాల్లోనూ ప్రజలు పురుష విగ్రహాల్నే ఎందుకు పూజిస్తున్నారో అర్థంకాలేదు. పురుషవిగ్రహాలన్నీ యించు మించు అందమైనవే సౌందర్యోపాసకుడైన మహారాజు కంటికి అందమైన స్త్రీవిగ్రహం ఒక్కటీ కన్పించక పోవటాని క్కారణమేమిటి ? మహామంత్రిని పిలిచి అడిగాడు. ఫలంశూన్యం. ఈసమస్య పరిష్కరించటానికి మంత్రి వర్గమంతా పూనుకుంది.

ఆరాజ్యంలో అందమైన విగ్రహాలన్నీ చేసేశిల్పిఒక్కడే వున్నాడని తేలింది. రాజ్యంలోని పురుషవిగ్రహాలన్నీ చెక్కింది తనే. పూరిగుడిసెలో తనగొప్పతనాన్ని తాను గుర్తించని ఆశిల్పి వున్నాడు. రాజాజ్ఞ అయిందని మంత్రులుపోయి ఆ శిల్పితో చెప్పారు. అర్ధనిమీలిత నేత్రాలతో కూర్చొని తానుచెక్కేవిగ్రహ రూపాన్ని తన మనస్సునుండి ఎదురుగావున్న జాతి బండమీదికి దించడానికి ప్రయత్నిస్తున్నాడు.

ధ్యానించ దగ్గ విగ్రహాలని ప్రజలకి చెక్కియివ్వడమే అతని జీవిత ధర్మము, బాల్యంలో అందుకోసమే యత్నించాడు, తన తండ్రి వుపదేశమూ అదే. యౌవనములో ఆ ధర్మమునే ఆచరిస్తున్నాడు. తనగురూపదేశమూ అదే. రాజాజ్ఞ అయింది గనుక రాజుగారి కొలువుకు వచ్చాడు.

రాజు : నీవేనా యీరాజ్యంలో శిల్పివి ?

శిల్పి : అవును మహారాజా !

రాజు : అయితే నీవుచెక్కిన దేవతాస్త్రీవిగ్రహాలు....

శిల్పి : నేను.... మహారాజా.

రాజు : ఏ విగ్రహాలు చెక్కావు ?

శిల్పి : నేను దేవతాస్త్రీల విగ్రహాలు ఏమిన్నీ—

రాజు : చెక్కలేదా ?

శిల్పి : లేదు ప్రభూ.

రాజు : ఏమీ చెక్కలేదా ?

శిల్పి : లేదు మహారాజా—! ఒక్కటి తప్ప.

రాజు : (ఆశ్చర్యంగా)ఒక్కటి చెక్కావా ? ఎవరిది ?

శిల్పి : చెప్పమని శెలవా ప్రభూ !

రాజు : చెప్పు—

శిల్పి : నాతల్లిది.

రాజు : నీ తల్లిది దేవతాస్త్రీ విగ్రహమా ?

శిల్పి : ప్రజానీకానికికాదు మహారాజా !-నాకే అది—

రాజు : ఆ శిల్పము ఎక్కడవున్నది ?

శిల్పి : ప్రజలకు దానితో ఏమిపని మహారాజా ?దానిని నేను పూజించు కొంటున్నాను.

రాజు : మీయింటనే వుంచి పూజించుకొంటున్నావా?

శిల్పి : చిత్తము మహారాజా.

రాజు : ఆ శిల్పంగూడ నీవుచెక్కిన యితర విగ్రహాల వంటిదేనా ?

శిల్పి : అందమున వాటితో సమానమేకాని నాకది అమూల్యం.

రాజు : ప్రజలకు మాత్రం తమ తల్లులను పూజించాలని వుండదూ ?

శిల్పి : ఔను ప్రభూ.

రాజు : వారికి ఆకోరిక నీవల్లనే ఫలించవలె కదా ?

శిల్పి : చిత్తము స్వామీ !

రాజు : ముమ్ముందు వారికోరికగూడ తీరుస్తావుకదా?

శిల్పి : అది నాకుమించిన పని మహారాజా.

రాజు : ఎందువల్ల—

శిల్పి : శక్తిలోపం ప్రభూ—

రాజు : అందానికి పరమావధి పురుష విగ్రహాల్లో చూపించిన నీకు శక్తిలోపం అనటం భగవంతుని యెడల అపచారంచేసినట్లు—అవునా ?

శిల్పి : తమ ఆజ్ఞ.

రాజు : భగవంతుడు ప్రసాదించినట్టి ప్రతిభాకౌశలం వినియోగించక పోతే దానివల్ల పాతకం చుట్టుకోదూ —

శిల్పి : ఔను ప్రభూ—

రాజు : నిన్ను కన్నతల్లిని పూజార్హంగా చెక్కిన నీచేతికి జగజ్జననిని చెక్కడానికి సైతం సమర్థతఉండదా ?

శిల్పి : చిత్తం స్వామీ.

రాజు : అట్లాగే ముగురమ్మల విగ్రహాల్నీ చెక్కి ప్రజల్లోమాతృప్రేమ పెంపొందిస్తావన్న మాటేనా ?

శిల్పి : ఒక విన్నపము ప్రభూ—

రాజు : కలకాలమూ నీ విగ్రహాలు పరమునకు బాటలు కట్టవలసి వున్నవి.

శిల్పి : స్వామీ ఒక...

రాజు : ఏడాది గడువు.

శిల్పి : మహారాజా !

రాజు : ఇక సెలవు తీసుకో వచ్చును.

శిల్పి : తమ యాజ్ఞ.

♦ ♦ ♦

రాజాజ్ఞను పొందిన శిల్పి రాజానుగ్రహమూ, ధనమూ సంపాదించవలెననే కోర్కెతో తన కార్యానికి పూనుకోవలసిందే కదా ? అత్యుత్తమములైన శిలా ఖండాలూ సరైన పరికరాలూ — యీ పనికి కావలసిందే కదా !

శిల్పి తిరిగి యింటికివచ్చాడు. నిరంతరం శిల్ప కార్యంలో నిమగ్నుడై వుండే ఆశిల్పి శిల్పకార్యం పూర్తిగా విరమించాడు. ఏకాంత స్థలంలో ఏకాగ్ర మనస్సుతో కూర్చున్నాడు.

ఒకనెలగడిచింది. రెండు, మూడు నెలలు గడిచాయి. శిల్పి ఏమి కదల్లా, మెదల్లా. మనస్సు ఏకాగ్రంగా వుంది. అతనికుటుంబ పోషణం మహారాజుగారే చూస్తున్నారు. నెలలుగడిచి పోతున్నవి శిల్పములు తయారు చేయాలనే సంకల్పమే లేదతనికి. పరికరాలు బాగుచేసుకోవాలనే కోరికే లేదు.

ఏడాది పూర్తికావస్తుంది. స్వయంగా మహారాజుగారే దేశదేశాల్నించి మంచి మంచి రాళ్ళు తెప్పించి అతని యింటికి చేర్చారు. మంచి మంచి పరికరాలు తమ పని వాళ్ళచేత చేయించి శిల్పికి అందిచ్చారు. వీటిని యీసు శిల్పి వుపయోగిస్తున్నాడు. కాని గడువు పూర్తియయింది రమ్మని రాజాజ్ఞ అయింది శిల్పికి.

రాజు : శిల్పి !

శిల్పి : ప్రభూ !

రాజు : విగ్రహాలు పూర్తయినవా ?

శిల్పి : ఒక్కమనవి స్వామీ—

రాజు : నీ శక్తి నీవు తెలుసుకో లేక పోయావు. కాని పురుష విగ్రహాల పట్ల వికసించిన నీశక్తి స్త్రీవిగ్రహాలంటే లుప్తమైపోతుందా ? అందముగాఅమరినవా విగ్రహాలు ?

శిల్పి : స్వామీ క్షమించాలి.

రాజు : ఎందుకు ? నిన్ను బహూకరించడానికి ఈ రోజున సర్వమూ ఆయత్తంచేశాను.

శిల్పి : ప్రభూ ! రాజుల పట్ల అపచారంచేసిన ఈ దాసుడు ప్రభువులు విధించిన శిక్షకు తలయొగ్గియున్నాడు.

రాజు : శిక్ష—ఎందుకు ?

శిల్పి : ఒక్కమనవి :

రాజు : ఏమని ?

శిల్పి : గడువుదాటిపోయింది—రాజాజ్ఞ మీరాను.

రాజు : అయితే విగ్రహాలు పూర్తికాలేదా ?

శిల్పి : ఆ పనికింకా పూనుకోనేలేదు మహారాజా.

రాజు : రాజాజ్ఞ ఉల్లంఘించావన్న మాట !

శిల్పి : చిత్తము

రాజు : నీ కుటుంబ ఖర్చు ప్రణాధనంతో నేనే చేశాను కదా—

శిల్పి : నాకుతెలుసును స్వామీ.

రాజు : అయితే నీవేమి చేసినట్లు ?

శిల్పి : ఒక్కమనవి మహారాజా—

రాజు : కుశలుడవైన నీవు విగ్రహాలు మొదలు పెట్టనైనా మొదలు పెట్టకపోవడానికి కారణం ?

శిల్పి : అదే మనవి చేసుకోపోతున్నాను ప్రభూ.

రాజు : కానీ—

శిల్పి : ముగురమ్మలవిగ్రహాలు చెయ్యమని తమరు శెలవిచ్చారు.

మహా శిల్పి

రాజు : అన్నను—

శిల్పి : వారు మన తల్లులు—

రాజు : అవును.

శిల్పి : స్త్రీలు కూడాను—

రాజు : అవును.

శిల్పి : నేనో—సామాన్య పురుషుణ్ణి.

రాజు : కావచ్చును.

శిల్పి : ఇంద్రియములు బలమైనవి స్వామీ.

రాజు : అయినా—

శిల్పి : నావంటి సామాన్య పురుషుడు ఊహాకందని స్త్రీదేవతల విగ్రహాలు చేయ సాహసించ గలడా స్వామీ?

రాజు : నీకునై పుణ్యంలో లోటు లేదు.

శిల్పి : భగవంతుని దయవల్ల—

రాజు : చేయాలనే కోరిక, భావన వున్నవి.

శిల్పి : అవును మహారాజా.

రాజు : ఇంకా—

శిల్పి : ప్రభూ ! మనవిచేస్తున్నాను. మాతృభావం దేవతలపైని కలక్కుండా వారి అవయవాలు ఏర్పరచటం అసాధ్యంస్వామీ ! అటువంటప్పుడు వారి విగ్రహాలు ఎట్లాచెక్కగలను ? విగ్రహంచెక్కేవేళ నా మనస్సు వికలమైతే నాకు నరకగతి, దేవతాస్త్రీల అప్రతిమాన సౌందర్యంలో నేను నాతల్లి సౌందర్యాన్ని చూడగలననే ధైర్యంనాకు లేనినాడు నేను శిలాఖండము తాకగలనా ప్రభూ ! వారికి అవయవాలు ఏర్పరచేప్పుడు నాచేతులు శిశుహస్తాలుకానిదే నేనెట్లా ఆ దేవతా విగ్రహాలు మలచగలను ? నాకాదేవతలు తల్లులుకావాలి. ఆ దేవతలకు నేను శిశువును కావాలి. లేకుంటే ఆ సౌందర్యాన్నిచూచి నామనస్సుచాంచల్యముకల్గితే ఆ సౌందర్యమేనన్ను బలిగా తీసికోదాప్రభూ ! ఆ విగ్రహాలుప్రజాపూజకు అర్హమా ?

రాజు : శిల్పీ ! నీకింకొక్క సంవత్సరం గడువు.

శిల్పి : తమ దయ.

రాజు : నీతోపాటు నేనూ నిత్యం తల్లుల్ని ప్రార్థిస్తుంటాను.

శిల్పి : చిత్తంస్వామీ.

రాజు : నీ కోరిక సఫలీకృత మౌతుంది. నీవే అట్టి విగ్రహాలుచెక్కవలెను. తప్పితే ఎవరూ చెక్కలేరు.

శిల్పి : చిత్తంప్రభూ.

రాజు : నీకౌశలమునకు నీ భక్తిగూడ జోడించు—

శిల్పి : ప్రభూ !

రాజు : ప్రజలహృదయాలతోబాటు నా హృదయమున్నూ మాతృపూజకై ఆరాట పడ్తుంది.

శిల్పి : సెలవుప్రభూ.

. . .

మహాత్కార్యమును నియోగించిన మహారాజు రాచ కార్యాలలో మునిగితేల్తూ వున్నాడు. కాని శిల్పి సర్వమునూ పరిత్యజించి ముగ్గురు తల్లులమీదా మనసునిల్పి వారి అనుగ్రహం పొందడంకోసం నిరీక్షిస్తున్నాడు. నెలలుగడిచినవి. రాజుగారు పెట్టిన గడుపు దాటిపోయింది. రమ్మని రాజాజ్ఞకాలేదు. శిల్పివెళ్ళలేదు. శిల్పికి ముసలితనం వచ్చింది. రాజుగారి సంగతే మర్చాడు. కాని తల్లుల ప్రేమకు పాత్ర మౌతున్నాడు.

ఒళ్ళు ముడుతలు పడ్డది. దృష్టి తీక్ష్ణముగానే వుంది. చేతులకు వణుకులేదు. బాహ్యదృష్టిలేదు. ఏకాంతస్థలంలో ఆ ముసలిశిల్పి పరికరాలు చేతబట్టి బండరాళ్లు మలుస్తున్నాడు. తల్లులరూపం మనస్సులో పదిలంగా నిలుపుకొని వాటిని భద్రంగా శిలలోనికి అవతరింప చేస్తున్నాడు. ఆ నాటి కానాడు ముసలితనం హెచ్చవుతుంది రోజురోజుకీ ముగురమ్మల విగ్రహాలు రూపాలు పొందుతున్నవి. జీవకళలు చిమ్ముతున్నవి. ప్రజాపూజకు ఉవ్విళ్లూరుతున్నవి.

ముసలి వానిలో శైశవమంకురించి పెరిగింది. పెదవులకు మందహాసము వచ్చింది. హృదయమునకు నైర్మల్యము కలిగింది. అతని చేతులద్వారా అతని హృదయమందుప్రతిష్ఠితమైవున్న తల్లుల రూపాలు అతడు మలిచినవిగ్రహాల్లోకి దిగజారినవి. ఆ విగ్రహాల్లో అవి కాపురమున్నవా అనిపిస్తుంది.


చారులవల్ల విన్నాడు మహారాజు—ముగురమ్మల విగ్రహాలూ ప్రజాపూజకు సిద్ధంగా వున్నవని. అమితంగా సంతోషించాడు. శిల్పిని బహూకరించాలని, మహా వైభవంతో విగ్రహాల్ని ప్రతిష్ఠించాలనీ తలచాడు మహారాజు.

కాని శిల్పి ఎక్కడ ?

తన దేహాన్ని, తనఆత్మనీ అతడు తనతల్లులకు ధారపోశాడు. ప్రజాదృష్టికి గోచరముకాకుండా తన తల్లులలోనే అతడు నిత్యం కాపుర ముంటున్నాడు. మహా వైభవంతో విగ్రహప్రతిష్ఠజరిగింది.

పండితులువచ్చి ఆ విగ్రహాల్ని చూచారు. మొక్కారు. తల్లులు నిత్యనివాసం చేసుకున్న ఆ విగ్రహాలు సాక్షాత్తు తల్లులే. రాజుగారికోరికపైని పండితులు శాస్త్రరచనకు సాధనాలు సంపాదించుకొన్నారు.

అప్పుడే పుట్టింది శిల్పశాస్త్రం.



సన్న పడటంలో సరదా

శ్రీమతి సువేణి కాశ్యప్

సన్నగా ఉండాలని ఈ రోజులలో చాలామందికిసరదా అంతే. ఆసరదా సరదాగానే ఉండిపోతుంది. దానికి తగిన శ్రద్ధ, శ్రమ చూపరు. అందుకనే చాలామందికి సన్నపడాలనేది తీరని కోరిక అవుతోంది. ఈ సరదా కలగటం మంచిదే. కాని దాన్ని చివరివరకు విచక్షణతో జ్ఞానంతో సాధించుకోవాలి. ఈ నవనాగరికత సౌందర్య లోకంలో సన్నానికి చాలాప్రాముఖ్యత ఇస్తున్నది. అలాంటిసన్నాన్ని గౌరవించంటము మంచిదేకాని యెంతవరకు అని చూసుకోవటం చాలాముఖ్యం.

ఈ రోజులలో అందం అంటే సన్నం. సన్నంఅంటే అందం అని వ్యాఖ్యానించే స్థితికొచ్చారు. అందుకని ప్రతి ఒక్కరు సన్నపడా లనే ఆదుర్దాతో సగం తిండి తింటూ నీరసించి సగానికి సగంఅయి, రోగం పట్టుకొని బాధ పడుతున్నారు. సన్న పడాలి అనేది పెద్ద అంటువ్యాధి అయ్యిందని చాలామంది అభిప్రాయం. ఎందుకంటే ఈ నాటి కాలేజీవిద్యార్థినులు లావుగా వున్నామనే భయంతో ఆకర్షవంతంగా ఉండలేమే ననేబాధతో, ఒకపూట తిండి మానేయటం, లేకపోతే రెండు గోధుమ రొట్టెలుతిని నీళ్ళు త్రాగటం చేస్తున్నారు. నిజానికి దీనివలన వాళ్ళు సన్నపడుతున్నారో, చిక్కిపోతున్నారో తెలీటంలేదు.

చిక్కినా సన్నగానే ఉంటారు కనుక సన్నపడటం చిక్కటం అంటే ఒంటి కండరాలు చెక్కిళ్ళు పీక్కుపోయి, కండ్లు గుంటలుపడి, కొంగమెడ అయి. నడుము వంగిపోయి, కూర్చోలేక, కూర్చుంటే నిల్చోలేక పోవటంకాదు సన్నపడటమంటే. దీన్ని చిక్కిపోవటంఅంటారు. ఆరోగ్యంవలన అందాన్ని, ఆరోగ్యాన్ని కోల్పోయినప్పుడే పైలక్షణాలు గల సన్నం ప్రాప్తిస్తుంది. అందానికి, దోహదంఇచ్చే సన్నం చక్కని ఎరుపెక్కిన చెక్కిళ్ళతో కలకలలాడే కండ్లతో, పొడుగుకితగిన లావుతో ఆకర్షణ వంతంగా ఉంటుంది.

లావు అనేది ఎలాచూడటమో ముందు నేర్చుకోవాలి, ఆ అమ్మాయి కన్నాలావుగా ఉన్నానా, సన్నగా ఉన్నానా. అనికాదు చూసుకోవటం నా పొడుగుకి తగినలావు వున్నానా, ఎక్కువగా ఉన్నానాఅని చూసుకోవాలి. పొడుగుకి తగినంత లావు లేకపోతే బలవటానికి ప్రయత్నించాలి. ఎక్కువగా ఉంటే ఎక్కువ ఉన్నలావును తీసివేయటానికి ప్రయత్నించాలి. ఈ ప్రయత్నం అతిజాగ్రత్తగా, ఆరోగ్యానికి లోపంజరుగకుండా చేయాలి. అంతకు ముందున్న ముఖంలోని కళకాంతులు మాయమవ్వకుండా మరింత ఎక్కువ అయ్యేట్లు చూసుకొంటూండాలి.

ఇలా సన్న పడటానికి అవసరమయ్యేది ఆహారనియమము మాత్రమేకాదు. దేహ పరిశ్రమకూడా చాలా అవసరం. బాగా చల్లనిగాలిలో నడవటమో, ఆసనాలు వేయటమో. బాగా పనిచేయటమో చేయాలి. అప్పుడుకాని శరీరం బరువు తగ్గదు.

సన్న పడటంలో సరదా

? !

సుఖానికి హేతువేది ?	స్వధర్మం.
గృహస్థుని కర్తవ్యమేది ?	దానము.
మనశ్శుద్ధికి హేతువేది ?	నిష్కామకర్మ.
అవినీతికి మూలమేది ?	దుర్వ్యసనము.
అతిదరిద్రు డెవడు ?	అత్యాశాపరుడు.
పశుసమాను డెవరు ?	గుణహీనుడు.
నిత్యానందు డెవరు ?	సర్వహితైషి.
ద్వేషపరిణామ మేది ?	సర్వనాశనం
పక్షపాతానికి హేతువేది ?	అజ్ఞానము.

రోజుకి రెండుమూడుమైళ్ళు నడవటానికి ప్రయత్నించాలి. ఈ నడవటం చాలాచురుకుగా కాకుండా, అతిమందంగాకాకుండా ఉండాలి. తర్వాత మంచిగాలి తగులుతూండాలి ఎండవేళలో కాకుండా చల్లగా ఉన్నప్పుడు నడవటం మంచిది, సముద్రపు తీరాన ఉన్నవారైతే సముద్రపు ఒడ్డున నడవటం మంచిది. శరీరం అలిసిపోయేట్లుచెయ్యకుండా, మనస్సుకి సంతోషాన్ని కలిగించేదిగాను శరీరారోగ్యాన్ని అభివృద్ధిచేసేదిగాను ఉండాలి నడక. ఇలా మైలునడుస్తే 70 కాలరీలు(Calories) మన శరీరంలోంచి తగ్గిపోతాయి. ఈకాలరీల తగ్గింపువలనకలిగే ఉపయోగం తర్వాత చెప్పుతాను.

తర్వాత ఆసనాలు వేయటంముఖ్యం. ఈ ఆసనాలలో అనేకం ఉన్నాయి. కొన్ని కండ్లకుపయోగించేవి. కొన్ని జీర్ణకోశాని కుపయోగించేవి. కొన్ని కాళ్ళ సౌందర్యాని కుపయోగ పడేవి. మరికొన్ని మామూలు ఆరోగ్యాన్ని (General Health) అభివృద్ధి చేసేవిగా ఉంటాయి. సన్న పడేందుకు సర్వాంగ అసన ముపయోగించవచ్చు. ఇది చాలా తేలికకూడ, తల, భుజములవరకుగల వీపు నేలమీద ఆనేట్లుంచి కాళ్ళు పైకెత్తట మన్నమాట. అల్లా ఉండటము అలవాటు అయిన తర్వాత దానిమీదనే కాళ్ళు మడవటం, కాళ్ళు తలపైనుండి నేలమీద ఆనేట్లు చేయటం. కాళ్ళు నెమ్మదిగా అర్ధచంద్రాకారంగా కుడివైపు నుండి ఎడమవైపుకి, ఎడమవైపునుండి కుడివైపుకి త్రిప్పటం. ఒకకాలి మోకాలుమీద రెండోకాలి మోకాలుతలవైపు కొచ్చేట్లు పాదం ఆనించటంచేయాలి. కాని ఇవన్నీ చాలా జాగ్రత్తగా ఒకదాని తర్వాత ఒకటిచేయాలి. ఎంతవరకు చేయగలిగితే అంతవరకే చేయాలికాని అంతకంటే ఎక్కువ చేయకూడదు. మొండిగా శరీరాన్ని అలిసి పోనీయ కూడదు. తర్వాత మయూర ఆసనం కూడా వేయటం మంచిది. ఇది జీర్ణకోశాన్ని అభివృద్ధిచేస్తుంది. అజీర్తి జబ్బు వాళ్ళు కూడ లావుగా ఉంటారు కనుక ఈ ఆసనం వేయుటం మంచిది. ఇంచు మించుగా అన్ని ఆసనాలు మంచివే. ఏదివేసినా మంచిదేగాని చెడుగు ఏమీలేదు. కనుకనెమ్మదినెమ్మదిగా ఆసనాలనన్నిటిని ప్రొద్దుటపూట వేయటం మంచిది. తర్వాత ఆటలాడటం కూడ మంచిది. రింగు, త్రోబాల్, బాడ్‌మింటన్ మొదలైన (Out-door games) ఆడటం మంచిది. ఇవి సన్నపడటాని కుపయోగించటమే కాకుండా మనసును సంతోషపరుస్తాయి కూడ.

ఈ సన్నపడటానికి (Slimming) ఈ కాలంమంచిది. వేసవిలో మండు టెండలో మొదలు పెట్టేదాని కంటే ఈ చల్లని వాతావరణంలో మొదలు పెడితే అప్పటికి అలవాటు అవుతుంది. శరీరం క్రమేపి Slimming కి సర్దుకోటం నేర్చుకొంటుంది. సహజంగా వేసవిలో ఉండే నీరసానికి తగిన మార్పులు అప్పుడు చేసుకోవడానికి వీలుగా ఉంటుంది.

లావుగా ఉండటం సామాన్యంగా శరీరం లోని కొవ్వు కాలరీల (Calories) వలన నీరు వలన కలుగుతుంది. అందుకని అవి తగ్గించటానికి చూడాలి. ఇవి ఆహారం మూలంగా శరీరంలోకి పోతాయి. ఇవి తగ్గించటానికి, ఎక్కువ కాకుండా చేయటానికి మన ఆహారం జాగ్రత్తగా చూసుకోవాలి. Calories ఏయే పదార్థాలలో ఎంతెంత ఉంటాయో చూసు కొంటూ తీసికోవాలి. Calories ఎందులో ఎన్నిఉంటాయో, వాటినిలెక్కపెట్టి తీసికోవటం యెలాగో ఈ సారి చెపుతాను.

మ॥రాజశ్రీ గుత్తి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O.S. No. 60/1953 E. P. 271/1955

ఫక్రుద్దీన్ సాహేబు కుమారుడు మహబూబ్ ఫీరాన్ సాహేబు తాడిపత్రి—వాది.

VS.

వి. కె. వోబిరెడ్డి, వగైరాలు. —ప్రతివాది

నోటీసు

పై నంబరుదావా, 1 ప్రతివాది వి. కె. వోబిరెడ్డి యితను చిమ్మవాగుపల్లి గ్రామం కాపురస్థుడు యితని తాలూకు షెడ్యూలు దాఖలా భూములు 18–1–1956 న కోర్టువారి ఎదుట వేలం వేయబడును. కావలసిన వారు సవాలు చేసికొనవచ్చును.

షెడ్యూలు

అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకా 23/2 నిట్టూరు గ్రామంలో 1 ప్రతివాది వి. కె. వోబిరెడ్డికు హక్కు కల్గి 1 ప్రతివాది స్వాధీనానుభవములో గల స్థావరముల వివరం.

	బా॥	స. నెం.	య॥ సెం	తరం	పేరు		కుకం
1.	సర్కారుతరి	1084	4–35	14–11–0		యిరుదులో యీ	450
2.	..	1086	4–39	14–13–0	సుబ్బయ్య	1 ప్రతివాదికి	450
3.	..	1088	3–33	11– 4–0	తోపునాలో	హక్కుగల	450
4.	..	1089	4–05	13–11–0	V క్లాసు	సమ్మోదించ	450
5.	సర్కారుఖుష్కి	1085	0–61	0– 9–0		అర్థం.	

వాది తరఫున అడ్వకేటు యమ్. వెంకటశివరావు.

"To train women workers and harness their services in the building up of the future of our Nation and Womanhood"

జనవరి 1956

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31	•	•	•	•

1. ఇంగ్లీషు సంవత్సరాది, 13. భోగి, 14. సంక్రాంతి, 26. రిపబ్లిక్ దినోత్సవం, 30. గాంధీజీ నిర్యాణం.

ANDHRA MAHILA SABHA

MYLAPORE : : MADRAS 4.

Edited by Mrs. K. Lakshmi Raghuram, B. A.,
Printed & Published by Mrs. A. C. Krishna Rao, M. A., L. T.,
at the Andhra Mahila Press, Mylapore, Madras 4.